



www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 12 సోమవారం | మే 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 237

Navabhoomi daily fallows..

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur





## అసలేం జరిగింది?



- పాకిస్థాన్ నుంచి కాల్పుల విరమణ ప్రతిపాదన
- (డీజీఎంఓ) లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్‌కు
- పాకిస్థాన్ డీజీఎంఓ మేజర్ జనరల్ కాషిఫ్ అబ్దుల్లా ఫోన్
- కాల్పుల విరమణ అంశాన్ని ప్రస్తావించిన కాషిఫ్ అబ్దుల్లా
- అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో
- భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌కు ఫోన్
- పాక్ కాల్పుల విరమణ ప్రతిపాదనతో భారత్ అంగీకారం
- చివరకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విరమణ ప్రకటన

2

**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో:** దాయాది దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయిలో కొనసాగుతున్న వేళ, ఎవరూ ఊహించని రీతిలో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందంటే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. సోషల్ మీడియాలో ట్రంప్ చేసిన పోస్టు అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అప్పటివరకు, ఈ వ్యవహారంలో అమెరికా పెద్దగా జోక్యం చేసుకున్నట్టు కనిపించకపోవడమే ఈ ఆశ్చర్యానికి కారణం. ఈ నేపథ్యంలో, అసలేం జరిగిందన్నది భారత అధికారులు వెల్లడించారు.

భారత్ ముమ్మరంగా దాడులు చేస్తున్న వేళ పాకిస్థాన్ నుంచి కాల్పుల విరమణ ప్రతిపాదన అందింది. శుక్రవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో భారత డైరెక్టర్ జనరల్

## పీవోకే మాదే

- అప్పగించడం తప్ప పాక్‌కు మరో మార్గం లేదు: ప్రధాని మోదీ
- రేపు భారత్-పాక్ మధ్య కీలక చర్చలు
- ఈ మధ్యాహ్నం మోదీ నివాసంలో ఉన్నతస్థాయి సమావేశం
- పీవోకే విషయంలో తమకు ఎవరి మధ్యవర్తిత్వం అవసరంలేదన్న మోదీ

2



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో:** పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) విషయంలో భారత వైఖరిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి కుండబద్దలు కొట్టారు. పీవోకేను భారత్‌కు అప్పగించడం మినహా పాకిస్థాన్‌కు మరో మార్గం లేదని ఆయన సోమవారం ఢిల్లీలో స్పష్టం చేశారు. పాకిస్థాన్‌తో చర్చలు జరగనున్న తరుణంలో, ఒకరోజు ముందే ఈ అంశంపై తమ వైఖరిలో ఎటువంటి మార్పు ఉండబోదని ప్రపంచానికి తేల్చిచెప్పారు. కశ్మీర్ విషయంలో భారత్ దృఢంగా ఉందని, ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఆయన పునరుద్ఘాటించారు.

త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ, ఆపరేషన్ సిందూర్ కొనసాగింపు

పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడితే తీవ్రంగా ప్రతిస్పందించాలని ప్రధాని మోదీ త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. "పాకిస్థాన్ ఒక్క తూటా పేలిస్తే, మీరు క్షిపణితో సమాధానం చెప్పండి" అంటూ సాయుధ బలగాలకు ఆయన దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. అంతేకాకుండా, ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని, పాక్

## తెలంగాణ ఎప్‌సెట్‌లో ఏపీ కుర్రోళ్ల హవా

- ఇంజనీరింగ్‌లో తొలి 3 ర్యాంకులూ మనోళ్లకే
- ఇంజనీరింగ్‌లో టాప్-10 ర్యాంకుల్లో అంతా బాలురే
- అగ్రికల్చర్, ఫార్మసీలోనూ టాప్-10లో 9 ర్యాంకులు అబ్బాయిలే
- ఎప్‌సెట్ ఫలితాలను విడుదల చేసిన సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** ఇంజనీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన తెలంగాణ ఎప్‌సెట్-2025లో అబ్బాయిలు సత్తా చాటారు. ముఖ్యంగా ఏపీకి చెందిన విద్యార్థులు ఇంజనీరింగ్‌లో తొలి మూడు ర్యాంకులు కైవసం చేసుకున్నారు. మరోవైపు.. ఇంజనీరింగ్‌లో టాప్-10 ర్యాంకుల్లో అంతా బాలురే నిలిచారు. అగ్రికల్చర్, ఫార్మసీలోనూ టాప్-10లో 9 ర్యాంకులను అబ్బాయిలే కైవసం చేసుకున్నారు. ఆదివారం తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఎప్‌సెట్ ఫలితాలను విడుదల చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం గుణానుపురం గ్రామానికి చెందిన పల్లా భరత్‌చంద్ర 150.05 మార్కులతో టాపర్(1)గా నిలిచాడు. నంద్యాల జిల్లా కోనాపురం గ్రామానికి చెందిన ఉడగండ్ల రామచరణ్‌రెడ్డి 148.28 మార్కులతో రెండో ర్యాంకు, విజయనగరం జిల్లాకు చెందిన పమ్మిన హేమసాయి సూర్య కార్తీక్ 147.08 మార్కులతో మూడోర్యాంకు దక్కించుకున్నాడు. ఫార్మసీ, అగ్రికల్చర్‌లో హైదరాబాద్‌కు చెందిన సాకేత్‌రెడ్డి 141.68 మార్కులతో టాపర్(1)గా నిలిచాడు.

## అవామీ లీగ్‌పై నిషేధం

- గతేడాది పదవీచ్యుతురాలైన షేక్ హసీనా
- పారిపోయి భారత్‌లో తలదాచుకున్న మాజీ ప్రధాని
- అవామీ లీగ్ నేత హమీద్ సైతం పరారీ
- అవామీ లీగ్ పార్టీని నిషేదించాలని వేలాది మంది
- ప్రజలు యునస్ నివాసం వెలుపల ర్యాలీ



2

**ఢాకా-నవభూమి:** షేక్ హసీనా అవామీ లీగ్ ను యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక బంగ్లాదేశ్ ప్రభుత్వం నిషేధించింది. ఇప్పటికే హసీనా పారిపోయి భారత్‌లో తలదాచుకుంటే, సందట్లో సడేమియాలా మాజీ అవామీ లీగ్ నాయకుడైన అబ్దుల్ హమీద్ కూడా దేశం విడిచి పారారైపోయాడు.

బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ పార్టీని నిషేధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు అధికార యూనస్ ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. హసీనా పార్టీపై నిషేధం విధించాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది బంగ్లాదేశ్ ప్రజలు యూనస్ నివాసం వెలుపల ర్యాలీ చేసిన ఒక రోజు తర్వాత ఈ నిషేధం ప్రకటన వచ్చింది.

గతేడాది షేక్ హసీనాను పదవీచ్యుతురాలిని చేయడానికి కారణమైన సామూహిక నిరసనలపై తీవ్ర అణిచివేతకు హసీనా పాల్పడ్డారన్నది ఆమె మీదున్న ప్రధాన ఆరోపణ. ఈ అణిచివేతకు సంబంధించి విచారణ ఫలితం(తీర్పు) వచ్చే వరకు బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం.. మాజీ ప్రధాన మంత్రి షేక్ హసీనా రాజకీయ పార్టీ అయిన అవామీ లీగ్‌ను నిషేధించింది. కాగా,

## బిల్‌గేట్స్ రూ.9 లక్షల కోట్లు దానం..

- సంపదంలో 99 శాతాన్ని గేట్స్ ఫౌండేషన్‌కు దానం
- ఆ సంపదతో 3గేట్స్ ఫౌండేషన్ ద్వారా సంక్షేమ కార్యక్రమాలు
- ప్రజారోగ్యం, పేదరిక నిర్మూలన వంటి సేవా కార్యక్రమాలకు ఖర్చు



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు, ప్రపంచ కుబేరుల్లో ఒకరైన బిల్ గేట్స్ మరో విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారు. తన సంపదంలో 99 శాతాన్ని గేట్స్ ఫౌండేషన్‌కు దానం చేయబోతున్నట్టు ప్రకటించారు. ఆ సంపదతో గేట్స్ ఫౌండేషన్ ద్వారా సంక్షేమ కార్యక్రమాలను భారీ స్థాయిలో చేపట్టనున్నారు. 2045 నాటికి ఆ సంక్షేమ కార్యక్రమాలను పూర్తి చేసి గేట్స్ ఫౌండేషన్‌ను పూర్తిగా మూసెయ్యాలని నిర్ణయించుకున్నారు.

ప్రస్తుత లెక్కల ప్రకారం బిల్‌గేట్స్ సంపదలో 99 శాతం అంటే 107 బిలియన్ డాలర్లు. భారత కరెన్సీ ప్రకారం 9 లక్షల కోట్ల రూపాయలు. అలాగే దాతల నుంచి విరాళాలు కూడా సేకరించి రాబోయే 20 ఏళ్లలో మరో 200 బిలియన్ డాలర్లు (రూ.16 లక్షల కోట్ల రూపాయలకు పైగా)ను కూడా ఖర్చుపెట్టబోతున్నారు. ఈ డబ్బును పూర్తిగా ప్రజారోగ్యం, పేదరిక నిర్మూలన వంటి సేవా కార్యక్రమాలకు వెచ్చించి, ఆపై సంస్థను శాశ్వతంగా మూసివేయాలని యోచిస్తున్నారు. గేట్స్ ఫౌండేషన్‌కు ప్రపంచ కుభేరుడు అయిన వారెన్ బఫెట్ కూడా భారీగా విరాళాలు అందజేస్తుంటారు.

కాగా, ప్రపంచంలో అత్యంత ధనవంతుడు, టెస్లా అధినేత ఎలన్ మస్క్‌పై ఇటీవల బిల్‌గేట్స్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. అమెరికా పలు పేద దేశాలకు అందించే సహాయంలో మస్క్ కోత విధించిన సంగతి తెలిసిందే. ఎలన్ మస్క్ నిర్ణయం వల్ల పేద దేశాల్లో పిల్లల భవిష్యత్తు నాశనం అవుతోందని బిల్‌గేట్స్ ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, గేట్స్ ఫౌండేషన్‌ను బిల్‌గేట్స్, మిలిందా 2000 సంవత్సరంలో స్థాపించారు. గేట్స్ ఫౌండేషన్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఛారిటబుల్ ట్రస్ట్.

## ఎలాన్ మస్కే ధనికుడు

- ప్రపంచ అత్యంత ధనికుల జాబితాలో మళ్లీ మస్క్ ఫస్ట్
- 331 బిలియన్ డాలర్ల నికర సంపదతో మస్క్ అగ్రస్థానం
- 212 బిలియన్ డాలర్ల సంపదతో జుకర్‌బర్గ్ సెకెండ్
- 209 బిలియన్ డాలర్లతో జెఫ్ బెజోస్ తృతీయస్థానం

2



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో:** ప్రపంచంలోని అత్యంత సంపన్నుల జాబితాను బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ మరోసారి ప్రకటించింది. ప్రపంచంలోని ధనవంతుల పోరులో ఎలాన్ మస్క్ విజయదుందుభి మోగించారు. టెస్లా, స్పేస్‌ఎక్స్ సీఈఓ ఎలాన్ మస్క్ మరోసారి తన నెంబర్ వన్ స్థానాన్ని నిలబెట్టుకున్నారు. 331 బిలియన్ డాలర్ల నికర సంపదతో మస్క్ ప్రస్తుతం ప్రపంచంలోని అత్యంత ధనవంతుడిగా తన అగ్రస్థానాన్ని కాపాడుకున్నారు. మస్క్ 331 బిలియన్ డాలర్ల నికర సంపదతో టాప్‌లో ఉన్నారు. ఇక ఏప్రిల్ 23న ఆయన సంపద 7.5 బిలియన్ డాలర్ల మేర పెరగడం, టెస్లా షేర్లు ఒక్కరోజులోనే 5 శాతం మేర పెరగడం ఇందుకు కారణమయ్యాయి. మస్క్ ఇటీవల ప్రభుత్వ విధుల్లో కేటాయించే సమయాన్ని తగ్గించి టెస్లా కార్యకలాపాలపై మరింత దృష్టి కేంద్రీకరించనున్నట్లు ప్రకటించడంతో కంపెనీ స్టాక్‌కు మద్దతు లభించింది. అలానే ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా సీఈఓ మార్క్

## నేనే పరిష్కరిస్తా

- కశ్మీర్ వివాద పరిష్కారానికి భారత్, పాక్‌లతో కలిసి పనిచేస్తా: ట్రంప్
- భారత్-పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందం: ట్రంప్ కీలక వ్యాఖ్యలు
- కశ్మీర్ సమస్య పరిష్కారానికి ఇరు దేశాలతో కలిసి పనిచేస్తా:ట్రంప్
- భారత్, పాక్ నాయకత్వాన్ని ప్రశంసించిన అమెరికా అధ్యక్షుడు

2



**వాషింగ్టన్-నవభూమిబ్యూరో**

భారత్, పాకిస్థాన్ మధ్య సంచలన రీతిలో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని ప్రకటించిన 16 గంటల అనంతరం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు కశ్మీర్ సమస్య పరిష్కారానికి ఇరు దేశాలతో కలిసి పనిచేస్తానని ముందుకొచ్చారు. 'సమస్యాత్మకమైన' కశ్మీర్ వివాదానికి పరిష్కారం కనుగొనేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. అయితే, కశ్మీర్ తమ అంతర్భాగమని, ఈ విషయంలో మూడో పక్షం మధ్యవర్తిత్వాన్ని తాము అంగీకరించబోమని న్యూఢిల్లీ మొదటి నుంచి స్పష్టం చేస్తూ వస్తున్న సంగతి తెలిసిందే. ట్రంప్ తాజా ప్రతిపాదనపై భారత ప్రభుత్వం నుంచి ఇంకా అధికారిక స్పందన వెలువడాల్సి ఉంది.

"భారత్, పాకిస్థాన్ బలమైన, అచంచలమైన నాయకత్వ పటిమకు నేను గర్విస్తున్నాను. ఎంతో మంది మరణానికి, విధ్వంసానికి దారితీసే ప్రస్తుత దూకుడును ఆపాల్సిన సమయం ఆసన్నమైందని వారు గ్రహించినందుకు వారి బలం, వివేకం, దృఢత్వానికి నా అభినందనలు. లక్షలాది మంది అమాయక ప్రజలు చనిపోయి ఉండేవారు! మీ ధైర్యమైన చర్యలతో మీ వారసత్వం ఎంతగానో పెరిగింది" అని ట్రంప్ తన సొంత సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్'లో పోస్ట్ చేశారు. "ఈ చారిత్రక, వీరోచిత నిర్ణయానికి అమెరికా సహాయపడటం

## ఏపీ 'లిక్కర్'తో అనారోగ్య సమస్యలు

2



- జగన్ పాలనలో 'లిక్కర్' తో పెరిగిన అనారోగ్య సమస్యలు
- గత ఐదేళ్ల పాలనలో తీవ్రంగా మద్యపాన సంబంధిత వ్యాధులు
- కూటమి సర్కారు నియమించిన నిపుణుల కమిటీ నివేదికలో వెల్లడి
- కాలేయ, నాడీ సంబంధిత వ్యాధుల్లో భారీ పెరుగుదల

**అమరావతి-నవభూమిబ్యూరో:** మరోవైపు, రాష్ట్రంలో మద్యం వ్యాపారంలో జరిగిన అవకతవకలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మనీలాండరింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తును ముమ్మరం చేసింది.

ఆంధ్రప్రదేశ్‌లో గత ఐదేళ్ల వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో (2019-2024) మద్యపాన సంబంధిత వ్యాధులు తీవ్రంగా పెరిగాయని రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ తన నివేదికలో వెల్లడించింది. ముఖ్యంగా కాలేయ, నాడీ సంబంధిత వ్యాధుల్లో భారీ పెరుగుదల కనిపించడం ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు, రాష్ట్రంలో మద్యం వ్యాపారంలో జరిగిన అవకతవకలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మనీలాండరింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తును ముమ్మరం చేసింది.

నిపుణుల కమిటీ నివేదికలోని కీలక అంశాలు: ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ఆదేశంతో ముగ్గురు సభ్యులతో కూడిన నిపుణుల కమిటీ ఆరోగ్యశ్రీ పథకం కింద నమోదైన ఆరోగ్య డేటాను లోతుగా విశ్లేషించింది. ఈ విశ్లేషణలో వెలుగుచూసిన విషయాలు కలవరపెట్టేవిగా ఉన్నాయి. కాలేయ వ్యాధులు రెట్టింపు: 2014-19 మధ్య కాలంలో 14,026గా ఉన్న మద్యపాన సంబంధిత కాలేయ వ్యాధుల కేసులు 2019-24 నాటికి విస్మయకరంగా 29,369కి పెరిగాయి. ఇది అంతకుముందు ఐదేళ్లతో పోలిస్తే ఏకంగా 100 శాతం పెరుగుదల. నాడీ సంబంధిత వ్యాధుల్లో భారీ జంప్: మద్యపాన సంబంధిత నాడీ సంబంధిత వ్యాధులు ఏకంగా 892 శాతం పెరిగాయి. 2014-19లో కేవలం 1,276 కేసులు నమోదు కాగా, 2019-24 కాలంలో ఈ సంఖ్య 12,663కు చేరింది. కిడ్నీ వ్యాధులు, మానసిక ఆరోగ్యంపైనా ప్రభావం: కాలేయం, నాడీ సంబంధిత వ్యాధులతో పాటు, కిడ్నీ సంబంధిత వ్యాధులు, మానసిక ఆరోగ్య సమస్యలు కూడా పెరిగినట్లు కమిటీ గుర్తించింది. నాణ్యత లేని మద్యం కారణమా? ఈ వ్యాధుల పెరుగుదలకు "చౌకైన, నాణ్యత

## కూటమిలో నామినేటెడ్ జోష్

- మరో 22 కీలక పదవులు భర్తీ..
- రాయపాటి శైలజకు మహిళా కమిషన్
- ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా ఆలపాటి సురేశ్
- టీడీపీకి 16, జనసేనకు 3, బీజేపీకి1
- టీడీపీ 16 మందిలో 8 మంది బీసీలే
- 101 కార్పొరేషన్ సీట్లు భర్తీ.. ఆప్కాబ్ చైర్మన్‌గా గన్ని



ఆలపాటి సురేశ్

**అమరావతి-నవభూమి:** రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల భర్తీ కొనసాగుతోంది. తాజాగా 22 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమిస్తూ ప్రభుత్వం ఆదివారం జాబితా విడుదల చేసింది. ఈ జాబితాలో అమరావతి జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ)కి చెందిన ఇద్దరికి కీలక పదవులు దక్కాయి. అమరాతి జేఏసీలో చురుగ్గా వ్యవహరించిన డాక్టర్ రాయపాటి శైలజను ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా, ఆలపాటి సురేశ్‌ను ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా నియమించారు. మొత్తం 22 పదవుల్లో టీడీపీకి 16, జనసేనకి 3, బీజేపీకి 1, అమరావతి జేఏసీకి 2 పదవులు దక్కాయి. టీడీపీ తీసుకున్న 16 పదవుల్లో 8 మంది బీసీలకు అవకాశం ఇవ్వగా మిగిలిన వారు ఇతర సామాజిక వర్గాలకు చెందిన వారున్నారు. మాజీ మంత్రులు పీతల సుజాత, కేఎస్ జవహర్‌కు కార్పొరేషన్ల చైర్మన్ పదవులు దక్కాయి.

టీడీపీ ఆరోగ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న డాక్టర్ జెడ్. శివప్రసాద్‌కు కూడా చైర్మన్ పదవి లభించింది. యువగళం పాదయాత్రలో లోకేశ్‌కు ఆరోగ్యపరమైన విషయాలను ఈయనే పర్యవేక్షించారు. గత ఏడాది సెప్టెంబరు 24న నామినేటెడ్ పోస్టుల భర్తీకి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. తొలి విడతలో 20 కార్పొరేషన్లకు, తర్వాత అదే ఏడాది నవంబరులో 59 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించింది. మధ్యలో ఏఎంసీలు, డీసీసీబీ, డీసీఎంఎస‌లకు నియామకం చేపట్టగా తాజాగా

## నవ వార్త



## శాంతి, ఐక్యత సందేశం ఇచ్చిన ఆరంభ వేడుకలు

**హైదరాబాద్-నవభూమి:**మిస్ వరల్డ్ 2025 ఆరంభ వేడుకలు ప్రపంచానికి శాంతి, ఐక్యత సందేశాన్ని ఇచ్చాయి. హైదరాబాద్ దేశంలోనే అత్యంత సురక్షితమైన, భద్రమైన నగరమని మరోసారి చాటుకుంది. ఇండియా పాకిస్థాన్ మధ్య అలుముకున్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో శనివారం హైదరాబాద్‌లో జరిగిన మిస్ వరల్డ్ 2025 ప్రారంభోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, ప్రశాంతంగా జరిగాయి. ప్రపంచ శాంతికి, ఐక్యతకు మిస్ వరల్డ్ పోటీలు కూడా పాటుపడతాయని నిర్వాహకులు ప్రకటించారు. 110 దేశాల నుంచి అందాల తారలు.. 110 దేశాల నుంచి వచ్చిన అందాల తారలతో పాటు, విదేశీ అతిథులకు తెలంగాణ ప్రభుత్వం మంచి ఆతిథ్యంతో పాటు, అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు కల్పించింది. ప్రపంచమంతా ఈ ప్రారంభోత్సవ వేడుకలను ఆసక్తిగా తిలకించారు. దేశ విదేశాల్లో ఈ అందాల ఈవెంట్‌ను కోట్లాది మంది వీక్షించారు. దాదాపు వెయ్యి మందికిపైగా వివిధ దేశాలకు చెందిన జాతీయ అంతర్జాతీయ మీడియా ప్రతినిధులు ఈ ఈవెంట్‌ను నేరుగా, ఆన్‌లైన్ ద్వారా కవర్ చేశారు. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను ఈ వేడుకలు మరోసారి ప్రపంచానికి చాటి చెప్పాయి. శాంతి భద్రతలకు సురక్షితమైన నగరం.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో పాటు భౌగోళికంగా, నైసర్గికంగా హైదరాబాద్‌లో ఉన్న పర్యావరణం విదేశీ అతిథులను అమితంగా ఆకట్టుకుంది. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు తోడు పాశ్చాత్య దేశాల కల్చర్ మేలవింపుగా ఈ కార్యక్రమం కొనసాగింది. శాంతి భద్రతలకు సురక్షితమైన నగరంగా హైదరాబాద్ మరోసారి దేశంలో తన స్థానాన్ని పదిలపరుచుకుంది. అటు ఐటీ రంగం నుంచి ఇటు అందాల సామ్రాజ్యం వరకు అన్ని రంగాల్లో పెట్టుబడులకు తెలంగాణలను ఉన్న సానుకూల అంశాలు.



## వ్యవసాయ యూనివర్సిటీలో మరిన్ని కోర్సులు: వీసీ అల్దాస్ జానయ్య



**హైదరాబాద్-నవభూమి:** వ్యవసాయ యూనివర్సిటీ, మే 11: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రానున్న విద్యా సంవత్సరం కొత్త కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. రెగ్యులర్‌గా ఉన్న బీఎస్సీ (అగ్రికల్చర్), కమ్యూనిటీ సైన్స్, ఫుడ్ సైన్స్ టెక్నాలజీ, అగ్రికల్చర్ ఇంజినీరింగ్ కోర్సులకు అదనంగా ఆస్ట్రేలియాలోని వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయం డబ్ల్యూఎస్‌యూతో కలిసి నాలుగేండ్ల బీఎస్సీ వ్యవసాయ డిగ్రీ కోర్సు ప్రారంభించనున్నామని వర్సిటీ వీసీ డాక్టర్ అల్దాస్ జానయ్య అన్నారు. విద్యార్థులు 4 సంవత్సరాల కోర్సు వ్యవధిలో మూడేండ్ల పీజేటీఏయూలోనూ, ఒక ఏడాది వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయంలోనూ విద్య అభ్యసిస్తారని వెల్లడించారు.
రెండు విశ్వవిద్యాలయాల్లోనూ విద్యనభ్యసించే అవకాశం విద్యార్థులకి కలుగుతుందని చెప్పారు. విద్యార్థులు కూడా చదవాలని భావిస్తే మరో ఏడాది వెస్టర్న్ సిడ్నీ వర్సిటీలో చదవాల్సి ఉంటుంది. తద్వారా బీఎస్సీ డిగ్రీ పీజేటీఏయూ నుంచి, ఎంఎస్సీ డిగ్రీ వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయం నుంచి పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. ఒకవేళ ఎవరైనా విద్యార్థులు పీజీ తర్వాత కూడా వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ కూడా చేయాలనుకుంటే ఎలాంటి రుసుములు లేకుండా స్కాలర్ షిప్ సాయంతో పీహెచ్‌డీ పూర్తి చేయవచ్చు. ఈ అంశాలపై రెండు విశ్వవిద్యాలయాల మధ్య ఒప్పందం కుదిరే ప్రక్రియ తుది దశలో ఉందని వెల్లడించారు. వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయం అందించే అన్ని వ్యవసాయ కోర్సులకు భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) గుర్తింపు ఉందని చెప్పారు. ఐసీఏఆర్‌డబ్ల్యూఎస్‌యూల మధ్య గతేడాది ఒక ఒప్పందం కూడా కుదిరిందని వివరించారు. ఈ ప్రత్యేక కోర్సుల ప్రవేశాల కోసం త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఇటీవల అప్సెట్ ఫలితాలలో పాస్ అయి ర్యాంకులు సాధించిన వారికి అభినందనలు తెలిపారు. పీజేటీఏయూ లో రెగ్యులర్, ప్రత్యేక కోటా సీట్లని పెంచడం తో పాటు, ఫీజులు కూడా తగ్గించామన్నారు. కొత్త కళాశాలలు కూడా రానున్నాయన్నారు. ఈ కోర్సుల్లో ప్రవేశాలకు ఎన్ఐఆర్ కోటా ప్రవేశాలకు ఈ వారంలోనే నోటిఫికేషన్ రానుందని చెప్పారు. గుర్తింపు, అనుమతి లేని చాలా ప్రైవేటు సంస్థలు బీఎస్సీ కోర్సులలో ప్రవేశాలకు తప్పుడు నోటిఫికేషన్ మోసపోవద్దని ఆయన సూచించారు. రాష్ట్రంలో బీఎస్సీ (అగ్రికల్చర్) విద్య కోర్సు అందించేందుకు ఐసీఏఆర్ గుర్తింపు, అనుమతి ఒక్క పీజేటీఏయూకి మాత్రమే ఉన్నాయని విద్యార్థులు, తల్లి తండ్రులు గుర్తించాలని వీసీ జానయ్య వివరించారు.

## అలా డ్రగ్స్‌కు అలవాటు పడ్డాను.. కొకెయిన్‌తో రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయిన డాక్టర్ వెల్లడి



**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాద్‌కు చెందిన డా. నమ్రత చిగురుపాటి భారీ మొత్తంలో కొకెయిన్‌ను డెలివరీ తీసుకుంటూ పోలీసులకు చిక్కడం రాష్ట్రంలో సంచలనంగా మారింది. రూ.5 లక్షల పెట్టి కొనుగోలు చేసిన డ్రగ్స్‌ను కొరియర్ నుంచి డెలివరీ తీసుకుంటుండగా ఆమె పోలీసులకు దొరికిపోయారు. ఆమెకు డ్రగ్స్ సరఫరా చేసిన ఏజెంట్ బాలకృష్ణను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే, కొకెయిన్‌ను సరఫరా చేసిన ప్రధాన నిందితుడు వన్ష్ థక్కర్ మాత్రం పరారీలో ఉన్నాడు. డా. నమ్రతకు ఇద్దరు పిల్లలు. ఆమె భర్త నుంచి విడాకులు తీసుకున్నారు. షేక్‌పేటలోని ఓ ఖరీదైన అపార్ట్‌మెంట్‌లో ఉంటున్నారు. 2014లో పీరమ్‌చెరువులోని ఓ కాలేజీలో ఆమె ఎంబీబీఎస్ చేశారు. ఆ తరువాత 2017లో కొచ్చిలో రేడియేషన్ ఆంకాలజీలో ఎమ్‌డీ పూర్తి చేశారు. 2021-2022లో స్పెయిన్‌లో ఎమ్‌బీఏ చేశారు. అక్కడ ఉండగానే ఆమెకు డ్రగ్స్ అలవాటయ్యాయి. ఇది వ్యసనంగా మారడంతో ఇండియాకు వచ్చాక కూడా తాను డ్రగ్స్ కొనసాగించానని ఆమె విచారణ సందర్భంగా చెప్పినట్టు సమాచారం. ఇక్కడ స్థానిక డీజేల ద్వారా ఆమె తొలుత డ్రగ్స్ కొనుగోలు చేసేవారు. ఆ తరువాత నమ్రత ఫ్రెండ్ బాయ్‌ఫ్రెండ్ ద్వారా ఆమెకు ముంబైకి చెందిన డ్రగ్స్ కింగ్‌పిన్ వన్ష్ థక్కర్ పరిచయమయ్యాడు. థక్కర్ వద్ద డ్రగ్స్ సరఫరా చేసే కొరియర్‌గా పనిచేసే వాడినని బాలకృష్ణ పోలీసుల విచారణలో తెలిపారు. తనకు కమీషన్ వచ్చేదని అన్నాడు. "మే 8న హైదరాబాద్‌లో నమ్రత తన కారులో ఉండగా బాలకృష్ణ ఆమెకు కొకెయిన్ ఇచ్చాడు. మరో రూ.10 వేలు అదనంగా తీసుకున్నాడు. ఈ క్రమంలోనే వారిని అరెస్టు చేశాము" అని రాయదుర్గం పోలీసులు తెలిపారు. ఈ డీల్‌కు సంబంధించిన కీలక ఆధారాలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. "ఏడాదిగా థక్కర్ నుంచి ఆమె కొకెయిన్ కొనుగోలు చేస్తోంది. నెలకోసారి డ్రగ్స్ కొంటారు. డ్రగ్స్ డెలివరీ ఎప్పుడు ఎక్కడ చేసేదీ థక్కర్ వాట్సాప్‌లో సూచనలు పంపిస్తాడు. ఈ మెసేజీలు వాతంతట అవే డిలీట్ అయిపోయేలా ఆమె డిస్సపియరింగ్ మెసేజీ ఆప్షన్‌ను ఆన్ చేసి పెట్టుకున్నారు' అని పోలీసులు తెలిపారు. కొకెయిన్‌ను బాలకృష్ణ 57 చిన్న చిన్న ప్యాకెట్లలో సరఫరా చేసినట్టు వివరించారు.

## ఈఏపీసెట్ ఫలితాలు విడుదల..




**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో ఫలితాలు విడుదల చేశారు. అగ్రికల్చర్, ఫార్మసీ స్ట్రీమ్‌తోపాటు ఇంజినీరింగ్ విద్యార్థుల ర్యాంకులను ప్రకటించారు. అభ్యర్థులు తమ ఫలితాలను eapcet.tgche.ac.in% /వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. కాగా, ఈసారి ఫలితాలు నేరుగా విద్యార్థుల సెల్‌ఫోన్‌కే వచ్చేలా ఏర్పాటు చేశారు. ఇంజినీరింగ్, ఫార్మ, అగ్రికల్చర్ కోర్సుల్లో సీట్ల భర్తీ కోసం టీజీఎప్‌సెట్ పరీక్షను నిర్వహించారు. ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా ఎంట్రెన్స్ పరీక్షలు పూర్తవగా, మే 2 నుంచి 4 వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలు నిర్వహించారు. అగ్రికల్చర్ విభాగంలో 81,198 మంది, ఇంజినీరింగ్ విభాగంలో 2,07,190 మంది విద్యార్థులు హాజరయ్యారు.

## ప్రయాణికులు అదిరే న్యూస్.. వరంగల్ మీదుగా రెండు స్లీపర్ వందేభారత్ రైళ్లు.. ముహూర్తం కూడా ఖరారు..



**హైదరాబాద్-నవభూమి:**వరంగల్ ప్రజలకు భారతీయ రైల్వే శుభవార్త అందించింది. మే నెల చివరి నాటికి రెండు వందే భారత్ స్లీపర్ రైళ్లు వరంగల్ మీదుగా రాకపోకలు సాగించనున్నాయి. ఈ రైళ్లు ప్రయాణికులకు విమాన ప్రయాణ అనుభూతిని అందించేలా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించబడ్డాయి. ప్రస్తుతం సికింద్రాబాద్ - విశాఖపట్టణం - సికింద్రాబాద్ మధ్య వరంగల్ మీదుగా రెండు వందే భారత్ రైళ్లు విజయవంతంగా నడుస్తున్నాయి. వీటికి అదనంగా స్లీపర్ తరగతి వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టాలని రైల్వేశాఖ నిర్ణయించింది. ప్రస్తుతం నడుస్తున్న వందే భారత్ రైళ్లలో కూర్చుని ప్రయాణించేందుకు చైర్ కార్, ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ తరగతులు ఉన్నాయి. అయితే.. కొత్తగా ప్రవేశపెట్టనున్న స్లీపర్ రైళ్లు రాత్రి వేళ ప్రయాణించే వారికి ఎంతో సౌకర్యంగా ఉంటాయి. వందే భారత్ రైళ్లు చాలా వేగంగా ప్రయాణిస్తున్నాయన్న సంగతి తెలిసిందే.. అయితే పడుకొని ప్రయాణించడానికి అవకాశం లేదని చాలా మంది ప్రయాణికులు నిరుత్సాహానికి గురవుతున్నారు. దూరం వెళ్లే వారు అంత సమయం కూర్చొని వెళ్లేందుకు ఇష్టపడటం లేదు.. దీంతో కొత్తగా ప్రవేశపెట్టే వాటిలో ఈ సౌకర్యం ఉండనుంది. ఇక ఏం చక్కా పడుకొని మీ జర్నీని స్టార్ట్ చేయవచ్చు. వందేభారత్ స్లీపర్ రైలు ట్రయల్ రన్.. 180 కిలో మీటర్ల వేగంతో దూసుకెళ్లింది. గంటకు 180 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి. మొదటి దశలో దేశవ్యాప్తంగా 9 రైళ్లు ప్రవేశపెడుతున్నారు. తెలుగు రాష్ట్రాలకు 2 రైళ్లు కేటాయించారు. రెండు రైళ్లు వరంగల్ మీదుగా ప్రయాణిస్తాయి. ఒకటి విజయవాడ నుండి అయోధ్య (వారణాసి) వరకు, మరొకటి సికింద్రాబాద్ నుండి తిరుపతి వరకు నడుస్తాయి. ప్రతి రైలులో 16 బోగీలు ఉంటాయి .రైల్వేశాఖ ఈ రైళ్ల టికెట్ ధరలు, ఆగే స్టేషన్ల వివరాలను ఇంకా వెల్లడించలేదు. ఈ నెలాఖరులోగా వీటిని ప్రారంభించే అవకాశం ఉందని రైల్వే వర్గాలు చెబుతున్నాయి. వరంగల్ మీదుగా స్లీపర్ వందే భారత్ రైళ్లు ప్రారంభం కానుండటం పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పడుకొని వందేభారత్ రైళ్లో ప్రయాణించాలనుకునే వారికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది.

## తల్లీకూతుళ్లను బలి తీసుకున్న కూలర్.. నిద్రలోనే, ఎంత విషాదం



**హైదరాబాద్-నవభూమి:**వేసవి వేడి నుంచి ఉపశమనం కోసం ఇంట్లో పెట్టుకున్న ఎయిర్ కూలర్ తల్లీకూతుళ్ల ప్రాణాలు తీసింది. ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌తో ఇద్దరూ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన.. కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం గుల్లా తండాలో చోటు చేసుకుంది. విద్యుత్ షాక్ కారణంగా తల్లి శాంకబాయి (36), ఆమె చిన్న కుమార్తె శ్రీవాణి (12) నిద్రలోనే దుర్మరణం పాలయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రహ్లాద్ తన భార్య శాంకబాయి, కుమారుడు, ఇద్దరు కుమార్తెలతో కలిసి గుల్లా తండాలో నివసిస్తున్నారు. శుక్రవారం రాత్రి ప్రహ్లాద్ పనిమీద హైదరాబాద్ వెళ్లగా.. ఇంట్లో శాంకబాయి, ఆమె కుమారుడు, కుమార్తె శ్రీవాణి నిద్రిస్తున్నారు. ఉక్కపోతగా ఉండటంతో శాంకబాయి పిల్లల కోసం కూలర్ ఆన్ చేసి పడుకున్నారు. అనంతరం చిన్నారి శ్రీవాణి కాలు అనుకోకుండా కూలర్‌కు తాకడంతో విద్యుదాఘాతానికి గురైంది. కరెంట్ షాక్ తగలడంతో ఆమె కాలి వేళ్లు కాలిపోయాయి. భయంతో శ్రీవాణి పక్కనే నిద్రిస్తున్న తల్లి శాంకబాయిని గట్టిగా పట్టుకోవడంతో ఇద్దరూ విద్యుదాఘాతానికి గురయ్యారు. ఫలితంగా ఇద్దరూ నిద్రలోనే ప్రాణాలు కోల్పోయారు. దూరంగా నిద్రపోతున్న కుమారుడు ఉదయం లేచి చూడగా.. తల్లి, చెల్లి మృతి చెంది ఉండటంతో వెంటనే చుట్టుపక్కల వారికి తెలియజేశాడు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం మద్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యుదాఘాతానికి కారణమైన కూలర్ ఇనుపది కావటం, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా తయారు చేయబడటం వల్ల షాక్ కొట్టినట్లు స్థానికులు తెలిపారు. గత కొన్ని రోజులుగా తండాలోని ఇళ్లల్లో కరెంట్ షాక్ ఘటనలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. కూలర్ల వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:
కూలర్‌ను ఎల్లప్పుడూ ఎర్త్ చేయబడిన సాకెట్‌కు మాత్రమే కనెక్ట్ చేయాలి.
కూలర్ విద్యుత్ తీగలు ఎక్కడైనా తెగి ఉంటే లేదా పాడై ఉంటే వెంటనే మార్చాలి.
తడి చేతులతో కూలర్‌ను ఆన్ లేదా ఆఫ్ చేయకూడదు.
చిన్న పిల్లలు కూలర్‌కు దగ్గరగా లేకుండా జాగ్రత్త వహించాలి.
కూలర్‌లో నీరు నింపే ముందు విద్యుత్ సరఫరాను నిలిపివేయాలి.
కూలర్‌ను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలి, దానిలోని విద్యుత్ భాగాలను తనిఖీ చేయాలి.
పాత లేదా నాణ్యత లేని కూలర్లను ఉపయోగించకపోవడం మంచిది.
ఏదైనా అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే విద్యుత్ శాఖకు తెలియజేయాలి.

# అవామీ లీగ్‌పై నిషేధం

(1వపేజీ తరువాయి)ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం, జూలై 2024లో హసీనా ప్రభుత్వం ప్రతిపక్షాలను అణిచివేయడానికి చేయడానికి తీసుకున్న క్రూరమైన చర్యల్లో 1,400 మంది నిరసనకారులు మరణించారని పేర్కొంది.
"అవామీ లీగ్ సహా ఆపార్టీ నాయకులపై విచారణ ముగిసే వరకు అవామీ లీగ్ పార్టీ కార్యకలాపాలను (సైబర్‌స్పేస్‌లో సహా) నిషేధించాలని నిర్ణయించబడింది" అని బంగ్లా ప్రభుత్వ సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ విలేకరులకు తెలిపారు. దేశ "సార్వభౌమాధికారం, భద్రత" ఇంకా, "నిరసనకారుల భద్రత"ను నిర్ధారించడానికి, వీటికి సంబంధించిన సాక్ష్యులను రక్షించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు నజ్రుల్ చెప్పారు.
మరోవైపు, బంగ్లాదేశ్ తాత్కాలిక నాయకుడు, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత ముహమ్మద్ యూనస్.. హసీనా పదవీచ్యుతురాలైనప్పటి నుండి తాత్కాలిక ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఏకకాలంలో దేశ అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ చట్టానికి సవరణను ఆమోదించింది. ఇది అధికారులు, రాజకీయ పార్టీలు, వాటి అనుబంధ సంస్థలపై విచారణ జరపడానికి వీలు కల్పిస్తుంది. అయితే, అవామీ లీగ్ ఈ పరిపాలన చర్య(చట్టం)ను తిరస్కరించింది. దీనిని "చట్టవిరుద్ధం" అని పేర్కొంది.
ఇలా ఉండగా, కాగా, అవామీ లీగ్ నాయకురాలు, మాజీ బంగ్లా ప్రధాని షేక్ హసీనా దేశం నుంచి పారిపోయి, ప్రస్తుతం భారతదేశంలో స్వయం ప్రకటిత ప్రవాసంలో ఉంది. మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడినట్లు ఆరోపణలపై ఢాకా నుండి జారీ చేయబడిన అరెస్ట్ వారెంట్‌ను ధిక్కరించి ఆమె ప్రస్తుతం ఇండియాను శరణుకోరుకుని తలదాచుకుంటున్నారు.
మరోవైపు, గురువారం మాజీ అవామీ లీగ్ నాయకుడైన అబ్దుల్ హమీద్ కూడా దేశం విడిచి పారిపోయాడు. హమీద్ నిష్క్రమణ నేపథ్యంలో నిర్లక్ష్యం వహించినందుకు విమానాశ్రయ రాకపోకలను పర్యవేక్షించే ముగ్గురు పోలీసు అధికారులను బంగ్లా ప్రభుత్వం తొలగించింది.

# అసలేం జరిగింది?

(1వపేజీ తరువాయి) ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్‌కు పాకిస్థాన్ డీజీఎంఓ మేజర్ జనరల్ కాషిఫ్ అబ్దుల్లా హాట్‌లైన్‌లో ఫోన్ చేశారు. ఈ సంభాషణలో కాషిఫ్ అబ్దుల్లా కాల్పుల విరమణ అంశాన్ని ప్రస్తావించారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌తో జరిపిన సంభాషణను కూడా ఆయన ప్రస్తావించారు. ఈ పరిణామం, కాల్పుల విరమణ ప్రతిపాదన పాక్ ఆర్మీ ఉన్నతాధికారుల నుండే వచ్చిందన్న దానికి స్పష్టమైన సూచన.
అయితే, లెఫ్టినెంట్ జనరల్ ఘాయ్ ఈ విషయాన్ని తన పైఅధికారులకు తెలియజేసినప్పటికీ, పాక్ డీజీఎంఓతో చర్చలు జరపాల్సిందిగా ఆయనకు ఎటువంటి ఆదేశాలు రాలేదు. ఉదయం 10:50 గంటలకు భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ నిర్వహించిన మీడియా సమావేశంలో కూడా పాకిస్థాన్ నుంచి వచ్చిన ఈ ప్రతిపాదన గురించి ఎటువంటి ప్రస్తావన చేయలేదు. ఆ సమావేశంలో, భారత వైమానిక దళం (ఐఏఎఫ్) పాకిస్థాన్ వైమానిక స్థావరాలపై చేసిన దాడులు, వాటి వల్ల కలిగిన నష్టాలను మాత్రమే ఆయన వెల్లడించారు.
ఆసక్తికరంగా, ఉదయం 11 గంటల ప్రాంతంలో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌కు ఫోన్ చేసిన సమయానికి ఐఏఎఫ్ దాడులను మరింత ఉద్ధృతం చేసింది. పాక్ వాయుసేనకు అత్యంత కీలకమైన నూర్ ఖాన్ ఎయిర్ బేస్ ను ధ్వంసం చేసింది. దాంతో పాక్ హడలిపోయింది. కీలక సైనిక, వైమానిక స్థావరాలను భారత్ లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తుండడంతో తీవ్ర ఆందోళనకు గురైంది. ఈ దశలోనే పాక్ నుంచి కాల్పుల విరమణ ప్రతిపాదన భారత్ కు అందింది.
ఇక అమెరికా విదేశాంగ మంత్రితో సంభాషణ అనంతరం జైశంకర్ ఎక్స్ (ట్విట్టర్) లో చేసిన పోస్టును బట్టి, "భారత్ వైఖరి ఎప్పుడూ ఆచితూచి, బాధ్యతాయుతంగానే ఉంటుంది, ఇప్పుడూ అదే విధంగా ఉంది" అని రూబియోకు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఉద్రిక్తతలు తక్షణమే తగ్గించాలని రూబియో పట్టుబట్టినప్పటికీ, అప్పటి పరిస్థితులను బట్టి ఆ ప్రతిపాదనకు జైశంకర్ ప్రాధాన్యత ఇవ్వలేదని అర్థమవుతోంది. అదే సమయంలో... ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్, త్రివిధ దళాధిపతులు జనరల్ ఉపేంద్ర ద్వివేది, అడ్మిరల్ దినేష్ త్రిపాఠి, ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్, ఐబీ, రా చీఫ్‌లు తపన్ డేకా, రవి సిన్హా పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారంతా, భారత్ ప్రస్తుతం పైచేయి సాధించిందని, ఈ ఆధిక్యతను మరింత పటిష్టం చేసుకోవాలనే ఏకాభిప్రాయానికి వచ్చారు. పాకిస్థానే స్వయంగా కాల్పుల విరమణకు ముందుకు రావడం కూడా భారత్ ఆధిక్యతను సూచిస్తోందని వారు విశ్లేషించుకున్నట్లు తెలిసింది. బలగాల అధిక మనోస్థైర్యం, తగినంత ఆయుధ సంపత్తి, ఆర్థికంగా మెరుగైన స్థితి, అంతర్జాతీయ సానుభూతి, హిందూ మహాసముద్రంలో భారత నౌకాదళం 'బ్లూ వాటర్' సామర్థ్యం వంటి అంశాలు భారత్‌కు అనుకూలంగా ఉన్నాయని సమావేశంలో అంచనా వేశారు.
ఇలాంటి పరిస్థితుల నడుమ, కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడం అనేకమందిని ఆశ్చర్యానికి గురిచేసింది. దీనిపై అంతర్జాతీయంగా మరో వాదన ప్రచారంలో ఉంది. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ శుక్రవారం నాడు ప్రధాని మోదీకి ఫోన్ చేసి, పాకిస్థాన్ ప్రమాదకరంగా ఉద్రిక్తతలను పెంచే ప్రణాళికలపై (బహుశా అణ్వాయుధాల ప్రయోగం కావచ్చు) అమెరికా నిఘా సమాచారాన్ని పంచుకున్నారని, దీనివల్లే భారత్ వెనక్కి తగ్గిందని రక్షణ వర్గాలను ఉటంకిస్తూ సీఎన్ఎన్ వార్తా సంస్థ పేర్కొంది.
అయితే, ఈ వివరణ కూడా పూర్తిస్థాయిలో సంతృప్తికరంగా లేదని కొందరు భావిస్తున్నారు. ఎందుకంటే, పాకిస్థాన్ తన అణ్వాయుధాలను ప్రయోగించడానికి వెనుకాడబోమని గతంలో అనేకసార్లు బహిరంగంగానే ప్రకటించింది. అంతేకాకుండా, వాన్స్ సలహా ఇచ్చిన 24 గంటల తర్వాత కూడా భారత్ దాడులతో ఒత్తిడి పెంచుతూనే వచ్చింది. అయినప్పటికీ పాక్ ఆత్మరక్షణ ధోరణిలోనే ఉండిపోయింది

# పీవోకే మాదే

(1వపేజీ తరువాయి)దుందుడుకు చర్యలకు పాల్పడితే భారత్ దాడులు చేయడం ఖాయమని ప్రధాని హెచ్చరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన 7, లోక్ కల్యాణ్ మార్గ్‌లో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ భేటీలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) సహా త్రివిధ దళాధిపతులు పాల్గొన్నారు. ఈ సమావేశంలోనే పీవోకే విషయంలో అంతర్జాతీయ సమాజానికి స్పష్టమైన సందేశం పంపడంతో పాటు, పాకిస్థాన్‌కు గట్టిగా బదులివ్వాలని సైనిక దళాలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది.
**మధ్యవర్తిత్వంపై పరోక్ష వ్యాఖ్యలు..**గతంలో పీవోకే విషయంలో అవసరమైతే మధ్యవర్తిత్వం వహిస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, పీవోకే విషయంలో తమకు ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని, అది తమ అంతర్గత వ్యవహారమని, దానిని పాకిస్థాన్ తమకు అప్పగించాల్సిందేనని ప్రధాని మోదీ తాజా వ్యాఖ్యలతో పరోక్షంగా స్పష్టం చేశారు. దీంతో ఈ వివాదంలో మూడో పక్షం జోక్యానికి ఆస్కారం లేదనే సంకేతాలను భారత్ పంపినట్లయింది. గతంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు పెరిగి, కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ, కొన్ని గంటల్లోనే పాకిస్థాన్ దాన్ని ఉల్లంఘించిన ఘటనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో, పాకిస్థాన్‌ను పూర్తిగా విశ్వసించలేమని, అందుకే 'ఆపరేషన్ సిందూర్' వంటి చర్యలు కొనసాగించాల్సిన ఆవశ్యకత ఉందని భారత ఆర్మీ వర్గాలు గతంలోనే సూచించాయి. ప్రస్తుత పరిస్థితుల్లో, ప్రధాని మోదీ వ్యాఖ్యలు పాకిస్థాన్‌కు స్పష్టమైన హెచ్చరికగా నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## ఎలాన్ మస్కే ధనికుడు

(1వపేజీ తరువాయి)జుకర్‌బర్గ్, అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్‌ను అధిగమించి ప్రపంచంలోనే రెండో అత్యంత సంపన్న వ్యక్తిగా అవతరించారు. మార్క్ జుకర్‌బర్గ్ నికర సంపద 212 బిలియన్ డాలర్లకు చేరగా.. జెఫ్ బెజోస్ సంపద 209 బిలియన్ డాలర్లకు పడిపోయింది. మే 5 నాటి ట్రేడింగ్‌లో జుకర్‌బర్గ్ సంపద 846 మిలియన్ డాలర్లు పెరిగితే, అదే సమయంలో బెజోస్ 2.90 బిలియన్ డాలర్లు నష్టపోయారు. ఈ ఏడాది ఇప్పటివరకు జుకర్‌బర్గ్ సంపద 4.63 బిలియన్ డాలర్లు పెరిగింది. మే 1న వెల్లడించిన మొదటి త్రైమాసికంలో 42.31 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని నివేదించింది. ఇది విశ్లేషకుల అంచనా అయిన 41.39 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ. ఇక రెండో త్రైమాసికానికి గాను 42.5 బిలియన్ డాలర్ల నుంచి 45.5 బిలియన్ డాలర్ల మధ్య ఆదాయాన్ని అంచనా వేస్తున్నట్లు కంపెనీ తెలిపింది. అదే కాలంలో అమెజాన్ షేర్లు కేవలం 6.33 శాతం మాత్రమే వృద్ధి చెందడం జుకర్ బర్గ్ ఆదాయం పెరుగుదలకు దోహదపడింది.

## నేనే పరిష్కరిస్తా

(1వపేజీ తరువాయి)గర్వకారణం. చర్చల్లో లేనప్పటికీ, ఈ రెండు గొప్ప దేశాలతో వాణిజ్యాన్ని గణనీయంగా పెంచుతాను. అదనంగా, 'వేయి సంవత్సరాల' తర్వాత కశ్మీర్‌కు సంబంధించి ఒక పరిష్కారం లభిస్తుందేమో చూడటానికి మీ ఇద్దరితో కలిసి పనిచేస్తాను" అని పేర్కొన్నారు. నిన్న మధ్యాహ్నం భారత్, పాకిస్థాన్‌లు తక్షణమే పూర్తిస్థాయి కాల్పుల విరమణకు అంగీకరించాయని ట్రంప్ ప్రకటించారు. ఇరు దేశాల మధ్య కొన్ని గంటల క్రితమే తీవ్రస్థాయిలో కాల్పులు జరిగిన నేపథ్యంలో ఈ ప్రకటన ఆశ్చర్యం కలిగించింది. అమెరికా మధ్యవర్తిత్వంతో సుదీర్ఘ చర్చల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇరు దేశాలు ఇంగితజ్ఞానం, గొప్ప తెలివితేటలు ప్రదర్శించాయని ట్రంప్ అభినందించారు. కాగా, ఈ పరిణామాలపై ఒక ప్రముఖ అంతర్జాతీయ వ్యవహారాల విశ్లేషకుడు మైఖేల్ కుగెల్‌మన్ చేసిన ట్వీట్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. "ట్రంప్ భారత్, పాకిస్థాన్‌ల గురించి మళ్లీ పోస్ట్ చేశారు. ఈసారి కశ్మీర్‌పై 'పరిష్కారం' కోసం వారితో కలిసి పనిచేస్తానని ఆయన అంటున్నారు. వావ్. ఇది ఆయన మొదటి టర్మ్‌లో ఇరుపక్షాలూ కోరుకుంటే కశ్మీర్‌పై మధ్యవర్తిత్వం చేస్తానన్న ఆయన మునుపటి ఆఫర్ల కంటే మరింత ముందుకు వెళుతుంది" అని కుగెల్‌మన్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## కూటమిలో నామినేటెడ్ జోష్

(1వపేజీ తరువాయి)22 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించింది. దీంతో మొత్తం 101 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించినట్లయింది.
**'రెరా' చైర్మన్‌గా శివారెడ్డి?..**రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ(రెరా) చైర్మన్‌గా అమరావతి పరిరక్షణ సమితి జేఏసీ చైర్మన్ శివారెడ్డిని ప్రభుత్వం నియమించనున్నట్టు తెలిసింది. ఆ మేరకు సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. 22 నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసేందుకు సర్కార్ నిర్ణయం తీసుకుంది. రెరా చైర్మన్ పోస్టును సెర్చ్ కమిటీ ద్వారా ఎంపిక చేస్తారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ తుది ఎంపిక చేయాల్సి ఉండటంతో కొంత సమయం పట్టే అవకాశముంది. వైసీపీ హయాంలో రాజధాని అమరావతి కోసం పోరాడిన శివారెడ్డికి ఈ పదవిని ఇవ్వడం ద్వారా అమరావతి పరిరక్షణ సమితికి న్యాయం చేసినట్లు అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.
**ఆప్కాబ్ చైర్మన్‌గా గన్ని..**ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్(ఆప్కాబ్) చైర్మన్‌గా ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు నియమితులయ్యారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా డీసీసీబీ చైర్మన్ పదవి కూడా ఆయనను వరించింది. టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే అయిన గన్ని.. 2024 ఎన్నికల్లో పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంగుటూరు స్థానాన్ని జనసేనకు కేటాయించారు. దీంతో గన్నికి ఎమ్మెల్సీ లేదా మరో పదవి ఇస్తామని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

## ఏపీ 'లిక్కర్'తో అనారోగ్య సమస్యలు

(1వపేజీ తరువాయి)తక్కువగా ఉండే మద్యం" వినియోగం ఒక ప్రధాన కారణం అయి ఉండవచ్చని అధికారులు, నిపుణులు అనుమానిస్తున్నారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి ఈ పెరుగుదలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అధ్యయనంపై మరింత లోతుగా విశ్లేషించి, నివారణ చర్యలను సిఫార్సు చేయడానికి జాతీయ, అంతర్జాతీయ నిపుణులతో ఒక సలహా మండలిని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మద్యం వ్యాపారంలో అవకతవకలు ఈడీ దర్యాప్తు: మరోవైపు, ఆంధ్రప్రదేశ్‌లో మద్యం వ్యాపారంలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తన దర్యాప్తును ప్రారంభించింది. రాష్ట్ర ఆర్థిక నేరాల సిఐడి 2024లో నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ మనీలాండరింగ్ కేసును నమోదు చేసింది. ఈ దర్యాప్తు ప్రధానంగా ఈ అంశాలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది: ప్రభుత్వ మద్యం అవుట్‌లెట్ల నుండి జాతీయ స్థాయిలో పేరున్న బ్రాండ్లను తొలగించి, వాటి స్థానంలో స్థానికంగా ఉత్పత్తి చేయబడిన బ్రాండ్లను ప్రవేశపెట్టడం. మద్యం కొనుగోలు ఆర్డర్లలో జరిగినట్లు ఆరోపణలున్న అవకతవకలు. కొత్తగా ప్రవేశపెట్టబడిన స్థానిక బ్రాండ్లు వైఎస్సార్‌సీపీ అనుబంధ సంస్థలకు సంబంధించినవి కావచ్చున్న ఆరోపణలు.

## ఢిల్లీ ఎయిర్‌పోర్టులో విమానాల రాకపోకలు రద్దు..



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఢిల్లీ ఎయిర్‌పోర్టు నుంచి రాకపోకలు సాగించే విమాన సర్వీసులను ఆదివారం రద్దు చేశారు. ఎయిర్‌పోర్టు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. అదేవిధంగా దేశంలోని ఉత్తర, పశ్చిమ ప్రాంతాల్లోగల 32 విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేశారు. ఇవాళ ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు మొత్తం 100 విమాన సర్వీసులు రద్దయ్యాయి.దేశీయ విమాన సర్వీసుల్లో 52 అవుట్ గోయింగ్ సర్వీసులు, 44 ఇన్ కమింగ్ సర్వీసులు రద్దయ్యాయి. అదేవిధంగా ఒక అంతర్జాతీయ అవుట్ గోయింగ్ విమాన సర్వీసు రద్దయ్యింది. ఈ విషయాన్ని ఢిల్లీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ వర్గాలు వెల్లడించాయి. అయితే ఢిల్లీ ఎయిర్‌పోర్టు కార్యకలపాలు సాధారణంగానే సాగుతున్నాయని, అయితే ఎయిర్‌స్పేస్ డైనమిక్స్‌లో మార్పులు, పెరిగిన భద్రతా చర్యలవల్ల.. కొన్ని విమానాల షెడ్యూళ్లు, సెక్యూరిటీ చెక్ పాయింట్ ప్రాసెసింగ్ వేళలు ప్రభావితమయ్యాయని పేర్కొంది.దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని %ణ×ూూ% ఆపరేట్ చేస్తోంది. ఇది దేశంలోనే అత్యంత రద్దీ విమానాశ్రయం. శనివారం భారత్-పాకిస్థాన్ దేశాలు కాల్పుల విరమణకు అంగీకారం తెలిపాయి.

## కదులుతున్న కారులో బాలికపై అత్యాచారం.. స్నేహితురాలిని తోసేయడంతో మృతి



**లక్నో-నవభూమి:** కదులుతున్న కారులో బాలికపై సామూహిక అత్యాచారం జరిగింది. ఆమె స్నేహితురాలిని కారు నుంచి తోసివేయడంతో మరణించింది. బాధితురాలి ఫిర్యాదుతో స్పందించిన పోలీసులు ఆ కారును అడ్డుకున్నారు. కాల్పులు జరిపి నిందితులను అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మే 6న సాయంత్రం వేళ నోయిడాకు చెందిన ఇద్దరు యువతులను ముగ్గురు వ్యక్తులు కారులో ఎక్కించుకున్నారు. ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి లక్నోకు కారులో బయలుదేరారు.కాగా, ఆ వ్యక్తులు మార్గమధ్యలో మద్యం కొనుగోలు చేసి కారులో సేవించారు. కదులుతున్న కారులో యువతుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారు. ఒక యువతి ప్రతిఘటించడంతో కదుతులున్న కారు నుంచి బయటకు తోసేశారు. దీంతో మీరట్ జిల్లాలోని ప్రాంతంలో రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడిన ఆమె చికిత్స పొందుతూ మరణించింది.మరోవైపు కదులుతున్న కారులో మరో యువతిపై ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డాడు. ఖుర్జా ప్రాంతంలో ఆమె తప్పించుకుని పోలీసులకు సమాచారం ఇచ్చింది. పోలీసులు వెంటనే స్పందించారు. అలీగఢ్-బులంద్‌షహర్ హైవేపై కారును అడ్డుకున్నారు. అందులో ఉన్న వ్యక్తులు కాల్పులకు ప్రయత్నించగా పోలీసులు ప్రతికాల్పులు జరిపారు.కాగా, ఎన్‌కౌంటర్‌లో కాళ్లకు గాయమైన నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నోయిడాకు చెందిన సందీప్, అమిత్, ఘజియాబాద్‌కు చెందిన గౌరవ్‌గా వారిని గుర్తించారు. రెండు పిస్టళ్లు, లైవ్, ఖాళీ కార్ట్రిడ్జ్‌లతో పాటు కారును స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## పీవోకేని తిరిగి అప్పగించడమే మిగిలుంది : సైనిక వర్గాలు



**న్యూఢిల్లీ-నవభూమి:** పాక్‌పై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ముగియలేదని ఆర్మీ వర్గాలు తాజాగా స్పష్టం చేశాయి. కశ్మీర్‌పై స్పష్టమైన వైఖరితో ఉన్నట్లు తెలిపాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను అప్పగించడం ఒక్కటే మిగిలి ఉందని పేర్కొ న్నాయి. 'ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు. కశ్మీర్‌పై స్పష్టమైన వైఖరితో ఉన్నాం. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను అప్పగించడంపై తప్ప మరో దానిపై చర్చించేది లేదు. పీవోకేని అప్పగించడమే మిగిలి ఉంది. పాకిస్థాన్‌ను బలంగా దెబ్బతీశాం. మనం చేసిన దాడిలో ప్రతి రౌండ్‌లోనూ పాక్ ఓడిపోయింది. ఈ దాడుల ద్వారా పాక్‌కు గట్టి సందేశం ఇచ్చాం. మే10న పాక్ దాడికి ప్రతిస్పందనగా అగ్ని వర్షం కురిపించాం' అని సైనిక వర్గాలు తెలిపాయి. అంతేకాదు పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద లక్ష్యాలను జాగ్రత్తగా ఎంచుకున్నట్లు తెలిపాయి. బహవల్‌పూర్‌తోపాటు మురుద్కే, ముజఫర్‌బాద్ ఉగ్రవాద కేంద్రాలను నేలమట్టం చేసినట్లు వివరించాయి.మరోవైపు ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది కీలక నిర్ణయం తీసుకున్నారు. శనివారం రాత్రి జరిగిన కల్పుల విరమణ, గగనతల ఉల్లంఘలనపై ఇవాళ సమీక్ష నిర్వహించారు. భద్రతా పరిస్థితిపై పశ్చిమ సరిహద్దుల ఆర్మీ కమాండర్లతో చర్చించారు. ప్రతిస్పందన చర్యలు తీసుకునే అధికారాన్ని ఆర్మీ కమాండర్లకు ఇస్తూ నిర్ణయించారు. మరోవైపు ఇవాళ సాయంత్రం 6:30 గంటలకు రక్షణ శాఖ అధికారులు మీడియా సమావేశం ఏర్పాటు చేయనున్నారు. ఈ సమావేశంలో 'ఆపరేషన్ సిందూర్', కాల్పుల విరమణ పై మాట్లాడే అవకాశం ఉంది.

## లక్నో యూనిట్‌లో.. ఏడాదికి వంద బ్రహ్మోస్ క్షిపణులు ఉత్పత్తి



**లక్నో-నవభూమి:** ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో నిర్మించిన బ్రహ్మోస్ ఏరోస్పేస్ ఇంటిగ్రేషన్ అండ్ టెస్టింగ్ ఫెసిలిటీని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆదివారం వర్చువల్‌గా ప్రారంభించారు. 2021లో శంకుస్థాపన జరుగ్గా మూడున్నర ఏళ్లలో బ్రహ్మోస్ క్షిపణుల తయారీ యూనిట్ పూర్తయ్యింది. (%దీఖ్షుప్రవీశం ఎఱంంఅశ్రీవం%) రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన లక్నో యూనిట్‌లో తొలుత ఏడాదికి 80 నుంచి 100 బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణులు తయారవుతాయి. ఆ తర్వాత ప్రతి సంవత్సరం 100 నుంచి 150 అధునాతన వేరియంట్లను ఉత్పత్తి చేయడానికి దీనిని విస్తరించనున్నారు.కాగా, లక్నో యూనిట్‌లో 290 నుంచి 400 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేధించే క్షిపణులను ఉత్పత్తి చేస్తారు. మాక్ 2.8 (సుమారు గంటకు 3,430 కి.మీ) గరిష్ట వేగంతో ఇది ప్రయాణిస్తుంది. అధిక ఖచ్చితమైన దాడుల కోసం బ్రహ్మోస్ క్షిపణిలో 'ఫైర్ అండ్ ఫర్గాట్' సాంకేతికను వినియోగిస్తారు. ప్రస్తుతం 2,900 కిలోల బ్రహ్మోస్ క్షిపణి బరువు తర్వాత వేరియంట్లలో 1290 కిలోల వరకు తగ్గనున్నది. దీంతో ప్రస్తుతం సుఖోయ్ యుద్ధ విమానం ఒక బ్రహ్మోస్ క్షిపణిని మోసుకెళ్లగా భవిష్యత్తులో మూడు క్షిపణులను మోసుకెళ్లే వీలుంటుంది. మరోవైపు భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్డీవో) రష్యాకు చెందిన ఎన్‌పీవో మషినోస్ట్రోయేనియా (సైంటిఫిక్ ప్రొడక్షన్ అసోసియేషన్ ఆఫ్ మెషిన్-బిల్డింగ్) జాయింట్ వెంచర్ అయిన బ్రహ్మోస్ ఏరోస్పేస్ ఈ క్షిపణిని అభివృద్ధి చేసింది. భూమి, సముద్రంతో పాటు గాలి నుంచి అన్ని వాతావరణ పరిస్థితులు, పగలు, రాత్రి వేళలతోపాటు పలు విధాలుగా దీనిని ప్రయోగించవచ్చు. పాకిస్థాన్‌పై చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' దాడుల్లో బ్రహ్మోస్ క్షిపణి తన సత్తా చాటింది.

## పోస్ట్‌మార్టం కోసం హాస్పిటల్ ప్రాంగణంలో మృతదేహం.. కుక్కలు ఏం చేశాయంటే?

**భోపాల్-నవభూమి:** రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మరణించాడు. అతడి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఫ్రీజర్ లేకపోవడంతో హాస్పిటల్ ప్రాంగణంలో యువకుడి మృతదేహాన్ని ఉంచారు. అయితే రాత్రివేళ కుక్కలు ఆ మృతదేహాన్ని పీక్కొని తిన్నాయి. తెల్లవారుజామున దీనిని గుర్తించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రి నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యప్రదేశ్‌లోని నర్మదాపురం జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బాణపుర ప్రాంతానికి చెందిన 21 ఏళ్ల నిఖిల్ చౌరాసియా పెళ్లి వేడుక తర్వాత స్నేహితులతో కలిసి బైక్‌పై తిరుగు ప్రయాణమయ్యాడు.

# పాక్‌తో కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత జరిగిన పరిణామాలివే



**జమ్ము కశ్మీర్:నవభూమి:** జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడిలో 26 మంది అమాయకుల ప్రాణాలు కోల్పోయిన దారుణ ఘటన నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ దాడికి ప్రతీకారంగా భారత్ మే 7న 'ఆపరేషన్ సింధూర్' పేరుతో పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్రవాద శిబిరాలపై దాడులతో విరుచుకుపడింది. భారత్ సైనిక చర్యను జీర్ణించుకోలేకపోయిన పాకిస్థాన్.. భారత్ సరిహద్దుల్లోని డ్రోన్లు, క్షిపణులు, యుద్ధ విమానాలతో దాడికి యత్నించింది. దీంతో భారత సైన్యం ఈ దాడులను సమర్ధవంతంగా అడ్డుకుని.. తిప్పికొట్టింది. నాలుగు రోజుల పాటు ఇరు దేశాల మధ్య కొనసాగిన ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ భారత్, పాకిస్థాన్ కాల్పుల విరమణకు అంగీకరించాయి.

**అమెరికా మధ్యవర్తిత్వం – ట్రంప్ అభినందన**

ఈ ఉద్రిక్తతలను తగ్గించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత రెండు రోజులుగా జరిగిన చర్చల ఫలితంగా శనివారం తక్షణ కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని ప్రకటించారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్.. ప్రధాని నరేంద్ర మోదీతో ప్రత్యక్షంగా మాట్లాడినట్లు నివేదికలు పేర్కొన్నాయి.

**పాకిస్తాన్ మరోసారి ఒప్పందానికి తూట్లు**

విరమణ ప్రకటించిన కొన్ని గంటల్లోనే పాకిస్థాన్ మరోసారి ఉల్లంఘనకు పాల్పడింది. శ్రీనగర్‌లో శనివారం సాయంత్రం బాంబు శబ్దాలు వినిపించగా, ఉదంపూర్, రాజస్థాన్, పంజాబ్, గుజరాత్ రాష్ట్రాల్లో వైమానిక దాడులకు సంకేతంగా సైరన్లు మోగాయి. శ్రీనగర్ ఎయిర్ డిఫెన్స్ యూనిట్లు గాల్లోకి కాల్పులు జరిపాయి. దీనిపై జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఎక్స్ (ట్విట్టర్)లో స్పందిస్తూ. "ఇది కాల్పుల విరమణ కాదు... శ్రీనగర్ అంతటా పేలుళ్ల శబ్దాలు! ఇదెక్కడి విరమణ?' అ ట్వీట్ చేశారు.

డ్రోన్లు, ఆక్రమణలు.. భారత బలగాలు అప్రమత్తం

శనివారం రాత్రి పాకిస్తాన్ నుంచి డ్రోన్లు భారత్‌లోకి ప్రవేశించగా, జమ్మూ, పంజాబ్, రాజస్థాన్ ప్రాంతాల్లో బ్లాక్‌అవుట్లు అమలుచేశారు. నాగ్రోటా మిలటరీ స్టేషన్‌లోని ఒక సెంట్రీ అప్రమత్తంగా స్పందించి మిలటరీ శిబిరంపై దాడిని అడ్డుకున్నాడు. దీంతో స్వల్ప కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో జవాన్‌కు గాయాలయ్యాయి.

విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి ప్రకటన

'గత కొన్ని గంటలుగా పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని పునరావృతంగా ఉల్లంఘించింది. భారత సైన్యం తగిన చర్యలు తీసుకుంటోంది. పాక్ తక్షణమే పరిస్థితిని అర్థం చేసుకుని చర్యలు తీసుకోవాలి' అని మీడియా సమావేశంలో విదేశాంగ సెక్రటరీ విక్రమ్ మిస్రి తెలిపారు.

**అజిత్ దోవల్‌కు చైనా విదేశాంగ మంత్రి ఫోన్**

చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఫోన్‌లో మాట్లాడారు. 'పహల్గామ్ దాడిలో తీవ్ర నష్టం జరిగింది. భారత్ యుద్ధానికి ఆసక్తి లేదు కానీ ఉగ్రవాదాన్ని సహించలేం' అని దోవల్ స్పష్టం చేశారు. 'ప్రాంతీయ స్థిరత్వం, శాంతి పునరుద్ధరణకు భారత-పాక్ నిబద్ధత చూపాలి' అని చైనా మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

**భారత్ కొత్త భద్రతా మౌలిక విధానం**

కాల్పుల విరమణ గురించి భారత్ ప్రకటిస్తూ.. ఇకపై ఉగ్రదాడిని 'యుద్ధ చర్య'గా పరిగణించి, తగిన ప్రతిస్పందన ఇస్తామని ప్రకటించింది. ఇది భద్రతా మౌలిక విధానంలో కీలక మార్పు.

## ప్రభుత్వం శుభవార్త.. ప్రభుత్వాస్పత్రుల్లో తక్కువ ధరకే నాణ్యమైన మందులు



నేటి కాలంలో వైద్యం ఎంత ఖర్చుతో కూడుకున్నదో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన సర్వీసులు లభించవు.. సిబ్బంది, మందుల కొరత ఉంటుంది. పైగా నాణ్యమైన మందులు లభించవు. ఈ సమస్యకు పరిష్కారం చూపించేందుకు రెడీ అవుతోంది ఏపీ ప్రభుత్వం. ఇకపై సర్కార్ ఆస్పత్రుల్లోనే తక్కువ ధరకే నాణ్యమైన మందులు ఇచ్చేందుకు రెడీ అవుతోంది. అందుకోసం అన్ని ప్రభుత్వ ఆస్పత్రులలో జన ఔషధి మెడికల్ షాపులు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని వైద్య ఆరోగ్య మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడించారు.వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రులకొచ్చే రోగుల ప్రయోజనార్థం నాణ్యమైన జనరిక్ మందులను అతి తక్కువ ధరలకే అందించడానికి అన్ని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది అని సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఇందుకోసం జనరల్ ఆసుపత్రుల్లో జన ఔషధి కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇవి లాభాపేక్ష లేని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీల ఆధ్వర్యంలో ఇవి నడుస్తాయని తెలిపారు. జీజీహెచ్‌లలో ప్రస్తుతం జనరిక్ మెడికల్ షాపుల నిర్వాహకులు కొన్ని సందర్భాల్లో 50 నుండి 600 శాతం మేరకు లాభాలతో ఈ మందుల్ని విక్రయిస్తున్నారు అని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.ప్రస్తుతం 16 జీజీహెచ్‌లలో 23 ప్రైవేట్ జనరిక్ మెడిసిన్ స్టోర్లు ఉన్నాయని అయితే నంద్యాల జీజీహెచ్‌లో ఇలాంటి స్టోర్ లేదన్నారు సత్యకుమార్ యాదవ్. ప్రభుత్వాసుపత్రుల్లో జనరిక్ మందుల షాపుల్ని నిర్వహించడానికి లాభాపేక్షలేని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చేసిన ప్రతిపాదనకు ఆమోదం తెలిపామన్నారు. అలానే ప్రిస్క్రిప్షన్ లేకుండా మందుల అమ్మకాలను నిరోధించడం తప్పనిసరి అని సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.

ప్రస్తుతం ఉన్న 23 జనరిక్ దుకాణాలను స్వయం సహాయక బృందాలు, ఇతర సంఘాలకు కేటాయించారు. అయితే ప్రైవేట్ వ్యక్తులు వాటిని భారీ లాభాలతో నడుపుతున్నట్లు తెలుస్తోందనిసత్యకుమార్ యాదవ్ ఆరోపించారు.అంతేకాక కందరీ ఆసుపత్రుల్లో కూడా జన ఔషధి కేంద్రాలను ప్రవేశపెట్టాలని ఆయన ఆదేశించారు. 17 ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులలో జన ఔషధి కేంద్రాల్ని ప్రవేశపెట్టాలనే ప్రతిపాదనను మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదించారు.

అలానే రోగులకు కలిగే ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ఏరియా, జిల్లా ఆసుపత్రులలో కూడా వాటిని నిర్వహించే అవకాశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల్లో ప్రవేశపెట్టబోయే ఈ జన ఔషధి కేంద్రాలకు సంబంధించి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తగు అనుమతులు పొందాల్సి ఉంటుంది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా స్థాయి బ్రాంచ్‌లకు కలెక్టర్లు చైర్మన్లుగా ఉంటారు.

## కాల్పుల ఉల్లంఘనకు పాల్పడిన కాసేపటికే పాక్‌కు చైనా మద్దతు.. ఏం జరగబోతోంది?



**జమ్ము కశ్మీర్:నవభూమి:** భారత్, పాకిస్థాన్ మధ్య శనివారం సాయంత్రం (మే 10) కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం కొన్ని గంటల వ్యవధిలోనే నీరుగారిపోయింది. పాకిస్థాన్ తన వక్రబుద్ధిని మరోసారి బయటపెట్టింది. దాయాది కాల్పుల ఉల్లంఘనకు పాల్పడిన విషయం తెలిసిందే. డ్రోన్లు కనిపించడంపై జమ్మూ కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా, గుజరాత్ హోంమంత్రి హర్ష్ సంఘ్వీలు సోషల్ మీడియాలో స్పందించిన కొద్ది నిమిషాల్లోనే చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ పాకిస్తాన్‌కు తమ మద్దతును ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది. దీని వెనుక ఆంతర్యం ఏంటి? అనే చర్చ జరుగుతోంది. పాకిస్థాన్ చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ.. పాక్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ మధ్య జరిగిన టెలిఫోన్ సంభాషణలో 'పాకిస్థాన్ సార్వభౌమత్వం, భౌగోళిక సమగ్రత, స్వాతంత్ర్యాన్ని రక్షించడంలో బీజింగ్ మద్దతుగా ఉంటుంది' అని ప్రకటించారు. ఈ సంభాషణ అనంతరం, పాకిస్థాన్ విదేశాంగ శాఖ అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. ఇక, కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా పాకిస్థాన్, భారత్ మధ్య మే 12న చర్చలు జరగాల్సి ఉన్న విషయం తెలిసిందే.

ఈ ప్రకటన ప్రకారం.. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్, పాక్ మధ్య జరిగిన సైనిక ఘర్షణ, ప్రాంతీయ పరిస్థితులపై ఇషాక్ దార్ చైనా విదేశాంగ మంత్రికి వివరించారు. ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా కథనం ప్రకారం..వాంగ్ యీ మాట్లాడుతూ "పాకిస్థాన్ చూపిన సంయమనం ప్రశంసనీయం.. కఠినమైన పరిస్థితుల్లో కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించడాన్ని చైనా అభినందిస్తుంది' అన్నారు. అమెరికా మధ్యవర్తిత్వం వహించడం కూడా చైనా తీవ్రంగా పరిగణిస్తున్నట్టు సమాచారం.పాక్ విదేశాంగ శాఖ ప్రకటన ప్రకారం "పాక్ అన్నికాలాల్లోనూ వ్యూహాత్మక సహాయ భాగస్వామిగా, బలమైన మిత్రదేశంగా ఉన్న చైనా.. భవిష్యత్తులోనూ పాకిస్థాన్ సార్వభౌమత్వం, భౌగోళిక సమగ్రత, జాతీయ స్వాతంత్ర్యాన్ని రక్షించడంలో పూర్తిగా మద్దతు ఇస్తుందని' వాంగ్ యీ హామీ ఇచ్చారు. అంతేగాక, ఇషాక్ దార్ టర్కీ విదేశాంగ మంత్రి హాకన్ ఫిడాన్‌తో కూడా మాట్లాడి, ప్రస్తుత ప్రాంతీయ పరిస్థితులపై ఆయనను కూడా వివరంగా సమాచారం ఇచ్చినట్లు సమాచారం.

పాక్ కాల్పుల ఉల్లంఘనపై భారత్ కూడా దీటుగా స్పందించింది. ఇరు దేశాల సైనిక ఆపరేషన్ల డైరెక్టర్ల మధ్య కుదిరిన అవగాహనను పాకిస్తాన్ పునరావృతంగా ఉల్లంఘిస్తోందని, తక్కువ సమయంలోనే అవగాహనకు తూట్లు పొడిచిందని మండిపడింది .'ఈ ఉల్లంఘనలపై సాయుధ దళాలు తగిన, గట్టిగా స్పందిస్తు న్నాయి. మేము ఈ ఉల్లంఘనలను అత్యంత సీరియస్‌గా పరిగణిస్తున్నాం. పాకిస్థాన్ బాధ్యతా యుతంగా స్పందించి, పరిస్థితిని తీవ్రతతో ఎదుర్కోవాలని మేము కోరుతున్నాం' అని పేర్కొంది.

## బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడతూనే పదో తరగతిలో స్టేట్ టాపర్



**న్యూఢిల్లీ-నవభూమి:** ఆ అమ్మాయికి చదువంటే పంచ ప్రాణాలు. తన తలరాతను మార్చేది చదువే అని బలంగా నమ్మింది.అందుకే చిన్నప్పటి నుంచి ఎంతో కష్టపడి చదివింది. ఆమె శ్రమకు తగ్గ ఫలితం వచ్చింది. పదో తరగతి ఫలితాల్లో స్టేట్ ర్యాంకర్‌గా నిలిచింది. స్టేట్ టాప్ వచ్చింది. కుమార్తె సాధించిన విజయం చూసి ఆ తల్లిదండ్రులు గుండెలు సంతోషంతో ఉప్పొంగిపోయాయి. కుటుంబ సభ్యులు, స్కూల్ యాజమాన్యం, పలువురు రాజకీయ నాయకులు సైతం విద్యార్థిని ప్రతిభను మెచ్చుకున్నారు. ఆమె మరెన్నో విజయాలు సాధించాలని దీవించారు.

అయితే ఆ విద్యార్థిని సాధించిన విజయం వెనక పెను విషాదం ఉంది. పట్టుమని 15 ఏళ్లు కూడా లేని బాలిక బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతుంది. కానీ ఆమెకు చదువంటే ప్రాణం. అందుకే క్యాన్సర్ బాధను సైతం లెక్క చేయక పట్టుదలగా చదవి.. పదో తరగతిలో ఏకంగా స్టేట్ టాపర్‌గా నిలిచింది. కుమార్తె సాధించిన విజయం చూసి తల్లిదండ్రులు సంతోషించినా.. బిడ్డ ప్రాణాలే మాకు ముఖ్యం.. చికిత్సకు భారీగా ఖర్చవుతుంది.. దాతలు ఆదుకోవాలని కోరుతున్నారు.. ఆ వివరాలు..ఈ సంఘటన ఛత్తీస్‌గఢ్‌లో వెలుగు చూసింది. కొన్ని రోజుల క్రితమే ఛత్తీస్‌గఢ్ పదో తరగతి ఫలితాలు వెల్లడయ్యాయి. వాటిల్లో ఇషికా బాలా అనే విద్యార్థిని స్టేట్ టాపర్‌గా నిలిచింది. అయితే ఆ సంతోషం ఆ సంతోషం వెనక అంతులేని విషాదం దాగి ఉంది. ఇషికా బాలా బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతోంది. ప్రాణాంతక వ్యాధి బారిన పడ్డా సరే.. ఆమె వెనకడుగు వేయలేదు. చదువులో తన ప్రతిభ కనబరిచింది. పట్టుదలతో చదివి పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించి స్టేట్ టాపర్‌గా నిలిచింది.

ఇక తమ కుమార్తె క్యాన్సర్ చికిత్స కోసం ప్రభుత్వం ఆదుకోవాలని ఇషికా కుటుంబసభ్యులు కోరుతున్నారు. కాంకేర్ జిల్లాకు చెందిన ఇషికా బ్లడ్ క్యాన్సర్ చికిత్స తీసుకోవడం వల్ల సంవత్సరం పాటు చదువుకు దూరమైంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో మళ్లీ చదువు మొదలుపెట్టి ఛత్తీస్‌గఢ్ సెకండరీ బోర్డు పరీక్షల్లో 99.17 శాతం మార్కులు సాధించి స్టేట్ టాపర్‌గా నిలిచింది. ఐఏఎస్ కావాలన్నది తన కల అని చెబుతోందిఇషికా.సామాన్య రైతు అయిన ఇషిక తండ్రి శంకర్ ఆమె చికిత్స కోసం ఇప్పటికే రూ.15 లక్షలకు పైగా ఖర్చు చేశారు. ఆమె పరిస్థితి తెలుసుకున్న అధికారులు ప్రధానమంత్రి స్వాస్థ్య సహాయత యోజన కింద ఇషిక ఆరోగ్యం మెరుగుపడటానికి అవసరమైన సహాయం అందేలా చూస్తామని జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ కుమార్ పటేల్ తెలిపారు.

## నేనూ నా తండ్రిలాగా సైనికురాలినవుతా..



**జమ్ము కశ్మీర్:నవభూమి:** పాకిస్తాన్ శనివారం కాల్పుల విరమణకు అంగీకారం తెలుపుతూనే మాటతప్పింది. ఒప్పందం కుదిరిన మూడు గంటలకే దొంగదెబ్బ కొట్టింది. ఆర్ఎస్ పుర సెక్టార్ లో భారత్‌పై డ్రోన్‌లతో దాడులకు పాల్పడింది. ఈ దాడిని భారత సైన్యం సమర్థంగా తిప్పికొట్టింది. ఈ పోరాటంలో ఆర్మీకి చెందిన ఇద్దరు జవాన్‌లు, బీఎస్ఎఫ్ కు చెందిన ఒక సబ్ ఇన్‌స్పెక్టర్ తోపాటు ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన సార్జెంట్ సురేంద్ర మోగా వీరమరణం పొందారు.తన తండ్రి మరణంపై సురేంద్ర మోగా కుమార్తె, చిన్నారి వర్తిక స్పందించారు. దేశాన్ని రక్షించడం కోసం శత్రువులను చంపుతూ తన తండ్రి వీర మరణం పొందడం తనకు ఎంతో గర్వంగా ఉన్నదని చెప్పారు. శనివారం రాత్రి 9 గంటలకు తాము తన తండ్రితో ఆఖరి సారి మాట్లాడామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆకాశంలో పాక్ డ్రోన్‌లు చక్కర్లు కొడుతున్నాయని, అయితే దాడి ఏమీ జరగడం లేదని చెప్పారని వర్తిక వెల్లడించారు. ఇంతలో ఇలా జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.పాకిస్థాన్ పూర్తిగా అంతం కావాలని వర్తిక అన్నారు. ఆ దేశం పేరు కూడా వినపడకూడదని వ్యాఖ్యానించారు. తాను కూడా తన తండ్రిలాగానే సైనికురాలిని అవుతానని, తన తండ్రి మరణానికి పాకిస్థాన్‌పై ప్రతీకారం తీర్చుకుంటానని చెప్పారు. తాను వాళ్లను ఒకరి తర్వాత ఒకరిని ఖతం చేస్తానని అన్నారు. చిన్నారి వర్తిక ఆవేదన, ఆక్రోశంతో మీడియాతో మాట్లాడిన మాటలను కింది వీడియోలో మీరు కూడా వినవచ్చు.

## స్వగ్రామానికి సార్జెంట్ సురేంద్ర మోగా పార్థివ దేహం



**రాజస్థాన్-నవభూమి:** రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన కొన్ని గంటల్లోనే పాకిస్థాన్ మాట తప్పి, బరితెగించి శనివారం రాత్రి ఆర్ఎస్ పుర సెక్టార్ లో చేసిన దాడుల్లో ఆర్మీ ) కి చెందిన ఇద్దరు, ఎయిర్‌ఫోర్స్ కు చెందిన ఒక జవాన్‌తోపాటు బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ కు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రాణాలు కోల్పోయారు.ఎయిర్ ఫోర్స్‌కు చెందిన సార్జెంట్ సురేంద్ర మోగా పార్థివదేహం కొద్దిసేపటి క్రితం రాజస్థాన్‌లోని ఆయన స్వగ్రామానికి చేరింది. ఝున్‌ఝును జిల్లాలోని మాండవ సురేంద్ర మోగా స్వగ్రామం. మోగీ పార్థివదేహం స్వగ్రామానికి చేరిందని తెలియగానే పరిసర గ్రామాలకు చెందిన జనం భారీ సంఖ్యలో ఆయనను చూసేందుకు తరలివచ్చారు. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ఆ దృశ్యాలను కింది వీడియోలో మీరు కూడా చూడవచ్చు.

## కాల్పుల విరమణకు ముందు.. భారత్, పాక్ మధ్య వంద గంటలపాటు దాడులు

**న్యూఢిల్లీ-నవభూమి:** భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ నేపథ్యంలో ఇరుదేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టాయి. అయితే పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత్ చేపట్టిన సైనిక దాడుల నేపథ్యంలో ఇరు దేశాల మధ్య సుమారు వంద గంటల పాటు డ్రోన్, క్షిపణి దాడులు జరిగాయి. మే 7 తెల్లవారుజామున 1 గంట సమయంలో 'ఆపరేషన్ సిందూర్'తో వైమానిక దాడులను భారత్ ప్రారంభించింది. పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లోని 9 ఉగ్రవాద శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేశాయి. త్రివిధ దళాలు చేపట్టిన ఈ దాడుల్లో సుమారు వంద మంది ఉగ్రవాదులు హతమయ్యారు.

కాగా, మే 7న భారత్ జరిపిన దాడులపై పాక్ ప్రతిస్పందించింది. మే 7 అర్ధరాత్రి నుంచి మే 8 గురువారం తెల్లజాము వరకు సరిహద్దుల్లో కాల్పులతోపాటు 15 నగరాలపై డ్రోన్లు, క్షిపణులతో పాక్ దాడులకు పాల్పడింది. అయితే ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థతో పాక్ డ్రోన్లు, క్షిపణులను భారత్ కూల్చివేసింది.మరోవైపు మే 8 రాత్రి నుంచి మే 9 శుక్రవారం తెల్లవారుజాము వరకు జమ్ముకశ్మీర్‌తోపాటు రాజస్థాన్, పంజాబ్‌లోని 36 సరిహద్దు ప్రాంతాల్లో 300 నుంచి 400 టర్కీ డ్రోన్లను పాక్ ప్రయోగించింది. భారత్ సమర్థవంతంగా వీటిని నిర్వీర్యం చేసింది. పాక్ దాడులు మే 10 వరకు కొనసాగాయి. పంజాబ్‌లోని అమృత్‌సర్‌పై శనివారం ఉదయం 5 గంటలకు, రాజస్థాన్‌లోని జైసల్మేర్‌పై మధ్యాహ్నం 1 గంట వరకు డ్రోన్లతో పాక్ దాడులు చేయగా భారత సైన్యం తిప్పికొట్టింది.ఇక మే10న పాక్‌లోని ఎయిర్ బేస్‌లతో సహా 8 కీలక సైనిక స్థావరాలను భారత యుద్ధ విమానాలు ధ్వంసం చేశాయి. దీంతో భారత్ దాడుల ధాటికి పాక్ తోకముడిచింది. కాల్పుల విరమణ కోసం భారత్ ఆర్మీతో సంప్రదింపులు జరిపింది. భారత్ అంగీకారంతో శనివారం సాయంత్రం 5 గంటల నుంచి ఇరు దేశాల మధ్య కాల్పుల విమరణ అమలులోకి వచ్చింది. అయితే మే 7 నుంచి 10 వరకు భారత్, పాకిస్థాన్ మధ్య సుమారు వంద గంటలపాటు డ్రోన్, క్షిపణి దాడులు జరిగాయని ఆర్మీ వర్గాలు వెల్లడించాయి.

"నారికేళం తనూకృత్య ఛిన్నం పయసిః గో క్షిపేత్ సితాగవ్యాజ్య సంయుక్తం తత్సచేన్మృదువహ్నినా"అంటాడు 'భోజనకుతుహలం' రచˇయిత రఘునాథ సూరి. ఈ శ్లోకం ప్రకారం– కొబ్బరి పాలతో పాయసం వాతపైత్యాల్ని తగ్గిస్తుంది. ఈ పాయసాన్ని ఎలా తయారు చేయాలో కూడా ఈ శ్లోకం చెబుతుంది. ఈ శ్లోకంలో తనూకృత్యం అంటే కొబ్బరిని సన్నగా తరగటం. ఒకవేళ సన్నగా తురిమే సాధనం లేకపోతే దానిని ఛిన్నం కూడా చేయవచ్చని శాస్త్రకారుడు చెబుతాడు. ఇలా సన్నగా తరిగిన కొబ్బరిని చిక్కని ఆవుపాలలో కలిపి ఉడికించాలి. అలా ఉడికిన మిశ్రమంలో నెయ్యి వేసి దగ్గరపడేలా ఉడికించాలి. అలా ఉడికించిన తర్వాత దానిలో చిటికెడంత పచ్చకర్పూరం కలిపితే మంచి పరిమళంతో పాటుగా పవిత్ర భావం కూడా వస్తుందని రఘునాథ సూరి చెబుతాడు. ఇలా తయారు చేసిన కొబ్బరి పాయసం వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయి. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.కొబ్బరితో చేసిన పాయసం ఎక్కువ పుష్టిదాయకం. శరీరానికి పోషణ ఇస్తుంది. ఎదిగే పిల్లలకు మేలు చేస్తుంది. తక్కువగా తిన్నా ఎక్కువగా ఆకలి తీరుతుంది.మంచి నిద్ర పట్టడానికి ఇదొక సాధనం. రక్తస్రావాలు అరికడుతుంది. వాత వ్యాధులు ఉన్నవారు దీనిని జాగ్రత్తగా ఆలోచించి సేవించాలి. దగ్గు, జలుబు, ఆయాసం మొదలైన వ్యాధులతో బాధపడేవారికి ఇది చెడు ఎక్కువ చేస్తుంది.ఇది చర్మ సమస్యలకు మంచి మందులా పనిచేస్తుంది. చర్మానికి మంచి మెరుపునిస్తుంది.అలసటను తగ్గిస్తుంది. వికారాన్ని, ఎక్కిళ్లను, ఇతర గ్యాసు సమస్యలను తొలగిస్తుంది.సాధారణంగా ఎక్కువ మంది ముదురు కొబ్బరిని ఉపయోగిస్తారు. ముదురు కొబ్బరి కన్నా లేత కొబ్బరి ఎక్కువ ప్రయోజనకారి.


నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
9
హైదరాబాద్
సోమవారం
12 మే 2025


## రాజసాన్ని ఒలకబోస్తున్న క్రిస్టల్..

# మార్బుల్ టీ పాట్ సెట్లు



నూరిన పచ్చడి తీసి పెట్టాలన్నా, పులుసు కాచిపెట్టాలన్నా ఒకప్పుడు రాతిచిప్ప ఉండేది. గల్లుప్పు ఇల్లూ అదే. ఈ తరం మరిచిపోయిన ఆ రాతి వస్తువు తరహాలోనే క్రిస్టల్, మార్బుల్ టీ పాట్ సెట్లు వస్తున్నాయిప్పుడు. రకరకాల రాళ్లతో చేసిన ఇవి రంగుల్లో, ఆకర్షణీయంగా కనిపించడమే కాదు ఘనంగా రాజసాన్నీ ఒలకబోస్తున్నాయి. వీటిలో టీ తాగడం మనసుకు ఉత్సాహాన్నే కాదు, సాంత్వననీ ఇస్తుందని నమ్మేవాళ్లూ ఉన్నారు. ఆ సంగతులేంటో మనమూ చూద్దాం.

కొత్తతరం ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని కోరుకుంటూనే ఉంటుంది. అయితే నేల విడిచి సాము చేయకుండా, పాత కొత్తల మేళవింపుగా ముందుకు వెళ్లడం అన్నది ఇంటీరియర్ నుంచి ఇంట్లో వస్తువుల దాకా అన్నింటా ట్రెండుగా మారింది. ఆ కోవలోనే క్రిస్టల్, మార్బుల్ టీ పాట్ సెట్‌లని చెప్పుకోవచ్చు. సహజ రాళ్లతో తయారైన ఇవి మామూలు పింగాణీ కప్పులతో పోలిస్తే చూసేందుకు భిన్నంగా, అందంగా కనిపిస్తాయి.

**రంగుకో రాయి**

నేలలో దొరికే విభిన్న రంగుల రాళ్లూ, ఉపరత్నాలతో ఈ టీ పాట్‌లు, కప్పు సాసర్ సెట్‌లను తయారు చేస్తున్నారు. తెలుపు, లేత గులాబీ మొదలు నారింజ, నీలంలాంటి నిండైన రంగుల దాకా ఉంటున్నాయిందులో. రాయి అంతా గీతలు ఉన్నట్టు కనిపించి, వివిధ వర్ణాల్లో దొరికే ఒక రకం సహజ రాయి ఆనిక్స్ కూడా ఈ కోవలో ఉంది. అంతేకాదు, క్వార్ట్ క్రిస్టళ్లతోనూ, గ్రీన్ మార్బుల్‌తోనూ కూడా ఈ టీ సెట్లను తయారు చేస్తున్నారు. ఉపరత్నాల జాతికి చెందిన అగేట్, అమెథిస్ట్, లాపిస్‌లాజులి, జేడ్‌లాంటి ఖరీదైన రాళ్లనూ వీటిని రూపొందించడానికి వినియోగిస్తున్నారు.

ఒకప్పుడు రాజులు తమ పాత్రల కోసం వాడే, సంపదకు చిహ్నమైన అంబర్‌కూడా వీటిలో ఉంది. ఇక, పాత రాతిచిప్పలో వండినవి ఆరోగ్యాన్నిస్తాయని నమ్మితే, రకరకాల రాళ్లతో చేసిన ఈటీ కప్పులకు శారీరక మానసిక బలాన్ని చేకూర్చే శక్తులున్నాయని కొందరు విశ్వసిస్తున్నారు. నాచురల్ హీలింగ్ జెమ్‌స్టోన్ క్రిస్టల్ కప్‌లుగా పిలిచే ఇవి, సానుకూల ఆలోచనలను కలిగించి మానసిక సాంత్వన చేకూర్చడంతో పాటు ఆరోగ్యాన్నీ, అదృష్టాన్నీ అందిస్తాయని అంటారు. ఫెంగ్ షుయ్‌ప్రకారం గ్రీన్ మార్బుల్ సంపదకు, ప్రశాంతతకు ప్రతిరూపమట.

ఈ టీ పాట్ సెట్ల అలంకరణకు మెరిసే ఖరీదైన రాళ్లతో పాటు ఇత్తడి, వెండి, బంగారంలాంటి లోహాలనూ వాడుతున్నారు. వీటిని ఏ మెటీరియల్‌తో చేశారు%ా% వాటి అలంకరణకు ఏం వాడారు అన్నదాన్ని బట్టి వేల నుంచి లక్షల రూపాయల దాకా ఖరీదు చేస్తున్నాయి. మనం తాగేందుకే కాదు, బహుమతిగా ఇచ్చేందుకూ సూపర్‌గా సూటయ్యే వీటిని చూస్తుంటే మీకూ ఓ సిప్ వేయాలనిపిస్తోంది కదూ!



## ఏసీ -కూలర్ వేసవిలో ఏది మంచిది



ఏసీ నుంచి వచ్చే గాలి శరీరానికి ఆహ్లాదకరమైన అనుభూతిని ఇస్తే, కూలర్ నుంచి వచ్చే గాలి చల్లటి నీటి చిమ్మడంతో మనసులో ప్రశాంతత నింపుతుంది. ఈ రెండూ మండే వేడి నుంచి రక్షిస్తాయి. అయితే, ఈ రెండింటిలో ఏది ఆరోగ్యానికి మంచిదో అని మీరు ఎప్పుడైనా ఆలోచించారా?

ఎండాకాలం పీక్ స్టేజ్‌కి చేరుకుంది. రోజు రోజుకి ఎండలు మండిపోతున్నాయి. పెరుగుతున్న వేడి నుంచి తప్పించుకోవడానికి చాలా మంది అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే, చాలా మంది ఇళ్లలో ఎయిర్ కూలర్స్, ఎయిర్ కండీషనర్స్ వాడుతున్నారు. ఏసీ నుంచి వచ్చే గాలి శరీరానికి ఆహ్లాదకరమైన అనుభూతిని ఇస్తే, కూలర్ నుంచి వచ్చే గాలి చల్లటి నీటి చిమ్మడంతో మనసులో ప్రశాంతత నింపుతుంది. ఈ రెండూ మండే వేడి నుంచి రక్షిస్తాయి. అయితే, ఈ రెండింటిలో ఏది ఆరోగ్యానికి మంచిదో అని మీరు ఎప్పుడైనా ఆలోచించారా? ఈ ప్రశ్నకు సమాధానం ఇక్కడ తెలుసుకుందాం.

గాలి విషయానికి వస్తే, మండే వేడి నుంచి ఉపశమనం పొందడానికి ఇది అత్యంత వేగవంతమైన , సులభమైన మార్గం. ఏసీ గది నుంచి వేడిని కొన్ని నిమిషాల్లోనే తొలగించగలదు. అయినప్పటికీ, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుంటే, అనేక విధాలుగా AC కంటే కూలర్ మంచి ఎంపిక అంటున్నారు నిపుణులు. ఏసీ నుంచి వచ్చే చల్లగాలి క్రమంగా ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుందని నిపుణులు అంటున్నారు. అవసరానికి మించి ఎక్కువసేపు ఏసీలో ఉండటం వల్ల నీరసం, అలసట మాత్రమే కాకుండా, శరీరంలో డీహైడ్రేషన్, చర్మ సమస్యలు కూడా వస్తాయి. ఏసీని వాడేటప్పుడు టెంపరేచర్ కూడా చాలా ముఖ్యం. ఏసీ కంటే కూలర్ ఎందుకు మంచిదో ఓ లుక్కేద్దాం.

**సహజ తేమ**

కూలర్ గాలిలో తేమను నిలుపుకుంటుంది. దీంతో చర్మం, శ్వాసకోశ పొడిబారడం తగ్గుతుంది. అయితే AC గాలిని పొడిగా చేయడం ద్వారా చర్మం, ముక్కు చికాకు కలిగిస్తుంది. ఏసీ గాలిలో ఎక్కువ సమయం గడపడం వల్ల చర్మం పొడిబారడం, కంటి చికాకు, డీహైడ్రేషన్, తలనొప్పి, అనేక శ్వాసకోశ ఆరోగ్య సమస్యలు వస్తాయి.

**శ్వాసకోశ ఆరోగ్యం**

-ఎయిర్ కూలర్‌లో ఉండే తేమ ఆస్తమా, అలెర్జీ రోగులకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ గాలి గొంతు, ఊపిరితిత్తులు ఎండిపోకుండా కాపాడుతుంది. అయితే ఏసీలోని చల్లని పొడి గాలి శ్వాసకోశ సమస్యలను తీవ్రతరం చేస్తుంది.

**కీళ్ల నొప్పి**

AC తో పోలిస్తే కూలర్ శరీరానికి తేలికపాటి చల్లదనాన్ని అందిస్తుంది. ఇది ఉష్ణోగ్రతలో ఆకస్మిక మార్పుల వల్ల వచ్చే దుష్ప్రభావాల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. అయితే AC తక్కువ ఉష్ణోగ్రత వల్ల కీళ్ల నొప్పులు పెరుగుతాయి. అంతేకాకుండా జలుబు సమస్య కూడా వస్తుంది.

**ఇలా చూసినా కూలరే బెస్ట్**

– కూలర్ తక్కువ విద్యుత్తును వినియోగిస్తుంది. దీంతో పర్యావరణంపై తక్కువ ప్రభావం చూపుతుంది. ఇది మానసిక ప్రశాంతతను ఇస్తుంది. ఇది పరోక్షంగా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అయితే, కూలర్‌ని ఎప్పటికప్పుడు క్లీన్ చేసుకోవడం చాలా ముఖ్యం.

– బడ్జెట్ ప్రకారం చూసినా ఏసీ కంటే కూలర్ తక్కువ ధర. దీంతో అదనపు భారం ఉండదు. అంతేకాకుండా కూలర్ కోసం ప్రత్యేక స్థలం అవసరం లేదు. ఏసీని ఇన్‌స్టాల్ చేయాలంటే ఒక పద్ధతి ఉంటుంది. దీంతో, ఖర్చు ఎక్కువైపోతుంది.

## వితమిన్ ఇ ఎందుకంటే..



విటమిన్ ఇ పోషకం స్వీట్‌కార్న్, నట్స్, ఆకుకూరలూ, కూరగాయలూ, గోధుమలు.. ఇలా రకరకాల వాటిల్లో లభిస్తుంది. ఇవన్నీ నిత్యం తీసుకోవడం వల్ల ఆ పోషకం సమృద్ధిగా అందడమే కాదు.. ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా మేలు జరుగుతుంది. ఇంతకీ ఆ ప్రయోజనాలేంటంటే....

– విటమిన్ ఇ శరీరంలోని కణాలను కాపాడటమే కాదు కొత్త కణాల వృద్ధికీ తోడ్పడుతుంది. అలానే గుండె, నరాల వ్యవస్థ, కండరాల పనితీరును మెరుగుపరుస్తుంది. ఎర్రరక్త కణాలను ఆరోగ్యంగా ఉంచుతుంది.

– ఇది చర్మానికి చాలా మేలు చేస్తుంది. చర్మ సంబంధ సమస్యలు తలెత్తకుండా ఉంటాయి. అందుకే ఈ విటమిన్‌ని రకరకాల సౌందర్యోత్పత్తుల తయారీలో వాడుతుంటారు. అయితే అలా ఉపయోగించడం కంటే ఆహార పదార్థాల రూపంలో తీసుకుంటేనే మంచిది.

– రోగనిరోధకశక్తిని పెంచడంలో విటమిన్ ఇ కీలక పాత్ర పోషిస్తుంది. శరీరంలో వాతావరణ మార్పులతో వచ్చే ఇన్‌ఫెక్షన్లను దూరంగా ఉంచుతుంది.

– పై పదార్థాలతోపాటు పాలకూర, పండ్లు, బఠాణీల్లోనూ విటమిన్ ఇ ఉంటుంది. వాటిని తరచూ తీసుకోవడం వల్ల మధుమేహం అదుపులో ఉంటుంది. ఎందుకంటే వీటిల్లో లభించే విటమిన్ ఇ రక్తంలో గ్లూకోజ్ శాతాన్ని సమతుల్యం చేస్తుంది.

– దీన్ని అధికంగా తీసుకోవడం కూడా సరికాదు. ఈ పోషకం రోజుకు 15 మిల్లీగ్రాములు అందితే చాలు. ఇందులో రక్తాన్ని మందంగా చేసే గుణాలుంటాయి. అందుకే శస్త్రచికిత్సలు చేయించుకున్నవారూ, అనారోగ్య సమస్యలున్నవారు వైద్యుల సలహాతోనే ఇవి లభించే ఆహారం తీసుకోవాల్సి ఉంటుంది.

## మూతల రంగుల్లో మర్మం ఇదే..



**మనం సాధారణంగా బయటికి వెళ్లినప్పుడు లేదా ప్రయాణాల్లో దాహమనిపిస్తే వెంటనే వాటర్ బాటిల్ కొనుక్కుని నీళ్లు తాగేస్తూ ఉంటాం. ఈ బాటిళ్లకు పలు రంగుల మూతలు ఉండడాన్ని చాలామంది గమనించే ఉంటారు. ఈ రంగు మూతలు ఆ బాటిళ్లలోని నీటి గురించి తెలియజేస్తాయంటున్నారు నిపుణులు. ఆ వివరాలు...**

నీలం: మనకు తరచుగా లభ్యమయ్యే వాటర్ బాటిళ్లకు నీలం రంగు మూతలు ఉంటాయి. అంటే ఆ బాటిళ్లలోని నీటిని నదులు, చెరువులు లాంటి సహజ వనరుల నుంచి సేకరించి శుద్ధి చేశారని అర్థం. ఈ నీటిలో లవణాలు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. అందుకే ఈ నీటిని 'మినరల్ వాటర్' అంటారు.

ఆకుపచ్చ: ఇవి కాస్త అరుదుగా కనిపిస్తూ ఉంటాయి. పెద్ద సూపర్ మార్కెట్లలో, షాపింగ్ మాల్స్‌లో, ఫైవ్ స్టార్ హోటళ్లలో ఇవి లభ్యమవుతాయి. ఆకుపచ్చ మూత ఉంటే ఆ బాటిల్‌లో ఉన్నది 'ఫ్లేవర్డ్ వాటర్' అని అర్థం. కొన్ని రకాల నేచురల్ ఫ్లేవర్స్‌ను స్వల్ప మోతాదులో కలపడం వల్ల ఈ నీరు ప్రత్యేకమైన రుచితో ఉంటుంది.

నలుపు: నలుపు రంగు మూత ఉన్న వాటర్ బాటిల్స్ కూడా అరుదుగానే కనిపిస్తాయి. వీటి ధర ఎక్కువగా ఉంటుంది. వీటిని సెలబ్రిటీలు, వ్యాపారవేత్తలు కొంటూ ఉంటారు. నల్లని మూత ఉంటే ఆ బాటిల్‌లో ఉన్నవి... 'ఆల్కలైన్ కలిపిన నీళ్లు' అని అర్థం. ఈ నీళు తాగితే కడుపులో ఆమ్లత్వం, ఇతర జీర్ణాశయ సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. వీటిలో క్షార పదార్థాలు, మినరల్స్ కూడా కలుపుతారు.

తెలుపు: తెల్లని మూత ఉన్న వాటర్ బాటిల్స్ సాధారణంగా అన్ని చోట్లా దొరుకుతూనే ఉంటాయి. వీధి చివరన ఉండే చిన్న కొట్లు, కిరాణా షాపులు, కూల్‌డ్రింక్ షాపులు, బస్టాండ్లలో ఇవి విరివిగా లభ్యమవుతూ ఉంటాయి. తెలుపు మూత ఉంటే ఆ బాటిల్‌లో ఉన్నవి 'బాగా శుద్ధి చేసిన నీళ్లు' అని అర్థం. వీటిలో ఎటువంటి మినరల్స్ ఉండవు. కేవలం దాహం తీర్చుకోవడానికి పనికొస్తాయి.పసుపు, ఎరుపు, గులాబీ రంగులు: పసుపు రంగు మూత ఉంటే ఆ నీళ్లు విటమిన్లు, ఎలక్ట్రోలైట్లు కలిపినవనీ ఎరుపు రంగు మూత ఉంటే అవి కార్బొనేటెడ్ నీళ్లు అనీ తెలుసుకోవచ్చు. గులాబీ రంగు మూత ఉంటే అది నీటిని గురించి తెలియజేసేది కాదు. కొన్ని స్వచ్ఛంద సంస్థలు రొమ్ము క్యాన్సర్ గురించి అవగాహన కల్పించేందుకు ఉద్దేశించినది.

# వారానికోరోజు విశ్రాంతి!



నడకా, పరుగూ, పరుగులాంటి నడక(జాగింగ్) .. ప్రతిరోజూ వీటిలో ఏదో ఒక్కదాన్నే చేస్తుంటారు చాలామంది. అది సరికాదు. వారంలో ఆరురోజులు(ఒక రోజు విశ్రాంతివ్వకతప్పదు!) విభిన్నంగా వ్యాయామాలు ఉండాల్సిందే. వారం గడిచాకా వాటి స్థాయి పెంచాల్సిందే. ఇవన్నీ సక్రమంగా సాగాలంటే ఈ విషయాలని మీరు తప్పకుండా గుర్తుంచుకోవాలి..

జిమ్‌లో మీకంటూ ప్రత్యేకంగా శిక్షకుడుంటే ఫర్వాలేదుకానీ.. మీకు మీరే చేయాలనుకుంటే తప్పకుండా మీకంటూ ఓ వ్యాయామ ప్రణాళిక ఉండాలి. సోమవారం కార్డియో నుంచి మొదలుపెట్టి ఎరోబిక్స్, వెయిట్ ఎక్సర్‌సైజ్, మళ్లీ వాటిలోనూ భుజాలూ, చేతులూ, కాళ్లకంటూ వేర్వేరుగా వ్యాయామాలు ఉండేలా చూసుకోవాలి. మీరు ఏవి చేస్తున్నా ఒకరోజు తప్పకుండా విశ్రాంతి ఉండాలి. ఆ విశ్రాంతికి ముందురోజు మీకిష్టమైన, మీలో ఉత్సాహం పెంచే వ్యాయామాలే చేయండి.

– వ్యాయామం ఏదైనా సరే.. దేని తర్వాత ఏది చేస్తున్నారు? ఎన్ని రౌండ్‌లు చేయగలుగుతున్నారు? ఇలా ప్రతిదీ రాసుకోవడంలో తప్పులేదు. ఆ తర్వాతి నుంచి కచ్చితంగా వాటిని పాటించండి. ముందువారం కంటే 'రిపీట్స్' సంఖ్యని పెంచేందుకు ప్రయత్నించండి. అప్పుడే మీకు వ్యాయామ ఫలాలు పూర్తిగా అందుతాయి.

– వ్యాయామం చేసేటప్పుడు.. ఒకట్రెండు రోజులు మానడం మామూలేకానీ వరసగా మూడురోజులు మించకుండా జాగ్రత్తపడండి. ఒకవేళ మించిపోతే.. మళ్లీ వ్యాయామాలు మొదలుపెట్టేటప్పుడు ఎక్కువ బరువులెత్తొద్దు. ఒకట్రెండు రోజులు ఎరోబిక్స్ చేసి ఆ తర్వాతి నుంచి మీ ప్రణాళిక ప్రకారమే వెళ్లండి.

## ఐపీఓకు రవి ఇన్‌ఫ్రాబిల్డ్ ప్రాజెక్ట్స్ దరఖాస్తు




**న్యూఢిల్లీ-నవభూమి:** పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ. 1,100 కోట్లు సమీకరించడానికి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి సివిల్ కన్‌స్ట్రక్షన్ సేవల సంస్థ రవి ఇన్‌ఫ్రాబిల్డ్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ డ్రాఫ్ట్ ప్రాస్పెక్టస్‌ను సమర్పించింది. ఈ ఐపీఓ ద్వారా ఒక్కో షేరు రూ.10 ముఖ విలువతో కొత్త షేర్లను జారీ చేయడం ద్వారా దాదాపు రూ. 1,100 కోట్లు సేకరించాలని కంపెనీ భావిస్తోంది. ఈ ఇష్యూలో ప్రస్తుతం ఉన్న షేర్ల విక్రయం (ఓఎఫ్ఎస్) ఉండదు. సేకరించిన నిధులను కొత్త యంత్రాలు కొనడానికి, అనుబంధ సంస్థల రుణాల చెల్లింపునకు వాటిలో పెట్టుబడి పెట్టడానికి, ఇతర కార్పొరేట్ అవసరాలకు వినియోగించనుంది. 2024 డిసెంబర్ 31 నాటికి కంపెనీ ఆర్డర్ బుక్ విలువ రూ. 3,092 కోట్లు. ఈ సంస్థ ప్రభుత్వ రంగ క్లయింట్ల కోసం రోడ్లు, హైవేలు, వంతెనలు, ఫ్లైఓవర్లు, టన్నెల్స్ వంటి వాటి నిర్మాణ సేవలు అందిస్తోంది. ఇది రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఇరవై ఏళ్లకు పైగా కార్యకలాపాలు నిర్వహిస్తోంది. డీఅండ్‌బీ నివేదిక ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఆర్డర్ బుక్, లాభాల పరంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈపీసీ సంస్థల్లో ఇది ఒకటి. మోతీలాల్ ఓస్వాల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ లిమిటెడ్, యాక్సిస్ క్యాపిటల్ లిమిటెడ్ ఈ ఇష్యూకి ప్రధాన నిర్వాహకులుగా వ్యవహరిస్తున్నాయి.




## హైదరాబాద్‌లో కాసాగ్రాండ్ బెలైర్




**హైదరాబాద్ - నవభూమి:** రియల్ ఎస్టేట్ సంస్థ కాసాగ్రాండ్.. హైదరాబాద్ సమీపంలోని గౌడవెల్లిలో లగ్జరీ విల్లా ప్రాజెక్ట్‌ను ప్రారంభించింది. కాసాగ్రాండ్ బెలైర్ పేరుతో హైదరాబాద్ ఉత్తర భాగంలో ఈ లగ్జరీ లివింగ్ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేస్తోంది. హైదరాబాద్‌లో కాసాగ్రాండ్‌కు ఇది ఐదో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్. బెలైర్ ప్రాజెక్ట్ కోసం టాలీవుడ్ నటి సమంతా రూత్ ప్రభును ప్రచారకర్తగా నియమించుకుంది. మొత్తం 9.35 ఎకరాల విస్తీర్ణంలో 79 అల్ట్రా లగ్జరీ 5 బీహెచ్‌కే బంగ్లాలను నిర్మిస్తోంది. ప్రతి బంగ్లాలో ప్రైవేట్ హోమ్ థియేటర్, ప్రైవేట్ లిఫ్ట్ సహా 85కి పైగా ప్రపంచ స్థాయి జీవనశైలి సదుపాయాలను పొందుపరుస్తున్నట్లు కాసాగ్రాండ్ వెల్లడించింది.ప్రతి బంగళా చుట్టూ 1,000 చదరపు అడుగుల్లో ప్రైవేట్ గార్డెన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది. 30 నెలల్లో ఈ బంగళాలను కస్టమర్లకు అందించనున్నట్లు కాసాగ్రాండ్ తెలిపింది. ఓఆర్ఆర్ ఎగ్జిట్ నంబర్ 5 నుంచి కేవలం ఐదు నిమిషాల దూరంలో ఈ బెలైర్ ప్రాజెక్ట్ ఉంది. గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఐటీ హబ్ సహా కామారెడ్డి, మేడ్చల్, నిజామాబాద్ జిల్లాలకు మంచి కనెక్టివిటీని ఈ ప్రాజెక్ట్ కలిగి ఉందని కాసాగ్రాండ్ వెల్లడించింది.

## డాక్టర్ రెడ్డీస్ లాభం రూ.1,587 కోట్లు



**హైదరాబాద్ - నవభూమి:** డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ ప్రోత్సాహకర ఫలితాలను ప్రకటించింది. 2024-25 ఆర్థిక సంవత్సరం మార్చితో ముగిసిన చివరి త్రైమాసికం (క్యూ4)లో కంపెనీ కన్సాలిడేటెడ్ నికర లాభం 21 శాతం వృద్ధి చెంది రూ.1,587 కోట్లుగా నమోదైంది. 2023-24 ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో లాభం రూ.1,307 కోట్లుగా ఉంది. సమీక్షా త్రైమాసికంలో కంపెనీ మొత్తం ఆదాయం కూడా 20 శాతం వృద్ధితో రూ.7,083 కోట్ల నుంచి రూ.8,506 కోట్లకు చేరుకుంది. మార్చితో ముగిసిన పూర్తి ఆర్థిక సంవత్సరానికి గాను కంపెనీ రూ.32,553.50 కోట్ల ఆదాయంపై రూ.5,655 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది.

మార్చి త్రైమాసికంలో కంపెనీ వ్యాపారాలు రెండంకెల వృద్ధిని నమోదు చేయటంతో అమ్మకాలు, లాభాలు గరిష్ఠ స్థాయిలో ఉన్నాయని డాక్టర్ రెడ్డీస్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్ఓ) ఎంవీ నరసింహం చెప్పారు. కొత్త ఉత్పత్తుల విడుదల, అమెరికా మార్కెట్లో కీలక ఉత్పత్తుల నుంచి రెవెన్యూలు పెరగటం సహా కొనుగోలు చేసిన నికోటిన్ రీప్లేస్‌మెంట్ థెరపీ (ఎన్ఆర్‌టీ) వ్యాపారాన్ని ఇంటిగ్రేట్ చేయటం కూడా ఎంతగానో కలిసి వచ్చిందని ఆయన తెలిపారు. కాగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.1 ముఖ విలువ కలిగిన ప్రతి షేరుకు రూ.8 తుది డివిడెండ్‌ను కంపెనీ డైరెక్టర్ల బోర్డు సిఫారసు చేసింది.

అవసరమైతే కంపెనీలను కొంటాం: ఫార్మా దిగుమతులపై అమెరికా సుంకాల నేపథ్యంలో అక్కడి మార్కెట్లో తయారీని చేపట్టేందుకు కంపెనీలను కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు డాక్టర్ రెడ్డీస్ సీఈఓ ఎరెజ్ ఇజ్రాయెలీ తెలిపారు. కంపెనీకి అమెరికా ఎంతో కీలకమైన మార్కెట్ అని, అక్కడి కస్టమర్లతో ఈ విషయంపై కలిసి పని చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. టారిఫ్‌ల భారం తగ్గించుకునేందుకు భారత్ నుంచి అమెరికాకు ప్లాంట్లను తరలించే యోచనేదీ లేదని ఎరెజ్ స్పష్టం చేశారు.

**అమెరికా ఆదాయంలో 9 శాతం వృద్ధి**

మార్చి త్రైమాసికంలో అమెరికా రెవెన్యూ 9 శాతం వృద్ధి చెంది రూ.3,560 కోట్లుగా ఉన్నట్లు డాక్టర్ రెడ్డీస్ వెల్లడించింది. పూర్తి ఆర్థిక సంవత్సరానికి అమెరికా ఆదాయం 12 శాతం వృద్ధితో రూ.14,520 కోట్లకు చేరుకున్నట్లు కంపెనీ పేర్కొంది. అమెరికా మార్కెట్లోకి కొత్త ఔషధాలను విడుదల చేయటంతో ఆదాయాలు గణనీయంగా పెరిగాయని తెలిపింది. క్యూ4లో 7 ఔషధాలను విడుదల చేయగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 18 ఔషధాలను విడుదల చేసినట్లు నరసింహం తెలిపారు. కాగా క్యూ4లో యూరప్ మార్కెట్ ఆదాయం 145 శాతం పెరగగా, భారత్, వర్ధమాన దేశాల ఆదాయం 16 శాతం చొప్పున పెరిగాయని పేర్కొంది.

## 2030 నాటికి ఈ దేశాల్లో 5 కోట్లకుపైగా ఉద్యోగాల కొరత..

**హైదరాబాద్ - నవభూమి:**2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా కీలక దేశాలైన జర్మనీ, జపాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, కెనడా, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్ లాంటి దేశాల్లో దాదాపు 50 మిలియన్ల మందికి పైగా కార్మికుల కొరత ఉంటుందని ఓ నివేదిక తెలిపింది. ఇది ప్రపంచ శ్రామిక రంగానికి ఎదురయ్యే పెద్ద సవాలని వెల్లడించింది. ఈ క్రమంలో మానవ వనరుల కొరత పలు పరిశ్రమల వృద్ధికి అడ్డుపడుతుందని చెప్పింది. గ్లోబల్ యాక్సెస్ టు టాలెంట్ ఫ్రమ్ ఇండియా ఫౌండేషన్ ప్రారంభోత్సవ సమయంలో విడుదలైన నివేదిక ఈ మేరకు తెలిపింది.వచ్చే రెండు దశాబ్దాలలో..రాబోయే రెండు దశాబ్దాలలో ఈ సమస్య మరింత తీవ్రమవుతుందని రిపోర్ట్ హెచ్చరించింది. ఈ సవాల్‌ను అవగాహన చేసుకుని, యువత ఎక్కువగా ఉన్న భారత్ వంటి దేశాలు గ్లోబల్ టాలెంట్ సరఫరా కేంద్రాలుగా మారేందుకు ఛాన్స్ ఉందని గుర్తు చేసింది. ఇదే సమయంలో భారత్‌కు కొత్త అవకాశాలను అందిస్తుందని చెప్పింది. ఈ నేపథ్యంలో విపరీతమైన డిమాండ్-సప్లై లోపాన్ని దృష్టిలో ఉంచుకుని భారత్‌లో అనే కొత్త ఫౌండేషన్‌ను ప్రారంభించారు. దీని లక్ష్యం భారత యువతను సరైన శిక్షణతో, చట్టబద్ధమైన మార్గంలో విదేశీ ఉద్యోగ మార్కెట్లకు పంపించడం ద్వారా అంతర్జాతీయ కార్మిక అవసరాలను తీర్చడమే.బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ సీనియర్ పార్టనర్ రాజీవ్ గుప్తా వెల్లడించిన ఈ నివేదిక ప్రకారం ఈ కార్మిక కొరత 11%-%12% వేగంతో ప్రతి ఏటా పెరుగుతోంది. తద్వారా వచ్చే 25 సంవత్సరాల్లో ఇది 250 మిలియన్లకి పెరిగే ప్రమాదం ఉంది. మొత్తం 20 దేశాల్లో 90% వరకూ ఈ గ్యాప్ ఏర్పడుతుంది. ఈ క్రమంలో ప్రధాన దేశాల్లో అంచనా వేసిన ఉద్యోగ కొరత అమెరికాలో 11%-%12 మిలియన్లు ఉండగా, యూకేలో 5-6 మిలియన్లుగా ఉంది. దక్షిణ కొరియా, పోలాండ్, హంగరీ, చెక్ రిపబ్లిక్ వంటి దేశాల్లో 4%-%5 మిలియన్లుగా అంచనా వేశారు.మరోవైపు జర్మనీ, రష్యా వంటి ప్రాంతాల్లో 3%-%4 మిలియన్లు ఉండగా, జపాన్?లో 2%-%3 మిలియన్లు, కెనడా, గల్ఫ్ దేశాలు, తైవాన్, ఆస్ట్రేలియా, ఇటలీలో 1 నుంచి 2 మిలియన్ల వరకు ఉండవచ్చని నివేదిక తెలిపింది. ఇదే సమయంలో సింగపూర్, రొమేనియా, బల్గేరియా ప్రాంతాల్లో సున్నా నుంచి ఒక మిలియన్ వరకు ఉండవచ్చని రిపోర్ట్ వెల్లడించింది.

## మైనర్లు కూడా పాన్ కార్డ్ తీసుకోవాలి తెలుసా? అప్లికేషన్ ప్రాసెస్ ఇదే!



**న్యూఢిల్లీ-నవభూమి:**18 సంవత్సరాల లోపు వయసు పిల్లలు కూడా పాన్ కార్డు తీసుకోవచ్చు. చాలా మందికి ఈ విషయం తెలియదు. పెద్ద వాళ్లకు మాత్రమే ఇస్తారని భావిస్తారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవడం మంచిది. పిల్లల పేరు మీద పెట్టుబడులు పెట్టాలంటే, బ్యాంక్ అకౌంట్ తీసుకోవాలన్నా వారికి సైతం పాన్ కార్డు ఉండాలి. మరి ఎలా దరఖాస్తు చేయాలి? స్టెప్ బై స్టెప్ ప్రాసెస్ తెలుసుకుందాం.

ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం ఈనెల 8వ తేదీన పాన్ కార్డ్ ప్రాముఖ్యతపై ఓ ప్రత్యేక ఈ-క్యాంపెయిన్ చేపట్టింది. ఈ క్యాంపెయిన్‌లో భాగంగా పాన్ కార్డు గురించిన ఒక ముఖ్యమైన విషయం బహిర్గతమైంది. మైనర్లు (18 సంవత్సరాల వయసు లోపు వారు) కూడా పాన్ కార్డ్ తీసుకోవచ్చు. ఈ విషయం ఇప్పటికీ చాలా మందికి తెలియదనే చెప్పాలి. 18 ఏళ్లు దాటి ఆర్థిక లావాదేవీలు చేసే వారికే పాన్ కార్డు కావాలని భావిస్తారు. కానీ, చిన్న పిల్లలకు సైతం పాన్ కార్డు అవసరమవుతుంది. తల్లిదండ్రులు లేదా సంరక్షులు వారి ప్రతినిధులుగా పాన్ కార్డు కోసం దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. దేశంలో నివసించే వారితో పాటు నాన్ రెసిడెంట్ ఇండియన్స్‌పాన్ కార్డ్ తీసుకోవచ్చు. ఆన్‌లైన్ లో అప్లై చేయవచ్చు.

మైనర్లు పాన్ కార్డ్ ఎలా పొందాలి ?

ట్యాక్స్ నిపుణులు తెలిపిన వివరాలు ప్రకారం.. మైనర్లు స్వయంగా పాన్ కార్డ్ కోసం దరఖాస్తు చేయడం కుదరదు. తల్లిదండ్రులు, సంరక్షకులు లేదా రిప్రెజెంటేటివ్ అసెస్సీలు దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రెండు విధాలుగా ఈ ప్రక్రియ ఉంటుంది. పిల్లలు భారత్‌లో నివసిస్తున్నా, అయినా పాన్ కార్డ్ కోసం దరఖాస్తు చేయవచ్చు.

ఆన్‌లైన్ విధానంలో PAN అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి సంబంధిత ఫామ్ నింపాలి. అవసరమైన డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయాలి. ఆ ఫామ్స్ ఆఫ్‌లైన్ విధానంలో PAN కేంద్రానికి పంపించాలి. మైనర్‌కు జారీ చేసిన పాన్ కార్డ్‌లో వారి ఫోటో, సంతకం ఉండదు. 18 ఏళ్ల వయసు నిండిన తర్వాత, ఫోటో, సంతకంతో కొత్త కార్డ్ కోసం అప్లై చేయాల్సి ఉంటుంది. పాన్ నంబర్ పాతదే కొనసాగుతుంది.

ఫారమ్ 49A తో దరఖాస్తు ఇలా..

NSDL% అధికారిక వెబ్‌సైట్ https://www.onlineservices.nsdl.com/paam/endUserRegisterContact.html సందర్శించాలి.

న్యూ అప్లికేషన్ ఫామ్‌పై క్లిక్ చేయాలి. PAN టైప్ దగ్గర న్యూ PAN ఇండియన్ సిటిజన్ (ఫారమ్ 49A), కేటగిరీ ఇండివిడ్యువల్ ఎంచుకోవాలి.

మైనర్, తల్లిదండ్రుల వివరాలు, తల్లిదండ్రుల సంతకం అప్‌లోడ్ చేయాలి. ఆ తర్వాత సబ్మిట్ పై క్లిక్ చేస్తే కొత్త వెబ్ పేజీలోకి వెళ్తుంది. అందులో రిప్రెజెంటేటివ్ అసెస్సీ (తల్లిదండ్రులు/సంరక్షకులు) వివరాలు నమోదు చేయాలి. మైనర్ ఫొటో, అవసరమైన డాక్యుమెంట్లు అందించాలి.

అవసరమైన ఫీ చెల్లించాలి. ఆ తర్వాత సబ్మిట్ బటన్ పై క్లిక్ చేయాలి. పేమెంట్ విజయవంతమైన తర్వాత అకనాలెడ్జ్మెంట్ నంబర్ వస్తుంది

ఫిజికల్ డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఎంచుకున్నట్లియే దరఖాస్తు చేసిన 15 రోజుల్లోగా డాక్యుమెంట్లను NSDL ప్రోటీన్ లేదా UTIITSL అడ్రస్‌కి పంపించాలి. మైనర్లకు పాన్ కార్డ్ ఆర్థిక లావాదేవీలు

## ఆధార్ కార్డుతో ఇలా చేస్తే డేంజర్.. 3 ఏళ్ల జైలు, రూ.1 లక్ష పెనాల్టీ




**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రస్తుతం భారత్‌లో ఆధార్ అనేది ముఖ్యమైన ధ్రువీకరణ పత్రం. భారతీయుల జీవితాల్లో ఒక భాగమైపోయింది. గుర్తింపు కోసం ఇప్పుడు ఎక్కడైనా ఆధార్ కార్డునే అడుగుతున్న విషయం తెలిసిందే. సిమ్ కార్డుల నుంచి రేషన్ సరుకుల వరకు, ప్రభుత్వ పథకాల నుంచి బ్యాంక్ ఖాతాల వరకు ఏది కావాన్ని ఆధార్ అథెంటికేషన్ కావాల్సిందే. అలాంటి ముఖ్యమైన ఆధార్ కార్డు దుర్వినియోగం అయ్యే అవకాశాలు లేకపోలేదు. అందుకే ప్రభుత్వం ఆధార్ దుర్వినియోగంపై కఠినంగా వ్యవహరిస్తోంది. ఆధార్ దుర్వినియోగం చేసిన వారిపై తీసుకుంటోంది. పెనాల్టీలతో పాటు కొన్నిసార్లు జైలు శిక్ష సైతం వేసే అవకాశం ఉంది. మరి ఆ వివరాలు తెలుసుకుందాం. బ్యాంక్ ఖాతాతో ఆధార్ లింక్ చేయడంతో ఎవరికైనా ఆధార్ నంబర్ లభిస్తే ఖాతాలోని నగదు తీసుకుంటారేమో అనే సందేహం ఉంటుంది. కానీ, అలాంటిదేమీ జరగదని కేంద్రం భరోసా ఇచ్చింది. ఆధార్ యాక్ట్ 2016 ప్రకారం గుర్తింపును నిర్ధారించుకునేందుకు ఆధార్ అథెంటికేషన్ పూర్తి చేయాల్సి ఉంటుంది. అయితే, ఆధార్ యాక్ట్ 2016 ప్రకారం దుర్వినియోగంపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో ఇక్కడ మనం తెలుసుకుందాం.

**రూ.3 ఏళ్ల జైలు శిక్ష..**

ఆధార్ ఎన్‌రోల్ మెంట్ సమయంలో తప్పుడు బయోమెట్రిక్, డెమోగ్రాఫిక్ సమాచారం అందించడం నేరం. ఒకరికి బదులుగా ఒకరి వేలి ముద్రలు, వివరాలు ఇవ్వడం చేస్తే 3 ఏళ్ల వరకు జైలు శిక్ష పడొచ్చు. అలాగే రూ.10 వేల ఫైన్ పడుతుంది. రెండూ విధించవచ్చు. ఆధార్ కార్డుదారుడిని వివరాలు మార్చి అతడి గుర్తింపును స్వాధీనం చేసుకునేందుకు ఆధార్ అప్డేట్ చేసేందుకు ప్రయత్నించడమూ శిక్షార్హం. అలా చేస్తే 3 ఏళ్ల జైలు, రూ.10 వేల ఫైన్ పడొచ్చు. ఒక్కోసారి రెండూ పడతాయి. అలాగే ఆధార్ కార్డుదారుడి గుర్తింపు వివరాలను సేకరించడమూ నేరమే. అలా చేస్తే 3 ఏళ్ల వరకు జైలు శిక్ష, రూ.10 వేల ఫైన్ ఉంటుంది. ఒకవేళ ఒక కంపెనీ వివరాలు సేకరిస్తే రూ.1 లక్ష వరకు పెనాల్టీ పడుతుంది. ఆధార్ నమోదు సమయంలో సేకరించిన వివరాలను ప్రైవేట్ వ్యక్తులకు ఉద్దేశపూర్వకంగా అందించడం నేరం. అలా చేసే వారికి 3 ఏళ్ల వరకు జైలు శిక్ష పడుతుంది. రూ.10 వేల ఫైన్ కట్టాల్సి వస్తుంది. కంపెనీ అయితే రూ.1 లక్ష ఫైన్ కట్టాలి.

**వారికి 10 ఏళ్ల జైలు శిక్ష..**

సెంట్రల్ ఐడెంటిటీస్ డేటా రెస్పిటరీని ఎలాంటి అనుమతిలేకుండా యాక్సెస్ చేయడం, హ్యాకింగ్ చేయడం వంటివి శిక్షార్హం. అలాంటి వారికి 10 సంవత్సరాల జైలు శిక్ష, రూ.10లక్షల జరిమానా ఉంటుంది. అలాగే డేటాను మార్చే ప్రయత్నం చేసినా 10 ఏళ్ల జైలు శిక్ష ఉంటుంది.

## పసిడి ప్రియులకు అలర్ట్.. నిలకడగా బంగారం ధరలు



**న్యూఢిల్లీ-నవభూమి:**భారత్, పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం ముగిసింది. యుద్ధం ముందు వరకు బంగారం ధరలు పరుగులు తీశాయి. యుద్ధం నేపథ్యంలో మార్కెట్‌పై ప్రభావం పడింది. బంగారం కొనాలనుకునేవారికి ఊరట నిచ్చేలా బంగారం ధరలు తగ్గాయి. మే 9వ తేదీన 18, 22, 24 క్యారెట్ల బంగారంపై 100 రూపాయల నుంచి 150 రూపాయల వరకు తగ్గింది. నిన్న కూడా 18,22,24 క్యారెట్ల బంగారంపై గ్రాముకు 10 రూపాయలు తగ్గింది. 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర లక్ష దగ్గరే ఆగిపోయింది.

బంగారం ధరలు ఇలా..

నిన్న 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర 98680 దగ్గర ట్రేడ్ అయింది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 90450 దగ్గర ట్రేడ్ అయింది. ఇక, 10 గ్రాముల 18 క్యారెట్ల ధర 74010 దగ్గర ట్రేడ్ అయింది. ఇక, ఈ రోజు 18,22,24 క్యారెట్ల బంగారం ధరలు నిలకడగా ఉన్నాయి. పెరగలేదు.. తగ్గలేదు. ఈ రోజు 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర 98680 దగ్గర ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 90450 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక, 10 గ్రాముల 18 క్యారెట్ల ధర 74010 దగ్గర ట్రేడ్ అవుతోంది.

ఈ రోజు వెండి ధరలు ఇలా..బంగారంతో సంబంధం లేకుండా వెండి ధరలు గత కొద్దిరోజులనుంచి తగ్గుతూనే వస్తున్నాయి. నిన్న 100 గ్రాముల వెండి ధర 11100 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. కేజీ వెండి ధర 1,11,000 దగ్గర ట్రేడ్ అయింది. ఈ రోజు వెండి ధరలు నిలకడగా ఉన్నాయి. పెరగ లేదు.. తగ్గలేదు. ఈ రోజు 100 గ్రాముల వెండి ధర 11100 దగ్గర ట్రేడ్ అవుతోంది. కేజీ బంగారం ధర 1,11,000 దగ్గర ట్రేడ్ అవుతోంది.

## కొత్త ఇన్సూరెన్స్‌ను ప్రవేశపెట్టిన ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్



**న్యూఢిల్లీ-నవభూమి:**దేశంలోని ప్రముఖ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థలలో ఒకటైన ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్, ఎస్‌బీఐ ఫ్లెక్సీ హోమ్ ఇన్సూరెన్స్‌ను ప్రవేశపెట్టింది. ఈ పథకాన్ని సొంత గృహాలు, అద్దె గృహాలు, హౌసింగ్ సొసైటీలకు ఆర్థిక రక్షణ కల్పించేలా రూపొందించారు. ఫ్లెక్సీ హోమ్ ఇన్సూరెన్స్ కస్టమర్లకు తమ అవసరాలకు తగిన రీతిలో విధానాన్ని రూపొందించుకునే అవకాశాన్ని ఇస్తుంది. తప్పనిసరి కవర్‌గా "ఫైర్" కవర్ మాత్రమే ఉంటుంది. అదనంగా, వివిధ ప్రమాదాలు, ఐచ్ఛిక కవర్లతో వ్యక్తిగత రక్షణ కూడా పొందవచ్చు. విలువైన వస్తువుల రక్షణ, తాత్కాలిక నివాస ఖర్చులు, దొంగతనం రక్షణ వంటి అదనపు కవర్లు అందుబాటులో ఉన్నాయి. బహుళ ఆప్షన్ కవర్లపై ఆకర్షణీయ డిస్కౌంట్లు కూడా లభిస్తాయి. ఈ విధానం గృహ నిర్మాణం, వస్తువులు, అదనపు ప్రమాదాలకు సమగ్ర రక్షణను అందిస్తుంది. ప్రకృతి విపత్తులు, అగ్నిప్రమాదం, దొంగతనం వంటి అనేక సంఘటనల నుండి రక్షణ కల్పిస్తుంది. ఒకేసారి చెల్లింపుతో 20 సంవత్సరాల వరకు దీర్ఘకాలిక భద్రతను అందిస్తుంది.

ఆకర్షణీయ డిస్కౌంట్లు...

ఈ ఫ్లెక్సీ హోమ్ ఇన్సూరెన్స్ దేశంలోని గృహయజమానులు, అద్దెదారుల అవసరాలను తీర్చే కస్టమర్-కేంద్రిత పరిష్కారం. ఒకేసారి ప్రీమియం చెల్లింపు, సులభమైన క్లెయిమ్ ప్రక్రియతో ఆర్థిక స్థిరత్వం, మనశ్శాంతిని అందిస్తుంది. ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ చీఫ్ ప్రొడక్ట్, మార్కెటింగ్ ఆఫీసర్ సుబ్రమణ్యం బ్రహ్మజోస్యుల మాట్లాడుతూ... "ప్రతి గృహం ప్రత్యేకమైనది, దాని రక్షణ అవసరాలు కూడా అలాంటివే. గృహయజమాని తన దీర్ఘకాలిక పెట్టుబడిని సురక్షితం చేయాలనుకున్నా, అద్దెదారు తన విలువైన వస్తువులను రక్షించాలనుకున్నా, అందరి ఇన్సూరెన్స్ అవసరాలు భిన్నం. ఈ ఫ్లెక్సీ హోమ్ ఇన్సూరెన్స్ సౌకర్యవంతమైన కవరేజ్‌తో కస్టమర్లకు ఆర్థిక భద్రతను అందిస్తుంది" అని పేర్కొన్నారు.

# అమ్మకాలు కంటిన్యూ



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత్-పాకిస్థాన్ మధ్య పోరు తీవ్రతరమవడంతో అప్రమత్తమైన ఈక్విటీ మదుపరులు వరుసగా రెండో రోజూ అమ్మకాలకు పాల్పడ్డారు. దాంతో మన స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం ఒక శాతానికి పైగా నష్టపోయాయి. సెన్సెక్స్ 880.34 పాయింట్లు కోల్పోయి 79,454.47 స్థాయికి జారుకుంది. నిఫ్టీ 265.80 పాయింట్లు క్షీణించి 24,008 వద్ద స్థిరపడింది. గడిచిన రెండు సెషన్లలో సెన్సెక్స్ 1,292.31 పాయింట్లు (1.60 శాతం) నష్టపోగా.. ఈక్విటీ ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎసఈ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.7.09 లక్షల కోట్లు తగ్గి రూ.416.40 లక్షల కోట్లకు (4.86 లక్షల కోట్ల డాలర్లు) పడిపోయింది. సెన్సెక్స్‌లోని 30 కంపెనీల్లో 26 నష్టపోయాయి.

రక్షణ రంగ షేర్లు జూమ్: పాక్‌తో పోరు నేపథ్యంలో దేశీయ రక్షణ రంగానికి చెందిన ముఖ్యంగా డ్రోన్ కంపెనీల షేర్లు భారీగా లాభపడ్డాయి. బీఎస్ఈలో పారస్ డిఫెన్స్ అండ్ స్పేస్ టెక్నాలజీ స్టాక్ 7.18 శాతం పుంజుకోగా.. భారత్ డైనమిక్స్ 5.34 శాతం, భారత్ ఎలక్ట్రానిక్స్ 2.92 శాతం, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ 1.84 శాతం, గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ 1.38 శాతం పెరిగాయి. డ్రోన్ తయారీదారుల్లో ఐడియాఫోర్జ్ టెక్నాలజీ షేరు ఏకంగా 20 శాతం ఎగబాకింది. డ్రోనాచార్య ఏరియల్ ఇన్నోవేషన్ 4.99 శాతం లాభపడింది.

## పెట్టుబడుల రక్షణే కీలకం



**న్యూఢిల్లీ-నవభూమి:**భారత-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు ప్రస్తుతానికి చల్లారినట్టే కనిపిస్తున్నాయి. అయితే ఇవి పూర్తిగా సమసిపోవాలంటే మరికొంత సమయం పడుతుంది. మరోవైపు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి ఇంకా కొనసాగుతూనే ఉంది. డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ భయాలు అలానే ఉన్నాయి. అమెరికా సుంకాలను తాత్కాలికంగా వాయిదా వేయటంతో కొన్ని రోజులు దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో సాగాయి. అయితే భారత్-పాక్ మధ్య తలెత్తిన ఉద్రిక్తతలతో మరోసారి మార్కెట్లు ఆటుపోట్లలో సాగుతున్నాయి. పరిస్థితులు మరింత సంక్లిష్టంగా మారుతుండటంతో మదుపరుల్లో ఇంకా ఆందోళనలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మదుపరులు తమ పెట్టుబడుల రక్షణకు ఎలాంటి వ్యూహాలు అనుసరిస్తే మంచిదో తెలుసుకుందాం.

**మల్టీ అసెట్ విధానం**

గుడ్లన్నీ ఒకే బుట్టలో పెట్టకూడదంటారు. పెట్టుబడులకు ఈ సూత్రం చక్కగా వర్తిస్తుంది. అనిశ్చిత పరిస్థితులు, యుద్ధ సమయాల్లో ఇది మరింతగా వర్తిస్తుంది. ప్రస్తుత పరిస్థితుల్లో మదుపరులు తమ పెట్టుబడులను ఏదో ఒక ఆస్తికే పరిమితం చేయకుండా ఈక్విటీ, బంగారం, రియల్ ఎస్టేట్, స్థిర ఆదాయాన్ని ఇచ్చే మంచి పరపతి రేటింగ్ ఉన్న రుణ పత్రాల వంటి వివిధ ఆస్తులకు (మల్టీ అసెట్) విస్తరించడం మంచిది. అందులో ఒక ఆస్తి నష్టపోయినా.. మిగతా వాటిలో ఏదో ఒకటి ఆదుకుని పెట్టుబడులకు రక్షణగా ఉంటుంది. వీటిని ఒక్కొక్కటి విడిగా కొనలేమనుకుంటే మంచి పనితీరు కనబరుస్తున్న మ్యూచువల్ ఫండ్స్ (ఎంఎఫ్) అందించే మల్టీ అసెట్ ఫండ్స్‌ను ఎంచుకోవటం మంచిది.

ఒకవేళ ఈక్విటీకే పరిమితం కావాలనుకుంటే మీ పోర్టుఫోలియో నుంచి స్మాల్ అండ్ మిడ్ క్యాప్ కంపెనీల షేర్లను తప్పించటం మంచిదని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు. ఈ కంపెనీల షేర్లు ఇటీవలి కాలంలో బాగా దిద్దుబాటుకు లోనయ్యాయి. అయినా వీటి వాల్యుయేషన్స్ ఇంకా ఎక్కువగానే ఉన్నాయి. వీటికి బదులు దేశీయ వినియోగ ఆధారిత లార్జ్‌క్యాప్ ఎఫ్ఎంసీజీ కంపెనీల షేర్ల లో మదుపు చేయడం మంచిది. మార్కెట్ ప్రతి పతనంలో నూ మదుపరులు ఈ షేర్లలో పొజిషన్లు తీసుకోవచ్చని మార్కెట్ విశ్లేషకులు సూచిస్తున్నారు. యుద్ధం వచ్చినా, ఎలాంటి అనిశ్చిత పరిస్థితులున్నా ఈ కంపెనీల వ్యాపార వృద్ధి మెరుగ్గానే ఉంటుంది. ఈ కంపెనీల షేర్లు భారీ లాభాలు ఇవ్వకపోయినా పెట్టుబడులకు మాత్రం రక్షణ ఉంటుంది. ఇదే సమయంలో ఐటీ, బ్యాంకింగ్ రంగంలోని స్టాక్స్ పైనా మదుపరులు కన్నేయవచ్చంటున్నారు.

**బులియన్:**అంతర్జాతీయంగా, దేశీయంగా ఎలాంటి పరిస్థితులున్నా పెద్దగా రిస్క్ లేకుండా పెట్టుబడుల రక్షణ కోరుకునే మదుపరులు బంగారాన్ని ఆశ్రయించవచ్చు. గత ఏడాది పసిడి మదుపరులకు 30 శాతం వరకు లాభాలు పంచింది. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు చూసినా 20 శాతంపైనే పెరిగింది. దేశీయ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి పసిడి ధర ఒక దశలో రూ.లక్ష దాటింది. ప్రస్తుతం రూ.లక్ష దిగువన ఉన్నా త్వరలోనే మళ్లీ ఆ స్థాయిని మించిపోయే సూచనలు కనిపిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో ప్రస్తుతం ఔన్స్ (31.10 గ్రాములు) బంగారం 3,350 డాలర్లకు చేరువలో ఉంది. ఈ ఏడాది చివరి నాటికి 4,000 డాలర్లకు చేరే అవకాశం ఉందనే అంచనాలు వెలువడుతున్నాయి. అదే జరిగితే పసిడి ధర మరింత భగ్గుమనే అవకాశం ఉంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని పెద్దగా రిస్క్ తీసుకోలేని మదుపరులు తమ పెట్టుబడుల రక్షణ కోసం నేరుగా బంగారం, వెండి కొనిపెట్టుకోవచ్చు. లేదంటే డిజిటల్ రూపంలో లభించే సావరిన్ గోల్డ్ బాండ్స్, గోల్డ్ ఈటీఎఫలు లేదా గోల్డ్ మ్యూచువల్ ఫండ్స్‌ల్లో ఇన్వెస్టర్లు మదుపు చేయడం మంచిది.

**స్థిర ఆదాయ పథకాలు**

ఏ మాత్రం నష్టభయం (రిస్క్) భరించలేని మదుపరులు ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు స్థిరమైన ఆదాయాన్ని అందించే బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు, 'ట్రిపుల్ ఏ' పరపతి రేటింగ్ ఉన్న కంపెనీల రుణ పత్రాలు, ప్రభుత్వ సెక్యూరిటీల్లో మదుపు చేయడం మంచిది. వీటిపై రాబడులు తక్కువగా ఉన్నా, అసలు, వడ్డీ చెల్లింపులకు ఢోకా ఉండదు. కంపెనీల కంటే.. ప్రభుత్వ రుణ పత్రాలు మేలు. ఇవన్నీ ఎందుకనుకుంటే మ్యూచువల్ ఫండ్స్ అందించే డెట్ ఫండ్స్‌లో మదుపు చేయడం బెటర్.

**ఎగుమతి ఆధారిత కంపెనీలు**

అమెరికా అ?ధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల పోటుతో ఎగుమతి ఆధారిత కంపెనీల షేర్లన్నీ చెప్పుకోదగ్గ స్థాయిలో దిద్దుబాటుకు లోనయ్యాయి. భారత్-బ్రిటన్ మధ్య ఇప్పటికే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) కుదిరింది. భారత్-అమెరికా మధ్యన త్వరలోనే ఎఫ్‌టీఏ కుదిరే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీనికి తోడు అమెరికా, ఈయూ, జపాన్ వంటి దేశాలు అనుసరిస్తున్న చైనాం1 విధానం మన దేశానికి కలిసి రానుంది. దీంతో ఎగుమతి ఆధారిత టెక్స్‌టైల్, లెదర్, ఇంజనీరింగ్, ఆటోమొబైల్ విడిభాగాలు, ఫార్మా, ఐటీ కంపెనీల షేర్ల ధరలు మళ్లీ పుంజుకుంటున్నాయి. కొద్దిపాటి రిస్క్‌కు సిద్ధమైన మదుపరులు ప్రస్తుత ఉద్రిక్తతల నేపథ్యంలోనూ ఈ కంపెనీల షేర్లలో పొజిషన్లు తీసుకునే విషయాన్ని పరిశీలించవచ్చు.

**తగ్గుతున్న వడ్డీ రేట్లు:**యుద్ధ వాతావరణం ఉన్నా మన దేశంలోనూ వడ్డీ రేట్లు తగ్గుతున్నాయి. ఆర్‌బీఐ ఇప్పటికే కీలక రెపో రేటును అర శాతం తగ్గించింది. ఈ ఏడాది చివరికల్లా మరో అర శాతం తగ్గించే అవకాశం కనిపిస్తోంది. దీంతో ఈఎంఐల చెల్లింపుల భారం తగ్గనుంది.



నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
11 హైదరాబాద్ సోమవారం 12 మే 2025

# విషాదం.. కావేరీ నదిలో శవమై తేలిన ICAR మాజీ చీఫ్



**న్యూఢిల్లీ-నవభూమి:** ది ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ (ఐసీఏఆర్) మాజీ డైరెక్టర్ జనరల్.. పద్మ శ్రీ అవార్డు గ్రహీత సుబ్బన్న అయ్యప్పన్ అనుమానాస్పద స్థితిలో కన్నుమూశారు. కావేరీ నదిలో ఆయన మృతదేహం లభించింది. శనివారం శ్రీరంగపట్నం దగ్గరలో.. నదిలో తేలుతున్న ఆయన మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారుఅయ్యప్పన్ మృతదేహాన్ని నీటిలోంచి బయటకు తీయించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు ఈ సంఘటనపై స్పందిస్తూ.. ' నది ఒడ్డున ఓ టూవీలర్ ఆపి ఉంది. ఆయన ఇక్కడికి వచ్చి నదిలో దూకి ఉండొచ్చని అనుమానిస్తున్నాము. ఏది ఏమైనప్పటికి దర్యాప్తులో ఆయన చావుకు సంబంధించిన అసలైన కారణాలు బయటపడతాయి' అని అన్నారు.
చరిత్రలో మొదటి వ్యక్తి..నాన్ క్రాప్ విభాగం నుంచి ది ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ (ఐసీఏఆర్)కు డైరెక్టర్ జనరల్ అయిన మొదటి వ్యక్తి సుబ్బన్న అయ్యప్పన్ కావటం విశేషం. ఆయన వ్యవసాయం, మత్స్య సంపద శాస్త్రవేత్తగా ఎన్నో సేవలు అందించారు. భారత ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి.. పద్మశ్రీ అవార్డుతో సత్కరించింది. అలాంటి ఆయన ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు తెలియరావటం లేదు. ఆయన మే 7వ తేదీన ఇంటినుంచి కనిపించకుండా పోయారు. కావేరీ నదిలో శవమై తేలారు.

## కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా సన్నీ జోసెఫ్



**న్యూఢిల్లీ-నవభూమి:** కేరళ కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నేత సన్నీ జోసెఫ్ 'కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ' అధ్యక్షుడిగా నియమితుల య్యారు. సోమవారం ఆయన పార్టీ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు కే సుదర్శన్ ఆయనకు బాధ్యతలు అప్పగించనున్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే పీసీ విష్ణునాథ్, ఎంపీ షరీఫ్ పరంబిల్, ఎమ్మెల్యే ఏపీ అనిల్‌కుమార్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌లుగా బాధ్యతలు స్వీకరించనున్నారు. %ఎంపీ అడూర్ ప్రకాష్ యూడీఎఫ్ కన్వీనర్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ క్రమంలో జోసెఫ్‌తోపాటు విష్ణునాథ్, పరంబిల్, అనిల్ కుమార్.. త్రిసూర్‌లో కేరళ కాంగ్రెస్ పార్టీ దిగ్గజం, మాజీ ముఖ్యమంత్రి, దివంగత కరుణాకరన్ స్మారకాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అదేవిధంగా కొట్టాయంలో మాజీ సీఎం ఊమెన్ చాందీ స్మారకం వద్ద కూడా వారు నివాళులు అర్పించారు.

## వీర జవాన్ మురళీనాయక్ కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా



**న్యూఢిల్లీ-నవభూమి:** కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి సరిహద్దుల్లో పాకిస్థాన్ సైన్యం జరిపిన కాల్పుల్లో వీర మరణం పొందిన భారత జవాన్ ముదావత్ మురళీ నాయక్ కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. జమ్మకశ్మీర్ లోని పూంచ్ జిల్లాలో మురళీ నాయక్ వీరమరణం పొందారు.శనివారం రాత్రి సత్యసాయి జిల్లాలోని తన నివాసానికి మురళీ నాయక్ పార్థివదేహం చేరింది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మురళీ నాయక్ నివాసానికి చేరుకుని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన తన సొంత డబ్బులో రూ.25 లక్షలను మురళీ నాయక్ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియాగా చెల్లించనున్నట్లు ప్రకటించారు. మురళీ నాయక్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.తాజాగా ఏపీ సర్కారు మురళీ నాయక్ కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. అదేవిధంగా ఐదు ఎకరాల వ్యవసాయ భూమి, ఇంటి నిర్మాణం కోసం 300 చదరపు గజాల స్థలం కేటాయించనున్నట్లు తెలిపారు. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఏపీ క్యాబినెట్ భేటీ అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు.

## ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోంది.. వదంతులు నమ్మొద్దు : ఇండియన్ ఎయిర్ ఫోర్స్




ఆపరేషన్ సిందూర్ పై ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కీలక ట్వీట్ చేసింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా తమకు అప్పగించిన పనులను విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపింది. అత్యంత కచ్చితత్వం, వృత్తి నైపుణ్యంతో నిర్వర్తించినట్లు తెలిపింది. ఆపరేషన్ సిందూర్‌పై ఊహాగానాలను నమ్మొద్దని సూచించింది. ఆపరేషన్స్ ఇంకా కొనసాగుతున్నాయని ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ స్పష్టం చేసింది. ఈ మేరకు ఆదివారం ఉదయం ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టింది.'ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోంది. మాకు అప్పగించిన పనులను విజయవంతంగా పూర్తి చేశాం. జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా అత్యంత కచ్చితత్వం, వృత్తి నైపుణ్యంతో నిర్వర్తించాం. సైనిక చర్యలు కొనసాగుతున్నందున సమయానుకూలంగా వివరాలు వెల్లడిస్తాం. అధికారికంగా వెల్లడించే వరకు వదంతులు వ్యాప్తి చేయొద్దు. ధృవీకరణ లేని వార్తలను నమ్మొద్దని కోరుతున్నాం' అని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు పెట్టింది.

## మరికొద్ది గంటల్లో హాట్ లైన్ చర్చలు.. రంగం సిద్ధం..




**శ్రీనగర్--నవభూమి:** భారత్, పాకిస్థాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన నేపథ్యంలో ఇరు దేశాలు సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు కీలక చర్చలు జరగనున్నాయి. హాట్‌లైన్‌లో జరగనున్న ఈ చర్చల్లో రెండు దేశాల డైరెక్టర్ జనరల్ మిలటరీ ఆపరేషన్స్‌లు పాల్గొనున్నారు. కాల్పుల విరమణ కొనసాగింపుతోపాటు ఉద్రిక్త వాతావరణం తగ్గించడం వంటి కీలక అంశాలు ఈ చర్చలలో ప్రస్తావ-నకు రానున్నాయి.శనివారం అంటే మే 10వ తేదీ సాయంత్రం భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. భారత సైన్యం సమాధానం కారణంగా పాకిస్తాన్ ఎట్టకేలకు వెనక్కి తగ్గింది. చివరకు అమెరికాను రాయబారం కోసం వేడుకోగా, ట్రంప్ చర్చలతో భారతదేశం కాల్పుల విరమణకు అంగీకరించింది. విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ.. పాకిస్తాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ ఈ రోజు మధ్యాహ్నం 15:35 గంటలకు భారత కి ఫోన్ చేశారు.ఈ రోజు సాయంత్రం5.00 గంటల నుంచి నుంచి భూమి,వాయు,సముద్రంపై కాల్పులతోపాటు సైనిక చర్యలను ఇరుపక్షాలు నిలిపి వేయాలని ఒప్పందం కుదిరిందన్నారు. ఈ ఒప్పందాన్ని అమలు చేయాలని ఈ రోజు రెండు పార్టీలకు ఆదేశాలు అందాయన్నారు. ఈ క్రమంలో డైరెక్టర్ జనరల్ మిలిటరీ ఆపరేషన్స్ మే 12న మధ్యాహ్నం 12 గంటలకు మళ్లీ చర్చించనున్నట్లు వెల్లడించారు. అయితే ఈ ఒప్పందం కుదిరిన కొన్ని గంటలకే పాక్ మరోసారి భారత్‌పై కవ్వింపు చర్యలకు పాల్పడింది. దీంతో ఇరు దేశాల మధ్య కుదిరిన కాల్పుల ఒప్పందాన్ని పాకిస్థాన్ మళ్లీ ఉల్లంఘించినట్లు అయింది. ఈ అంశం సైతం సోమవారం చర్చల్లో కీలక అంశంగా మారే అవకాశముందని తెలుస్తోంది. ఈ హాట్ లైన్ చర్చల కోసం ఇరు దేశాలు రంగం సిద్ధం చేస్తున్నాయి.

# దేశం కోసం అవిశ్రాంతంగా పనిచేస్తున్నారు.. అతన్ని నిందించొద్దు.. అసదుద్దీన్ ఒవైసీ



**న్యూఢిల్లీ-నవభూమి:** విక్రమ్ మిస్రీ.. ఆపరేషన్ సిందూర్ తర్వాత దేశంలో ప్రముఖంగా వినిపిస్తున్న పేరు. శత్రుదేశం పాకిస్థాన్ కుట్రలను భారత సైన్యం ఎలా తిప్పికొడుతోందనే వివరాలను విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఎప్పటికప్పుడు దేశ ప్రజలకు వివరిస్తూ వచ్చారు. ప్రతిరోజూ కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లతో పాటు విలేకర్ల సమావేశం నిర్వహిస్తూ సరిహద్దుల్లో ఉద్రిక్తతల గురించి.. పాకిస్థాన్ చేస్తున్న దుష్ప్రచారం గురించి, భారతదేశం వైఖరిని ఎప్పటికప్పుడు దేశ ప్రజలకు వివరిస్తూ వచ్చారు. అయితే విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీపైనా సోషల్ మీడియాలో ట్రోలింగ్ జరిగింది. భారత్ పాకిస్థాన్ కాల్పుల విరమణ ప్రకటన అనంతరం విక్రమ్ మిస్రీని టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో ట్రోలింగ్ మొదలైంది. అయితే విక్రమ్ మిస్రీపై జరుగుతున్న ట్రోలింగ్ మీద ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. విక్రమ్ మిస్రీపై జరుగుతున్న ట్రోలింగ్‌పై అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా విమర్శించారు. " విక్రమ్ మిస్రీ, నిజాయితీపరుడైన మంచి అధికారి. కష్టపడి పనిచేసే దౌత్యవేత్త, మన దేశం కోసం అవిశ్రాంతంగా పనిచేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు కార్యనిర్వాహక వర్గం కింద పనిచేస్తారు, ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి. అలాగే కార్యనిర్వాహక వర్గం లేదా దేశాన్ని నడుపుతున్న రాజకీయ నేతలు తీసుకునే నిర్ణయాలకు వారిని నిందించడం సరికాదు" అంటూ అసదుద్దీన్ ఒవైసీ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. మరోవైపు ట్రోలింగ్ కారణంగా విక్రమ్ మిస్రీ తన ఎక్స్ అకౌంట్‌ను ప్రొటెక్ట్ చేసుకున్నట్లు తెలిసింది. విక్రమ్ మిస్రీ తన అకౌంట్‌ను దుర్వినియోగం కాకుండా కాపాడుకున్నారని.. రైట్ వింగ్ ట్రోలర్స్ ఆయనను, ఆయన కుటుంబాన్ని టార్గెట్ చేయడానికి పాత ట్వీట్‌లను వెలికితీసున్నారంటూ ఓ జర్నలిస్టు ట్వీట్ చేశారు. దీనికి అసదుద్దీన్ ఒవైసీ రిప్లై ఇచ్చారు. మరోవైపు కాంగ్రెస్ నేత సల్మాన్ అనీస్ సోజ్ కూడా విక్రమ్ మిస్రీని సమర్థిస్తూ ట్వీట్ చేశారు. కశ్మీరీ అయిన విక్రమ్ మిస్రీ దేశాన్ని గర్వపడేలా చేశారని కొనియాడారు. దేశానికి ఆయన చేసిన సేవను ఎంత ట్రోలింగ్ చేసినా తగ్గించలేరని.. ధన్యవాదాలు చెప్పలేకపోతే, నోరు మూసుకోవడం నేర్చుకోండంటూ ట్రోలర్లకు ఘాటుగా కౌంటర్ ఇచ్చారు సల్మాన్ అనీస్ సోజ్..విక్రమ్ మిస్రీ గతంలో భారత్ చేపట్టిన అనేక మిషన్లలో పనిచేశారు. ప్రధానమంత్రి కార్యాలయంలో పనిచేసిన అనుభవం ఆయన సొంతం. గతేడాది జూలైలో విక్రమ్ విదేశాంగ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. ఇక విదేశాంగ శాఖ కార్యదర్శిగా ఆపరేషన్ సిందూర్ గురించి ఎప్పటికప్పుడు దేశ ప్రజలకు సరైన సమాచారం అందిస్తూ వచ్చారు. అలాగే పాకిస్థాన్ చేస్తున్న దుష్ప్రచారాన్ని వివరిస్తూ మంచి పేరు తెచ్చుకున్నారు. అయితే భారత్ పాకిస్థాన్ కాల్పుల విరమణకు అంగీకరించిన తర్వాత ఆయనపై ట్రోలింగ్ మొదలైంది. ఈ క్రమంలోనే అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు.

# విదేశీయులు ఎగబడి కొంటున్న 5 పెన్నీ స్టాక్స్ ఇవే



**న్యూఢిల్లీ-నవభూమి:** స్టాక్ మార్కెట్లో ఎక్కువగా ప్రభావం చూపే అంశాల్లో విదేశీ పెట్టుబడులు ఉంటాయి. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు ఎక్కువగా అమ్మకాలు చేపట్టినప్పుడు మార్కెట్లు పడిపోతుం టాయి. ఎక్కువగా ఇన్వెస్ట్ చేసినప్పుడు పెరుగుతుండడం గమనించవచ్చు. అయితే గత ఆర్థిక సంవత్సరం మార్చి త్రైమాసికంలో విదేశీ సంస్థాగత పెట్టుబడి దారులు కొన్ని పెన్నీ స్టాక్స్‌లో భారీగా పెట్టుబడులు పెట్టారు. ఈ పెన్నీస్టాక్స్ పై వారికి ఉన్న విశ్వాసం, నమ్మకాన్ని ఈ పెట్టుబడులే తెలియజేస్తున్నాయి. అలాగే ఈ స్టాక్స్ రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశాన్ని సూచిస్తున్నాయి. ప్రస్తుతం విదేశీయులు అధికంగా కొనుగోలు చేసిన టాప్- 5 పెన్నీ స్టాక్స్ సంబంధించిన పూర్తి వివరాలని ఇక్కడ మనం తెలుసుకుందాం.

**నావిగెంట్ కార్పొరేట్ అడ్వైజర్స్ లిమిటెడ్**
మార్చి త్రైమాసికంలో నావిగెంట్ కార్పొరేట్ అడ్వైజర్స్ లిమిటెడ్‌లో విదేశీ పెట్టుబడిదారులు 1.1 శాతం వాటాని కొనుగోలు చేశారు. స్టాక్ మార్కెట్ చివరి ట్రేడింగ్ సెషన్‌లో ఈ కంపెనీ షేర్ ధర 0.5 శాతం లాభంతో రూ. 55.67 వద్ద ముగిసింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 18 కోట్ల వద్ద ఉంది. గత ఏడాదిలో ఈ పెన్నీ స్టాక్ 46 శాతం మేర లాభాలు అందించింది.

**జెన్సాల్ ఇంజనీరింగ్ లిమిటెడ్**
మార్చి త్రైమాసికంలో జెన్సాల్ ఇంజనీరింగ్ కంపెనీలో విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు 4.88 శాతం వాటా కొనుగోలు చేశారు. చివరి ట్రేడింగ్లో ఈ కంపెనీ షేర్ 5 శాతం నష్టపోయింది. చివరకు రూ. 56.79 వద్ద స్థిరపడింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 218 కోట్లుగా ఉంది.

**సర్వీస్ కేర్ లిమిటెడ్**
2025 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో సర్వీస్ కేర్ లిమిటెడ్ కంపెనీలో 1.05 శాతం వాటా కొన్నారు విదేశీ సంస్థాగత మదుపరులు. %ణ××%లు ఈ కంపెనీలో 0.39 శాతం వాటా కలిగి ఉన్నారు. చివరి ట్రేడింగ్లో 0.01 శాతం నష్టపోయిన షేరు ధర రూ. 58 వద్ద స్థిరపడింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 77 కోట్ల వద్ద ఉంది.

**శివమ్ ఆటోటెక్ లిమిటెడ్**
మార్చి త్రైమాసికంలో శివమ్ ఆటోటెక్ లిమిటెడ్ కంపెనీలో FIIలు 0.04 శాతం వాటా కొన్నారు. DIIలు ఈ కంపెనీలో 7.06 శాతం వాటా కలిగి ఉన్నారు. చివరి ట్రేడింగ్ సెషన్లో ఈ కంపెనీ షేరు 3.4 శాతం నష్టంతో రూ. 26.54 వద్ద స్థిరపడింది. ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 323 కోట్ల వద్ద ఉంది.

**నెక్టార్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్**
2025 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో నెక్టార్ లైఫ్ సైన్సెస్ కంపెనీలో విదేశీయులు 0.73 శాతం వాటా కొనుగోలు చేశారు. DIIలు మార్చి 2025 చివరి నాటికి 0.15 శాతం వాటా కలిగి ఉన్నారు. చివరి ట్రేడింగ్లో ఈ షేర్ ధర 1 శాతం నష్టపోయింది. చివరకు రూ. 20.85 వద్ద ముగిసింది. ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 460 కోట్ల వద్ద

## అప్పుడే ఇళ్లకు రాకండి.. సరిహద్దు గ్రామ ప్రజలకు కీలక సూచన



**శ్రీనగర్--నవభూమి:** భారత్-పాకిస్తాన్ దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు తగ్గుముఖం పడుతున్నాయి. ఇరు దేశాల మధ్య శనివారం కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. దీంతో సరిహద్దు గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్.. పాకిస్తాన్ (%ఖుఎఅర్ఖుఅ%)పై దాడులకు దిగిన సంగతి తెలిసిందే. దీంతో పాకిస్తాన్ కూడా డ్రోన్లతో సరిహద్దు గ్రామాల పై దాడికి దిగింది ఈ దాడుల నేపథ్యంలో జమ్ము, కశ్మీర్‌లోని బారాముల్లా, బందిపొరా, కుప్వారా జిల్లాల్లోని సరిహద్దు రేఖకు సమీపంలో ఉన్న గ్రామాలకు చెందిన దాదాపు 1.25 లక్షల మందిని భద్రతా బలగాలు సురక్షిత ప్రాంతాలకు తరలించాయి. ఇప్పుడు ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో ఆయా గ్రామాల ప్రజలు తిరిగి తమ ఇళ్లకు వెళ్లేందుకు రెడీ అవుతున్నారు. అయితే ఇప్పుడే ఇళ్లకు తిరిగి రావొద్దని ఆ ప్రజలకు జమ్ము, కశ్మీర్ పోలీసులు సూచనలు చేశారు. వెంటనే వస్తే ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందన్నారు.పాక్ డ్రోన్ దాడుల కారణంగా సరిహద్దు గ్రామాల్లో చాలా ఫిరంగి గుళ్లు చెల్లాచెదురుగా పడిపోయాయి. వాటి వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగే ప్రమాదం పొంచి ఉంది. కాబట్టి బాంబు నిర్వీర్య బృందాలను ఆయా గ్రామాలకు పంపి ఆ ఫిరంగులను నిర్వీర్యం చేస్తామని, అందువల్ల ఇప్పుడే ప్రజలు తమ ఇళ్లకు తిరిగి వెళ్లొద్దని పోలీసులు సూచించారు.

# ఘోర రోడ్డు ప్రమాదం.. బస్సు బోల్తా.. అక్కడికక్కడే 21 మంది మృతి..



**శ్రీలంక-నవభూమి:** శ్రీలంకలోని తేయాకు తోటల ప్రాంతంలో ఆదివారం ఉదయం ఒక విషాదకర సంఘటన చోటు చేసుకుంది. ప్రయాణికులతో నిండిన బస్సు అదుపుతప్పి కొండపై నుండి లోయలోకి పడిపోవడంతో 21 మంది ప్రయాణికులు అక్కడికక్కడే మరణించారు. ఈ ప్రమాదంలో 36 మంది తీవ్రంగా గాయపడ్డారు.ఈ ప్రమాదం రాజధాని కొలంబోకు తూర్పున సుమారు 140 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోట్మలే పట్టణ సమీపంలో తెల్లవారుజామున జరిగింది. బస్సులో ఎక్కువగా బౌద్ధ యాత్రికులు ఉన్నారు. బస్సు సామర్థ్యం 52 మంది కాగా, 77 మంది ప్రయాణిస్తుండటంతో బస్సు అదుపు తప్పిందని అధికారులు భావిస్తున్నారు. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం కూడా ప్రమాదానికి ఒక కారణమని పోలీసులు తెలిపారు.
శ్రీలంక రహదారులు, రవాణా శాఖ డిప్యూటీ మంత్రి ప్రసన్న గుణసేన ఈ ప్రమాదంలో మరణించిన వారి సంఖ్యను 21గా ధృవీకరించారు. క్షతగాత్రులను వెంటనే దగ్గరలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రభుత్వం ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశించింది. శ్రీలంకలో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటాయి. ఇరుకైన రోడ్లు, వాహనాల వేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం వంటి అనేక కారణాల వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రభుత్వం రహదారి భద్రతపై

## హిమగిరుల స్వచ్ఛతకు ముప్పు.. కొండల్లా పేరుకుపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు..



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రకృతి అందాలకు స్వర్గధామమైన హిమాలయ పర్వతాల ఉనికి ప్రమాదం లో పడింది. భారతదేశానికి రక్షణ కవచంలా నిలబడి పరిరక్షిస్తున్న హిమగి రులు సంక్షోభంలో కూరుకుపోతున్నాయి. ఇప్పటికే వాతావరణంలో పెను మార్పుల కారణంగా హిమనీనదాలు వేగంగా కరిగిపోతుంటే.. మరో పక్క ప్లాస్టిక్ భూతమూ మంచు పర్వతాలను చుట్టేస్తోంది. హిమాలయ అందాలను ఆస్వాదించేందుకు వెళుతున్న పర్యాటకులు, స్థానికుల కారణంగా ఎక్కడికక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలు కొండల్లా పేరుకుపోతుండటం పర్యావరణ ప్రియులను కలవరపెడుతోంది. స్వచ్ఛతకు, సౌందర్యానికి మారుపేరుగా నిలిచే హిమాలయ పర్వతశ్రేణుల వెంబడి ప్లాస్టిక్ వ్యర్థాలే తారసపడుతుడున్నాయి. వీటిలో దాదాపు 84% సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వ్యర్థాలే అంటూ ఇటీవల ఓ నివేదిక వెల్లడించింది. రీసైక్లింగ్ చేయలేని ఇలాంటి వ్యర్థాలను మంచు పర్వతాలపై పడేస్తూ చేజేతులా పర్యావరణానికి హాని కలిగిస్తే భారీ మూల్యం చెల్లించక తప్పదని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.
జీరో వేస్ట్ హిమాలయ అలయన్స్ తాజా నివేదిక ప్రకారం, హిమాలయాలలో ఉత్పన్నమయ్యే మొత్తం ప్లాస్టిక్ వ్యర్థాలలో 80 శాతానికి పైగా సింగిల్ యూజ్ ఫుడ్, కూల్‌డ్రింక్స్ వంటి పానీయాల ప్యాకేజింగ్ వ్యర్థాలే ఉన్నాయి. లడఖ్ నుంచి అరుణాచల్ ప్రదేశ్ వరకు విస్తరించి ఉన్న హిమాలయ ప్రాంతాల నుంచి సేకరించిన ప్లాస్టిక్‌ల వ్యర్థాలలో దాదాపు 70 శాతం వాటికి మార్కెట్ విలువ లేదు. వాటిని రీసైకిల్ చేయలేము. హిమాచల్‌ప్రదేశ్‌లోని బిర్‌లో జరిగిన జీరో వేస్ట్ హిమాలయ నెట్‌వర్క్ మీట్‌లో ఈ పర్యావరణ సమస్య వెలుగులోకి వచ్చింది. మంచు పర్వతాల పరిరక్షణకు సమర్థవంతమైన విధానాలు లేకపోవడం వల్ల హిమగిరులను కాలుష్య భూతం వేగంగా ఆవహిస్తోంది.84 శాతం ఈ వ్యర్థాలే..2025లో తొమ్మిది హిమాలయ రాష్ట్రాలలో సిక్కిం అత్యధికంగా 44% చెత్తను ఉత్పత్తి చేసింది. పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ రెండవ స్థానంలో ఉంది. లడఖ్ వాలంటీర్లు 18 వేర్వేరు ప్రదేశాలలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించగా, అందులో 84.2 శాతం ఆహారం, పానీయాల ప్యాకేజింగ్ వ్యర్థాలేనని నిరూపితమైంది. మంచు పర్వత అందాలను ఆస్వాదించేందుకు, ట్రెక్కింగ్ కోసం వెళ్తున్న పర్యాటకులు విచ్చలవిడిగా ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడికక్కడ పడేస్తుండటం ఒకటైతే.. వీటిని తీసివేసేందుకు ప్రత్యేక వ్యవస్థ లేకపోవడం కూడా హిమాలయాలు ప్లాస్టిక్ నిలయాలుగా మారేందుకు కారణమవుతున్నాయి. ఒక సర్వే ప్రకారం, మొత్తం ప్లాస్టిక్ వ్యర్థాలలో 71 శాతం ఎనర్జీ డ్రింక్స్ ప్యాకెట్లు, ఇన్‌స్టంట్ నూడుల్స్ కవర్లు, టెట్రా ప్యాకెట్లే ఉన్నాయి. వీటిని వ్యర్థాలను సేకరించేవారు, స్క్రాప్ డీలర్లు అంగీకరించరు. ఫలితంగా, పర్వతాలపై గుట్టల్లా పేరుకుపోయి నదుల సహజ ప్రవాహాలకు ఆటంకం కలిగిస్తున్నాయి. నీటి ప్రవాహాలతో పాటు పల్లపు ప్రాంతాలకు చేరి కాలుష్య కారకాలుగా మారుతున్నాయి.
మేల్కొకోకుంటే ముప్పే..హిమాలయ పర్వతశ్రేణులపై అత్యంత వేగంగా విస్తరిస్తున్న ప్లాస్టిక్ కొండలను కరిగించేందుకు ప్రభుత్వం త్వరితగతిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్లాస్టిక్ ఉత్పత్తి, వాడకంపై నిషేధ చర్యలు కఠినంగా అమలు చేసినపుడే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుంది. ఇదిలాగే కొనసాగితే మాత్రం జీవనదులకు పుట్టినల్లైన హిమగిరుల స్వచ్ఛతకు భంగం వాటిల్లడం తథ్యం. ప్లాస్టిక్ కాలుష్యకోరల్లో పూర్తిగా చిక్కుకుని పర్యావరణ వ్యవస్థ గతి తప్పుతుంది. రుతువుల్లో అనూహ్య మార్పులు వస్తాయి. స్థానికుల జీవనోపాధి ప్రమాదంలో పడుతుంది. కాబట్టి, ఇప్పటికైనా అందరూ మేల్కొని మంచు కొండలను స్వచ్ఛంగా ఉంచడాన్ని తమ కర్తవ్యంగా భావించాలని పర్యావరణ ప్రేమికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఇది 2025... 1971 కాదు

## కాంగ్రెస్ పార్టీ ప్రచారంపై శశి థరూర్ కీలక వ్యాఖ్యలు



**శ్రీనగర్--నవభూమి:** పాకిస్థాన్‌తో భారత్ కాల్పుల విరమణ ఒప్పందంపై కేంద్ర ప్రభుత్వం ప్రకటన అనంతరం కాంగ్రెస్ పార్టీ.. 1971 యుద్ధంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ నాయకత్వాన్ని గుర్తు చేస్తూ ప్రధానమంత్రి మోదీపై విరుచుకుపడుతోంది. ఈ విమర్శలపై కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ భిన్నంగా స్పందించారు. "1971 పరిస్థితులు, 2025 పరిస్థితులు ఒకటి కావు' అని ఆయన అభిప్రాయపడ్డారు.

**ఇందిరను కీర్తిస్తూ క్యాంపెయిన్**
ఏఎన్ఐ వార్తా సంస్థతో ఆయన మాట్లాడుతూ... సోషల్ మీడియాలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీని ప్రశంసిస్తూ కాంగ్రెస్ చేపట్టిన ప్రచారంపై ఆయన నేరుగా వ్యాఖ్యానించకుండా, 'ఈ ఉద్రిక్తతలు అర్థంలేనివి.. అదుపు తప్పే దిశగా వెళుతున్నాయి. శాంతి మనకు అవసరం. 1971 పరిస్థితులు, 2025 పరిస్థితులు వేరు" అని అన్నారు.
'మన ప్రజలు శాంతిని కోరుకుంటున్నారు.. పూంఛ్ ప్రజలను అడిగితే, ఎంత మంది చనిపోయారో తెలుస్తుంది. నేను యుద్ధాలు ఆపాల్సిందే అని చెప్పడం లేదు. అవసరం ఉన్నప్పుడు యుద్ధం కొనసాగించాలి. కానీ ఇది కొనసాగించాలని మనం ఆశించిన యుద్ధం కాదు. ఉగ్రవాదులకు గుణపాఠం చెప్పాలన్నదే ఉద్దేశం.. అది నెరవేరింది' అని థరూర్ స్పష్టం చేశారు.అలాగే, పహల్గామ్ ఉగ్రదాడిలో పాల్గొన్న ఉగ్రవాదులను పట్టుకోడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్న నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు. 'ఇది తప్పనిసరి. ఇది ఒక్క రాత్రిలో జరగదు, కొన్ని నెలలు లేదా సంవత్సరాలు పట్టొచ్చు... కానీ మనం చేయాల్సిందే. అమాయకులైన భారత పౌరులను చంపినవాళ్లను విడిచి పెట్టే అవకాశం ఉండకూడదు. కానీ, దీని కోసం దేశాన్ని దీర్ఘకాలిక యుద్ధంలోకి నెట్టడం సమంజసం కాదు' అని అన్నారు.

**యుద్ధం కాదు..అభివృద్ధి**
'పాకిస్థాన్‌తో జరిగిన ఈ ఘర్షణ విషయంలో, మరిన్ని ప్రాణాలు, సంపదలను పోగొట్టే అవసరం లేదు. భారత ప్రజల సుఖసంతోషాలపై, అభివృద్ధిపై దృష్టి పెట్టాలి. ఈ దశలో శాంతి మార్గంలో ముందుకు వెళ్లడమే సరైనదని నేను భావిస్తున్నాను" అని థరూర్ అన్నారు. అయితే, 1971లో ఇందిరా గాంధీ సాధించిన విజయాన్ని ఆయన గొప్ప విజయంగా పేర్కొన్నారు. 'ఆమె ఉపఖండం భూస్వరూపాన్నే మార్చేశారు... కానీ అప్పటి పరిస్థితులు వేరు.. ఇప్పటి పాకిస్థాన్ వేరు. వారి సామర్థ్యం, ఆయుధాలు, వాటి ప్రభావం అన్నీ భిన్నంగా ఉన్నాయి' అని వ్యాఖ్యానించారు. 'బంగ్లాదేశ్ ప్రజలకు స్వేచ్ఛ కోసం 1971లో మనం ఒక నైతిక పోరాటం చేశాం.. ఇది వేరే కథ. ఇప్పుడు ఘర్షణ కొనసాగితే రెండు దేశాలకు తీవ్ర నష్టమయ్యేది. ఇది మన ప్రాధాన్యత కాదు. ఉగ్రవాదులను పంపినవారు ఖచ్చితంగా మూల్యం చెల్లించాల్సిందే అన్నదే లక్ష్యం. మే 7న ప్రారంభమైన దాడిని దీర్ఘకాలిక యుద్ధంగా మార్చాలన్న ఉద్దేశం భారత్‌కు లేదు. పాకిస్థాన్ ఉద్రిక్తత పెంచింది, మనమూ స్పందించాం. కానీ ఇది కొనసాగితే, మనం లక్ష్యములేని యుద్ధంలో చిక్కుకున్నట్లవుతుంది. 1971లో 'బంగ్లాదేశ్‌ను విముక్తం చేయాలి' అన్నది స్పష్టమైన లక్ష్యం. పాకిస్థాన్‌పై కాల్పులు కొనసాగించడం మాత్రం స్పష్టమైన లక్ష్యం కాదు' అని అన్నారు.భారత్, పాకిస్థాన్ కాల్పుల విరమణ ప్రకటన వెలువడిన వెంటనే, కాంగ్రెస్ పార్టీ అధికారిక ఎక్స్ ఖాతాతో పాటు పలువురు నేతలు ఇందిరా గాంధీ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ప్రధాన మంత్రి మోదీని లక్ష్యంగా చేసుకున్నారు. దీనిపై బీజేపీ ప్రతినిధి గౌరవ్ భాటియా స్పందిస్తూ.. "కాంగ్రెస్ పార్టీ మన్మోహన్ సింగ్‌ను గుర్తుచేసుకోవడం లేదేంటి? 26/11 తర్వాత యూపీఏ ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుంది?' అని ప్రశ్నించారు.

**మూడో వ్యక్తి జోక్యమా.. జైరామ్ రమేష్**
కాంగ్రెస్ పార్టీ కమ్యూనికేషన్ విభాగం అధినేత జైరామ్ రమేష్... కాల్పుల విరమణ ఒప్పందంపై ప్రధానమంత్రి అధ్యక్షతన అన్ని పార్టీల సమావేశాన్ని నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలాగే, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో '%అవట్తీఖుశ్రీ ంట్వ%' అనే పదాన్ని వాడిన విషయాన్ని ప్రస్తావిస్తూ, 'భారత్ కశ్మీర్ విషయంలో మూడో పార్టీ జోక్యానికి తలుపులు తెరిచిందా?' అని ప్రశ్నించారు. 'ఇందిరా గాంధీ చూపిన అసాధారణ ధైర్యం, దృఢమైన నేతృత్వం దేశ ప్రజల్ని ఈ రోజున ఆమెను గుర్తు చేసుకునేలా చేస్తోంది. అది సహజమే' అని జైరామ్ రమేష్ వ్యాఖ్యానించారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 | హైదరాబాద్ | సోమవారం | 12, మే, 2025

## పాక్ -సీజ్ ఫైర్- ఉల్లంఘన.. 20ఏళ్ల క్రితమే ఆ సినిమాతో పాక్ నిజ స్వరూపం బట్టబయలు

గత కొద్ది రోజులుగా బోర్డర్‌లో ఎలాంటి పరిస్థితులు తలెత్తాయో మనం చూస్తూ ఉన్నాం. పాక్ సైన్యం జరిపిన కాల్పుల్లో మన జవాన్లు కొందరు కన్ను మూశారు. అయితే భారతదేశం-పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన కొన్ని గంటలకే మళ్లీ పాకిస్తాన్ నియంత్రణ రేఖ వెంబడి కాల్పుల విరమణను ఉల్లంఘించింది. దీంతో భారతదేశం ప్రతీకారం



తీర్చుకుంది. ఇస్లామాబాద్, రావల్పిండి, లాహోర్ వంటి ప్రధాన పాకిస్తాన్ నగరాలను లక్ష్యంగా చేసుకుని భారతదేశం ప్రతీకార దాడులు నిర్వహించింది. కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిన కొద్ది గంటల వ్యవధిలోనే పాక్ తన వక్ర బుద్ధి ప్రదర్శించింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన పాక్.. అంతర్జాతీయ సరిహద్దుతోపాటు నియంత్రణ రేఖ వెంబడి పలు ప్రాంతాల్లో దాడులకు దిగింది. అయితే దానిని భారత సైన్యం సమర్థంగా ఎదుర్కొంది.

నవచిత్ర



## ప్రేమలు బ్యూటీకి మరో బంపర్ ఆఫర్..!



మలయాళ భామ మమితా బైజు ప్రేమలు సినిమాతో సౌత్ లో సూపర్ క్రేజ్ ని తెచ్చుకుంది. ప్రేమలు ఒక రెగ్యులర్ లవ్ స్టోరీనే కానీ అందులో నటించిన మమితా తన క్యూట్ లుక్స్, ఎక్స్ ప్రెషన్స్ తో యువత హృదయాలను దోచేసింది. ప్రేమలు బ్యూటీకి వచ్చిన ఈ క్రేజ్ ని క్యాష్ చేసుకోవాలని దర్శక నిర్మాతలు ప్రయత్నిస్తున్నారు. ముఖ్యంగా టాలీవుడ్ లో మమితా బైజుకి ఉన్న ఫ్యాన్స్ దృష్టిలో ఉంచుకుని ఆమెను ఇక్కడ సినిమాల్లో తీసుకోవాలని చూస్తున్నారు. ఇప్పటికే మాస్ మహరాజ్ రవితేజ సినిమాలో మమితా నటిస్తుందని తెలుస్తుంది. కిశోర్ తిరుమల డైరెక్షన్ లో చేస్తున్న అనార్కలి సినిమాలో మమితా బైజు నటిస్తుందని టాక్. ఈ సినిమాలో కయదు లోహార్ కూడా మరో హీరోయిన్ గా నటిస్తుందని చెబుతున్నారు. ఐతే ఈ సినిమాతో పాటుగా మమితా టాలీవుడ్ లో మరో బంపర్ ఆఫర్ అందుకుందని ఫిల్మ్ నగర్ టాక్. తెలుగులో ఒక క్రేజీ సినిమాలో హీరోయిన్ గా మమితాని ఓకే చేశారట. క్రేజీ హీరో స్టార్ డైరెక్టర్ కాంబినేషన్ లో రాబోతున్న ఈ సినిమాలో హీరోయిన్ పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుందని తెలుస్తుంది. మమితా కూడా స్టోరీ వినగానే కనెక్ట్ అయ్యిందట. తెలుగులో ఎప్పటి నుంచో నటించాలని ఉన్నా సరైన కథ దొరక్క సైలెంట్ గా ఉంది మమితా బైజు. ఐతే ఇప్పుడు అమ్మడు వరుస తెలుగు సినిమాలు చేసేందుకు రెడీ అయ్యింది. రవితేజ సినిమాలో మంచి రోల్ చేస్తుందని తెలుస్తుండగా ఈ సినిమాతో పాటు మరో కొత్త సినిమాకు లాక్ అయినట్టు తెలుస్తుంది. స్క్రీన్ మీద మమితా క్యూట్ ఎక్స్ ప్రెషన్స్ కుర్రాళ్లను గిలిగింతలు పెట్టిస్తుంది. అందుకే యూత్ లో ఆమెకు ఉన్న ఈ క్రేజ్ ని పర్ఫెక్ట్ గా వాడుకోవాలని చూస్తున్నారు. మమితా బైజు తెలుగుతో పాటుగా తమిళ్, మలయాళ సినిమాల్లో రాణిస్తుంది. ప్రస్తుతం అమ్మడు దళపతి విజయ్ జన నాయగన్ లో కూడా ఇంపార్టెంట్ రోల్ చేస్తుంది. ఆ సినిమాలో పూజా హెగ్డే కూడా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. సౌత్ లో తన మార్క్ నటనతో ఆకట్టుకుంటున్న మమితా తెలుగులో బిజీ హీరోయిన్ గా ఛాన్స్ లు అందుకో వాలని చూస్తుంది. ప్రేమలుతో ఆల్రెడీ మమితాకు తెలుగు ఆడియన్స్ కనెక్ట్ అయ్యారు.



మృణాల్ ఠాకూర్ అలియాస్ సీతమ కెరీర్ దేదీప్యమానంగ సాగిపోతున్న సంగతి తెలిసిందే. 'సీతారామం' సక్సెస్ తర్వాత గ్యాప్ వచ్చినా? వరుస ప్రాజెక్ట్ లతో ఒక్కసారిగా బిజీ అయింది. ప్రస్తుతం బాలీవుడ్ లోనే ఐదారు సినిమాలు చేస్తోంది. ఇందులో 'డెకాయిట్' చిత్రాన్ని తెలుగుతో పాటు హిందీలోనూ తెరకెక్కి స్తున్నారు. తెలుగులో అవకాశాలు వస్తున్నా? కథలు నచ్చకపోవడంతో అంగీకరించడం లేదు. అలా చాలా ప్రాజెక్టులే వదులుకుంది. పారితోషికంతో పనిలేకుండా కేవలం కథాబలం...సవాల్ విసిరే పాత్రలే కావాలం టోంది. కథల విషయంలో అంత బలంగా నిలబడింది కాబట్టే సక్సెస్ లు అందుకుం టుంది. అయితే నటిగా ఇంత బిజీ అవ్వడానికి

సో

### సీతమ్మ జీవితాన్నే మార్చేసిన ఘటన!

కారణమైన కెరీర్ మూలాలను మృణాల్ మరోసారి గుర్తు చేసుకుంది. నటన పట్ల తనకు ఉత్సాహం ఉన్నా? దాన్ని ఎలా ఆచరణలో పెట్టాలో తెలియక చాలా ఇబ్బంది పడిందిట. తన కలను ఎలా స్వీకరిస్తారో తెలియక తనలో ఫ్యాషన్ ను గురించి ఎప్పుడూ కుటుంబ సభ్యులతో పంచు కోలేదుట. అనుకోకుండా ఓ రోజు ఓ స్నేహితురాలు మరాఠీ షో ఆడిషన్ గురించి చెప్పడంతో అక్కడ పాల్గొందిట. మరాఠీ మాతృ భాష కావడంతో పెర్ఫార్మెన్స్ తో ఇరగదీసిందట. ఆ సక్సెస్ ఓపాత్రను తెచ్చి పెట్టిందంది. నటన ప్రయాణంలో తొలి అడుగు పడేలా చేసిందంది. కెరీర్ లో ఎంతో మంది ప్రేక్షకుల ప్రేమను పొందడానికి కారణమైన ఆ క్షణాలు ఎప్పటికీ ప్రత్యేకమని గుర్తు చేసుకుంది. మృణాల్ తొలు మరాఠీలో 'హలో నందన్' అనే చిత్రంలో నటించింది. ఆ సినిమా రిలీజ్ అయిన నాలుగేళ్లకు లవ్ సోనియాతో బాలీవుడ్ లో అడుగు పెట్టింది. తెలుగులో సీతారామంతో స్టార్ హీరోయిన్ గా వెలిగిపోయింది.

## ఒకే ఫ్రేమ్‌లో మహేష్ - తారక్ - చరణ్..



ఇటీవల కాలంలో తెలుగు సినిమా సత్తాను అంతర్జాతీయంగా చాటి చెప్పిన ఘనత రాజమౌళికే దక్కుతుంది. ఒక్కో సినిమాతో ప్రపంచవ్యాప్తంగా తెలుగు చిత్రసీమ ప్రతిష్టను పెంచుతూ వస్తున్న ఆయన, భవిష్యత్తులో మరిన్ని అద్భుతాలు క్రియేట్ చేయనున్నట్లు ఆడియెన్స్ లో కూడా ఒక నమ్మకం ఏర్పడింది. ఇక నెక్స్ట్ మహేష్ బాబుతో గ్లోబల్ అడ్వెంచర్ సినిమాతో రాబోతున్న విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు మరోసారి గర్వించదగిన వేదికపై అడుగుపెట్టబోతున్నారు. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన లండన్ రాయల్ అల్బర్ట్ హాల్ వేదికగా సినిమా మ్యూజిక్ కన్సర్ట్ నిర్వహించబడుతోంది. ఇంతవరకు ఒక భారతీయ సినిమా ఇటువంటి ప్రతిష్టాత్మక వేదికపై ప్రదర్శించబడడం అరుదు. అయితే రాజమౌళి మాత్రం ఇప్పటికే ఈ ఘనతను 'బాహుబలి 2' తో 2019లో సాధించారు. ఇప్పుడు అదే బాటలో %===% చిత్ర సంగీతాన్ని కూడా లైవ్ గా ప్రదర్శించేందుకు సిద్ధమవుతున్నారు. కీరవాణి స్వరపరచిన అద్భుత సంగీతాన్ని రాయల్ ఫిల్హార్మోనిక్ కాన్సర్ట్ ఆర్కెస్ట్రా సమక్షంలో బెన్ పోప్ నేతృత్వంలో వినిపించనున్నారు. ఈ కార్యక్రమానికి మరింత ప్రాముఖ్యతను తెచ్చింది మహేష్ బాబు హాజరుకావడమే. ప్రస్తుతం SSMB%29 కోసం రాజమౌళితో పనిచేస్తున్న మహేష్‌ను ప్రత్యేక అతిథిగా ఆహ్వానించారు. ఇది అలాగే స్టార్స్ ఎన్టీఆర్, రామ్ చరణ్ కూడా రానున్నారు. ఇక ముగ్గురు టాప్ స్టార్లు ఒకే వేదికపై కనిపించే అరుదైన సందర్భంగా నిలిచిపోనుంది. అభిమానులు ఈ ముగ్గురి కలయికలో ఒక ఫొటో పడితే అద్భుతంగా ఉంటుందని చెప్పవచ్చు. ముఖ్యంగా మహేష్ తాజా లుక్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఇక రామ్ చరణ్ ఇప్పటికే లండన్‌లో ఉన్నారు.మేడమ్ టుస్సాడ్స్ లో తన మొమెంటో ఆవిష్కరణ సందర్భంగా అక్కడకు వెళ్లిన ఆయన, కార్యక్రమంలో పాల్గొంటారు. ఎన్టీఆర్ ఇప్పటికే షోలో భాగంగా పాల్గొనడానికి సిద్ధమయ్యారు. ఈ ముగ్గురు స్టార్ హీరోల మధ్య స్నేహబంధం, మ్యూజిక్ ఫెస్టివల్ తో కలిపి ఈ కార్యక్రమాన్ని మరింత ప్రత్యేకంగా మార్చబోతోంది. పాటలు, ముఖ్యంగా 'నాటు నాటు' ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన నేపథ్యంలో, ఈ లైవ్ కాన్సర్ట్‌కు భారీ స్పందన లభిస్తోంది. మ్యూజిక్ లవర్స్‌తో పాటు సినిమా అభిమానులు కూడా ఈ ప్రదర్శనను ఆస్వా దిం చేందుకు సిద్ధంగా ఉన్నారు.

## రాజు గారికి కలిసి వచ్చేలా ఇవానా సక్సెస్ ..!



ఒక సినిమా సక్సెస్ అయితే ఆ సినిమాకు పనిచేసిన వారందరికీ మంచి జోష్ ఇస్తుంది. అంతేకాదు ఆ హిట్ వల్ల నెక్స్ట్ త్వరగా అవకాశాలు వస్తాయి. ఆల్రెడీ సెట్స్ మీద ఉన్న సినిమాలకు ఇంకాస్త బజ్ పెరుగుతుంది. ఐతే లేటెస్ట్ గా ఒక సినిమా హిట్ తో అగ్ర నిర్మాత దిల్ రాజుకి కూడా కలిసి వచ్చేలా ఉంది. ఇంతకీ అసలు ఇక్కడ మ్యాటర్ ఏంటంటే తమిళ్ లో సక్సెస్ అయిన లవ్ టుడే సినిమాను తెలుగులో డబ్ చేసి రిలీజ్ చేశాడు దిల్ రాజు. ఆ సినిమా యూత్ ఆడియన్స్ కి విపరీతంగా నచ్చేసింది. తెలుగులో కూడా సినిమా హిట్ అయ్యింది. ప్రదీప్ రంగనాథ్, ఇవానా జంటగా నటించిన లవ్ టుడే తెలుగులో కూడా సక్సెస్ అవ్వడంతో వెంటనే దిల్ రాజు ఇవానాని తన నెక్స్ట్ సినిమా లో తీసుకున్నారు. తన ఇంటి వారసుడు ఆశిష్ హీరోగా తెరకెక్కిస్తున్న సెల్ఫిష్ సినిమాలో ఇవానా హీరోయిన్ గా నటించింది. విశాల్ కాశి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా డిఫరెంట్ కథతో రాబోతుందని తెలుస్తుంది. సినిమా నిర్మాణంలో సుకుమార్ రైటింగ్స్ కూడా భాగం అవుతున్నాడు. ఈ సినిమా ఎప్పుడో రిలీజ్ అవ్వాల్సి ఉన్నా ఆశిష్ తో లవ్ మీ అనే సినిమా తీసి దాన్ని ముందు రిలీజ్ చేశారు. ఐతే సెల్ఫిష్ అవుట్ పుట్ పై దిల్ రాజు అంత సాటిస్ఫైడ్ గా లేరని అందుకే సినిమా రిలీజ్ ఆపారని తెలుస్తుంది. ఐతే లేటెస్ట్ గా ఇవానా శ్రీవిష్ణుతో సింగిల్ సినిమా చేసింది. ఆ సినిమా సూపర్ హిట్ టాక్ తో దూసుకెళ్తుంది. లవ్ టుడే డబ్బింగ్ సినిమా తో ఇవానా తెలుగు సక్సెస్ అందుకోగా స్ట్రైట్ గా సింగిల్ తో కూడా హిట్ అందు కుంది. సో ఇవానా హిట్ మేనియా కచ్చితంగా సెల్ఫిష్ సినిమాకు కలిసి వస్తుందని చెప్పొచ్చు. అందుకే సెల్ఫిష్ సినిమాపై దిల్ రాజు ఫోకస్ చేస్తు న్నారని తెలుస్తుంది. ఆశిష్ ఈమధ్యనే మరో సినిమా మొదలు పెట్టాడు. దిల్ రాజు, శిరీష్ లు ఎలాగైనా ఆశిష్ ని హీరోగా నిలబెట్టాలని గట్టి ప్రయత్నం చేస్తున్నారు. సెల్ఫిష్ నుంచి రిలీజైన సాంగ్ కూడా బాగానే క్లిక్ అయ్యింది.ఇవానా లక్ సెల్ఫిష్ టీం కు కలిసి వస్తుందా లేదా అన్నది చూడాలి.

## టాలీవుడ్‌కి దూరంగా సాయి పల్లవి..?



కథల విషయంలో ఎలాంటి కాంప్రమైజ్ కాదు కాబట్టే సాయి పల్లవి సౌత్ లో టాప్ హీరోయిన్ గా కొనసాగుతుంది. అభినయ ప్రాధాన్యత ఉన్న పాత్ర ఏదైనా ఉంది అంటే నిడివి గురించి ఆలోచించకుండా మిగతా విషయాలన్నీ లెక్క చేయకుండా చేసే హీరోయిన్ ఎవరైనా ఉన్నారు అంటే ఆమె సాయి పల్లవి మాత్రమే. ప్రేమం సినిమాతో సౌత్ ఆడియన్స్ అందరికీ ఫేవరెట్ అయిన ఈ అమ్మడు తెలుగులో ఫిదాతో ఎంట్రీ ఇచ్చి స్టార్డం తెచ్చుకుంది. అప్పటి నుంచి రీసెంట్ గా వచ్చిన తండేల్ వరకు సాయి పల్లవి సినిమా అంటే ఇలానే ఉంటుంది అనేలా ప్రూవ్ చేస్తూ వచ్చింది. తండేల్ కన్నా ముందు కూడా సాయి పల్లవి రెండేళ్లు టాలీవుడ్ కి దూరంగా ఉంది. తండేల్ తర్వాత కూడా అదే పరిస్థితి కనిపిస్తుంది. ప్రస్తుతం అమ్మడు బాలీవుడ్ లో రామాయణ్ లో నటిస్తుంది. అది పూర్తయ్యే సరికి ఎలా లేదన్నా మరో ఏడాది పట్టేలా ఉంది. తెలుగులో సాయి పల్లవి నెక్స్ట్ సినిమాపై ఇప్పటివరకు ఎలాంటి అప్డేట్ రాలేదు. ఎలాంటి కథ పడితే అలాంటి కథ సాయి పల్లవి చేయదు. అందుకే మళ్లీ సాయి పల్లవి టాలీవుడ్ కి దూరం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోపక్క బాలీవుడ్ లో కానీ అమ్మడు టాలెంట్ గుర్తించబడితే అక్కడ మేకర్స్ సాయి పల్లవితో వరుస సినిమాలు చేసే అవకాశం ఉంటుంది. రామాయణ్ సినిమాలో సాయి పల్లవి సీత పాత్రలో నటిస్తుంది. ఆ పాత్రలో సాయి పల్లవి ఎలా ప్రేక్షకులను మెప్పిస్తుందా అన్న ఎగ్జైట్ మెంట్ ఆడియన్స్ లో ఉంది. బాలీవుడ్ లో ఒకటి రెండు సినిమాలు రిలీజ్ అయ్యాక అప్పుడు మళ్లీ అమ్మడు సౌత్ సినిమాల మీద ఫోకస్ చేసే ఛాన్స్ ఉంది. తెలుగులో సాయి పల్లవి సినిమా సైన్ చేసింది అంటే మాత్రం తప్పకుండా ఆ సినిమా సూపర్ హిట్ అన్నట్టే లెక్క. మరి నెక్స్ట్ సాయి పల్లవి చేసే సినిమా ఏది అవుతుంది.. ఆ ప్రాజెక్ట్ ఎవరి డైరెక్షన్ లో వస్తుంది. ఈ సినిమాలో హీరో ఎవరు అన్న డీటైల్స్ తెలియాల్సి ఉంది. టాలీవుడ్ మీద ప్రత్యేక అభిమానం ఉన్న సాయి పల్లవి ఇక్కడ సినిమా చేస్తే మాత్రం ఒక లెక్క ఉండాలని భావిస్తుంది. ఇతర భాషల్లో ఎంత బిజీగా ఉన్నా కూడా తెలుగు ఆఫర్ అది కూడా నచ్చిన కథ వస్తే మాత్రం తప్పకుండా సాయి పల్లవి డేట్స్ అడ్జెస్ట్ చేసి మరీ ఆ ప్రాజెక్ట్ చేసే ఛాన్స్ ఉంటుంది.

## ఇంగ్లండ్ పర్యటనకు భారత 'ఏ' జట్టు.. స్క్వాడ్‌లో నాయర్, ఈశ్వరన్..!



**న్యూఢిల్లీ-నవభూమి:** ఐపీఎల్ 18వ సీజన్ పునరుద్ధరించే పనిలో నిమగ్నమైన బీసీసీఐ అంతర్జాతీయ క్రికెట్‌పై కూడా దృష్టి సారిస్తోంది. జూన్‌లో ఇంగ్లండ్ పర్యటన( ఉన్నందున అంతకుముందే భారత 'ఏ' జట్టును అక్కడికి పంపనుంది. 'ఇంగల్ండ్ లయన్స్' జట్టుతో సిరీస్ కోసం స్క్వాడ్ ఎంపిక కసరత్తు చేస్తోంది. ఇప్పటికే ఆటగాళ్ల ఎంపిక పూర్తి అయిందని.. త్వరలోనే పేర్లు ప్రకటించే అవకాశముందని సమాచారం. ఐపీఎల్‌లో దంచేస్తున్న కరుణ్ నాయర్ సీనియర్ జట్టులో చోటు ఆశిస్తున్నబెంగాల్ ఓపెనర్ అభిమన్యు ఈశ్వరన్ స్క్వాడ్‌లో ఉండడం ఖాయమనే వార్తలు వినిపిస్తున్నాయి.రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటనకు ముందే సెలెక్టర్లు ఇంగ్లండ్ పర్యటనపై చర్చించారు. అజిత్ అగార్కర్ నేతృత్వంలో సెలెక్టర్లు మే 6న సమావేశమై.. భారత ఏ జట్టు ఎంపికపై ఓ నిర్ణయానికి వచ్చారని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. ఇంగ్లండ్ లయన్స్‌తో జరిగే ఈ సిరీస్‌కు ఇండియా ఏ జట్టుకు అభిమన్యు ఈశ్వరన్ సారథిగా ఎంపికైనట్టు తెలుస్తోంది.

**జురెల్, నితీశ్ కూడా**

ఈ ఏడాది దేశవాళీలో సెంచరీలతో చెలరేగిన కరుణ్ నాయర్ సైతం జట్టులో భాగం కానున్నాడు. త్వరలోనే .. అంటే మే 13న ఇంగ్లండ్ విమానం ఎక్కబోయే ఆటగాళ్ల పేర్లను బీసీసీఐ ప్రకటించే అవకాశముంది. అభిమన్యు ఈశ్వరన్, తనుష్ కొతియాన్, బాబా ఇంద్రజిత్, ఆకాశ్ దీప్, కరుణ్ నాయర్, ధ్రువ్ జురెల్, నితీశ్ కుమార్ రెడ్డిలు స్క్వాడ్‌లో ఉండడం పక్కా. అయితే.. ఇషాన్ కిషన్, శ్రేయాస్ అయ్యర్, శార్దూల్ ఠాకూర్‌లను సీనియర్ స్క్వాడ్‌లోకి పరిగణనలోకి తీసుకుంటారనే వార్తలు వినిపిస్తున్నాయి.

## ఆస్ట్రేలియా క్రికెట్‌లో విషాదం.. ట్రిపుల్ సెంచరీ హీరో కన్నుమూత



**న్యూఢిల్లీ-నవభూమి:** ఆస్ట్రేలియా క్రికెట్‌లో విషాదం నెలకొంది. ఆ దేశ మాజీ క్రికెటర్ బాబ్ కౌపర్ కన్నుమూశాడు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన 84 ఏళ్ల వయసులో తుది శ్వాస విడిచాడు. ఈ విషయాన్ని ఆదివారం వెల్లడించిన క్రికెట్ ఆస్ట్రేలియా దిగ్గజ ఆటగాడి మృతి పట్ల సంతాపం ప్రకటించింది.'తొలి తరం క్రికెటర్ బాబ్ కౌపర్ మృతి చెందారనే విషయం తెలిసి ఎంతో చింతిస్తున్నాం. ఆస్ట్రేలియా క్రికెట్‌లో ఆయనకు ఎంతో గౌరవమర్యాదలు ఉన్నాయి. బాబ్ అద్భుతమైన బ్యాటర్. ఇంగ్లండ్‌పై మెల్‌బోర్న్ క్రికెట్ మైదానంలో ఆయన కొట్టిన ట్రిపుల్ సెంచరీ ఎప్పటికీ గుర్తుండిపోతుంది. 1960వ దశకంలో బాబ్ బ్యాటింగ్ అటు ఆసీస్‌తో పాటు విక్టోరియా జట్టు విజయాల్లో కీలకమైంది' అని క్రికెట్ ఆస్ట్రేలియా చైర్మన్ మైక్ బైర్డ్ తెలిపాడు.

నవక్రీడ

## స్మృతి మందాన సెంచరీ.. ముక్కోణపు సిరీస్ ఫైనల్‌లో భారత్ భారీ స్కోర్



**న్యూఢిల్లీ-నవభూమి:** కొలంబో లో శ్రీలంకతో జరుగు తున్న మహిళల ముక్కోణపు సిరీస్ ఫైనల్ మ్యాచ్‌లో భారత మహిళా క్రికెట్ జట్టు భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ స్మృతి మందాన సెంచరీ చేయడంతో నిర్ణీత 50 ఓవర్లలో భారత్ ఏడు వికెట్ల నష్టానికి 342 పరుగులు రాబట్టింది. శ్రీలంక ముందు 343 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది.ముందుగా టాస్ గెలిచిన భారత్ బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్‌లు స్మృతి మందాన, ప్రతికా రావల్ జట్టుకు మంచి శుభారంభాన్ని ఇచ్చారు. ఇద్దరూ 70 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పిన తర్వాత ప్రతికా రావల్ (49 బంతుల్లో 30 పరుగులు) ఔట్ అయ్యింది. భారత్ 14.5 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 70 పరుగులు చేసింది. ఆ తర్వాత మందానకు వన్ డౌన్ బ్యాటర్ హర్లీన్ డియోల్ జతచేరింది.తర్వాత మందాన ధాటిగా ఆడింది. కేవలం 92 బంతుల్లో 12 ఫోర్లు, రెండు సిక్సర్‌ల సాయంతో సెంచరీ చేసింది. హర్లీన్‌తో కలిసి 95 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. చివరికి 33వ ఓవర్లలో 116 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఔట్ అయ్యింది. 101 బంతుల్లో రెండు సిక్సులు, 15 ఫోర్లతో 116 పరుగులు చేసింది. మందాన ఔటయ్యేటప్పటికి భారత్ 32.3 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 190 పరుగులతో ఉంది.హర్లీన్ డియోల్ 56 బంతుల్లో నాలుగు బౌండరీలతో 47 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరింది. ఆఖరులో సుగంధిక కుమారి 30 బంతుల్లో 41 పరుగులు రాబట్టింది.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**